Regd. No. B. 18

విడి ప్రతి 30 పైసలు

శుక్రవారం 17-12-71

అన్ని సైజుల పాలిథిలీన్ సంచులు, ట్యూబులు, షీట్లు, ప్రైమన్ స్పాట్ క్వాలిటీ ప్లాస్టిక్ కేను, సరసమైన ధరలకు దొరుకును.

తయారుచేయువారు:

**V. S. ప్లాస్టిక్స్,**

ఫోన్సు: 335, 738, 1015.

సంతపేట - నెల్లూరు.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 43 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 50

18-12-71 శనివారంనుండి నెల్లూరు శ్రీ లీలామహల్ లో

"ICE STATION ZEBRA"

ఐస్ స్టేషన్ జీబ్రా

అమెరికా - రష్యాదేశాలమధ్య జరిగిన గొప్ప యుద్ధ చిత్రము. (కలర్)

మానవత్వం గెలిచింది, దానవత్వం తలవాల్చింది!

# బంగ్లా అవతరణ : యుద్ధ విరమణ
## గొప్పగా, గంభీరంగా, గౌరవంగా, తృప్తిగా వున్నాయి!



విజేత మన ప్రధాని

మానవత్వం గెలిచింది; దానవత్వం తలవాల్చింది. జయజయ ధ్వానాలమధ్య, హర్షం మెడతెగనివర్షంగా కురుస్తుండగా 'స్వతంత్ర బంగ్లాదేశ్' అవతరించింది.

ఈ యుద్ధం ఎంత గొప్పగా, ఎంత తృప్తిగా, ఎంత గౌరవప్రదంగా ముగిసింది!

ఎంత హుందాగా, ఎంత గంభీరంగా, ఎంత విజయవంతంగా, ఎంత వుదాత్తంగా నడిపింది, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ!

చాణుక్యుని నీతిని, చర్చిల్ నేర్పును పుణికి పుచ్చుకున్నదని ఇందిరాగాంధీని గూర్చి ఒక రచయిత చేసినవ్యాఖ్య ఎంత బొదికీసంకమైంది!

స్వతంత్ర భారతంలో ఇంతటి వుత్సాహభరితమైన, వుద్వేగపూరితమైన, హృదయానందకరమైన తీయనిక్షణాలు గతంలో ఎరుగము, భవిష్యత్తులో కానము!

యుద్ధానికి వెనుకాడలేదు, విరమణకు యోచించలేదు. ఐక్యరాజ్య సమితిలోని స్వార్థపూరిత దేశాల విమర్శలకు చలించలేదు, కర్తవ్యాన్ని విస్మరించలేదు. లక్ష్యాన్ని నెరవేర్చుకుంది, గమ్యాన్ని చేరుకుంది, నిజాయితీని రుజువు చేసుకుంది. ఈ యుద్ధ కాండలో అసలు విలన్ నిక్సన్. ఆయన, ఆయనకు తలలూపిన దూతు బసవన్నలు, మావోల పరువుతీసింది; ప్రపంచ సంస్థ నిష్ప్రయోజకత్వాన్ని చాటింది, భక్తిని చూపింది. భారత వుపఖండంలో ఐక్యరాజ్యసమితి సాధించలేని శాంతిని, తాను నెలకొల్పింది. ప్రధాని ఇందిరాగాంధీ ఒక్క తృటిలో ఇన్ని ఘనవిజయాలను పొందింది. రాక్షసత్వంమీద, నిరంకుశత్వంమీద, పైశాచిక కృత్యంమీద కృద్ధురాలైన 'శాంతి కపోతం'గా ఆమె ఈవిటి శాంతి బహుమతికి అన్నివిధాల అర్హురాలు.

తన ఖ్యాతినే కాకుండ, భారత దేశ కీర్తిని వుత్తుంగ శిఖరాలకు గొంపోయిన ఇందిరాగాంధీకి భారతీయుడు ప్రతిఒక్కడు జోహారులర్పిస్తాడు!

★ ★ ★

భారత ప్రధానులు ముగ్గురు మూడు యుద్ధాలను ఎదుర్కోవలసివచ్చింది. చైనా మిత్రద్రోహానికి, వెన్నుపోటుకు క్రుంగిపోయిన నెహ్రూ కోలుకోలేకనే పోయాడు; ఆ అవమానంతోనే ఆయన మరణించాడు. పాకిస్థాన్ యుద్ధంలో విజయపరంపరల మధ్య, నయవంచిత విరమణ బరువును శాస్త్రిగారి అమాయకహృదయం భరించలేక పోయింది; బ్రద్దలైపోయింది. ఇందిరాగాంధీ మాత్రం ప్రమానుగా నిలవగలిగింది, ఢాకను నిబ్బరంగా తట్టుకోగలిగింది, దెబ్బ తీయగలిగింది. నెహ్రూవంటి ఆదర్శవాది సాధించలేనివనిని, శాస్త్రివంటి కార్యవాది చేయలేనివనిని, 'ఆ ఆడది' (దట్ ఉమన్) అని అవహేళన చేయబడిన ఇందిరాగాంధీ నెరవేర్చగలిగింది; పాకిస్థానను విచ్ఛిన్నం చేయగలిగింది; ఒకప్రాంతానికి స్వాతంత్ర్య భిక్ష పెట్టగలిగింది. చరిత్రలో నూతనాధ్యాయాన్ని సృష్టించగలిగింది. 'దట్ ఉమన్' అని పరిహసించిన అహంకారినే పరాభవింప గలిగింది. ఇంట బయట అరిభయంకరి కాగలిగింది తండ్రిచాటున వుండిన ఒకస్త్రీ, ఇంతటి స్వల్పకాలంలో ఇంతటి మహత్కార్యాన్ని చేయగలగడమనేది, ఇంతటి ఘనవిజయాలను పొందగలగడమనేది నభూతో నభవిష్యతి.




స్వతంత్రం పొందిన బాంగ్లాదేశం

★ ★ ★

ఒక స్వతంత్ర దేశం, ఒక స్వతంత్ర రాజధానితో ఆవిర్భవించింది; బాంగ్లాదేశ్ పరిపూర్ణ రూపంతో ఏర్పడింది.

చివరి రక్తపుబొట్టు నేలరాలేవరకు పోరాడితీరతామని బీరాలు పల్కినబాంగ్లాదేశ్‌లోని పాకిస్తాన్ సైన్యాధికారి నియాజి 16 తేది మధ్యాహ్నం 4-31 గంటలకు బేషరతుగా 'అదియేన్ దాసన్'

—తరువాత 7 వ పేజీలో

క్రిస్మస్ నూతన సంవత్సర పండుగలకు
మా ఖాతాదారులందరికి హృదయపూర్వక
శుభాభినందనలతో
తెలియజేయడమేమన

ఈ సంవత్సరము ప్రత్యేక ఆకర్షణ. కనులకింపైన, అందమైన చిత్రాతి చిత్రములతో మెరిసే ప్రింటింగు టిన్నులలో

PRESENTATION

కేకులు తయారుచేసి విక్రయమునకు సిద్ధముగా యున్నవి. అధికముగా వలయువారు ముందుగా తమఆర్డరును యిచ్చిన సకాలమునకు అందజేయగలవారము. ఇవిగాక వివిధ సైజులలో డెకరేషన్ కేకులు:

**పనస, అనారస్, హోలీ బైబిలు, పవిత్రగృహము**

యిత్యాదులేగాక,

**డజను కేకు బాక్సులలో—**

మధురాతి మధురమైన రుచులలో ప్రత్యేకములతో విలసిల్లె కేకులున్ను గలవు.

*త్వరపడండి:* ONCE YOU CHOOSE. *అలసించిన అశాభంగము:* NEVER YOU LOOSE.

ఇట్లు, మీ అభిమానపాత్రమయ్యే:—

**పూర్ణా బిస్కెట్ ఫ్యాక్టరీ**

**నెల్లూరు.**

గమనిక: పూర్ణా జనరల్ స్టోర్సు, సుబేదారుపేట,
పూర్ణా క్యాంటీన్, ట్రంకురోడ్డు,
గోపీ రెస్టారెంటు, టౌన్‌హాలు యెదుట
లభ్యమగును.

Ask For

GWALIOR **HEADLINERS** SUITING

**Terenesho**

**Nellore.**

OPPOSITE: **BOMBAY DYEING.**

శ్రీ విరోధికృతు మార్గశిర బహుళ అమావాస్య శుక్రవారం 17–12–1971

# జేజేలు!

దేశగర్వందీప్తిచెందిన, దేశచరిత్రం తేజరిల్లిన మహత్తర వివాదానందకర సమయం ఇది. భారతీయులు, శాంతి స్వాతంత్ర్యాలు, అపురూపమైన మానవ మూల్యాలను అభిలషించే మానవజాతి అంతా సంతోషంతో పరవశం కావలసిన సన్నివేశం ఇది. పాకిస్థాన్ నియంతల కిరాయి పాలననుండి బంగ్లాప్రజలు విముక్తి పొందారు. బంగ్లాప్రజలకు భారతదేశం స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టింది. శాంతి సహజీవనాలు, మతప్రమేయంలేని సమతాదర్శంతోకూడిన బంగ్లాదేశ్ రిపబ్లిక్ అవతరించింది. భారతదేశానికి ఒకప్రక్క ఆదర్శసామ్యం కలిగిన మిత్రదేశం ఆవిర్భవించింది. స్వేచ్ఛావనంలో అడుగుపెట్టిన బంగ్లాదేశ్‌కు జేజేలు చెప్తున్నాము. ఉన్నతాదర్శాలుగల ఒక స్వతంత్ర జాతిగా తన ప్రయోజనాన్ని, వ్యక్తిత్వాన్ని రుజువుచేసుకొని గర్వించదగిన చరిత్రను సృష్టించుకోగలిగినందుకు, తలెత్తుకొని నిలబడగలిగినందుకు, పొంగిపోతూ, భారతీయులమైన మనం జేజేలు చెప్పుకుంటున్నాము. దేశప్రతిష్ఠను ఇనుమడింపజేసిన భారత ప్రధానిని, ఈ విజయగర్వాన్ని చేకూర్చిన భారతీయ సైనికులను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము.

బంగ్లాదేశ్‌కు తొమ్మిదిమాసాలనాడే పునాదిపడింది. పదిరోజులనాడే భారత ప్రభుత్వం గుర్తించింది. కాని దానికి ఈనాటివరకు ఒకరూప మేర్పడలేదు; ఒకస్థానందొరకలేదు. ఢాకా పతనంతో, పాక్ సేనల లొంగుబాటుతో దానికి సమగ్రరూపం వచ్చింది; సుప్రతిష్ఠత స్థానందొరికింది. ఇక ఏదేశం గుర్తించినా గుర్తించకపోయినా బంగ్లాదేశ్ ఒక స్వతంత్రరాజ్యం. నిన్నటివరకు గుర్తించమని ప్రాధేయపడినా గుర్తించనిదేశాలు, ఇకనువ్వానేనాఅంటూ గుర్తింపుకుపోటీలు పడగలవనుటలో సందేహంలేదు.

గురువారంనాడు ఈ సంపాదకీయం ప్రారంభించిన సమయంలో ఢాకాస్థితి అనిశ్చితంగానేవుండినది. లొంగుబాటుకు భారతసైన్యాధిపతి జనరల్ మానెక్‌షా పెట్టిన గడువు దాటిపోయింది; బంగ్లాదేశ్‌లో పాక్ సైన్యాధిపతి లెఫ్టినెంట్ జనరల్ నియాజీనుండి లొంగుబాటువర్తమానంరాలేదు; ఉదయం తొమ్మిది తర్వాత భారత వైమానికదళ ముట్టడి పునఃప్రారంభమైందనే అనుకున్నాం; పన్నెండు గంటలకు మరో ఆరుగంటల వ్యవధికి నియాజీ విజ్ఞప్తిచేసినట్టు వార్త వచ్చింది; రెండుగంటలయ్యేసరికి, భారత సైన్యదళం ఒకటి ఢాకానగరంలో శుభాగమనమైనట్లు, పాకిస్థాన్ సైన్యాధికారి ఒకరు లొంగిపోయినట్లు తెలిసింది. మన వున్నతసైన్యాధికారి ఒకరు ఢాకాకుపోయి శరణాగతి ఏర్పాటుగూర్చి చర్చిస్తున్నట్లుకూడా వర్తమానంవచ్చింది. ఈవిధంగా గంటగంటకు క్షణక్షణానికి పరిస్థితి మారిపోతున్నది. పత్రిక వెలువడేలోగా, ఢాకానగరం భారతసేన కైవసంగావడం, రాజధానికార్యాలయంపై బంగ్లాదేశ్ బంగారు జండా రెపరెపలాడడం కంటికికనపడే సత్యాలు కావడం ఖాయం. అందుచేతనే బంగ్లాదేశ్‌కు జేజేలు చెప్తున్నాం; విజయానందంలో మునిగిపోతున్నాం.

బంగ్లాదేశ్ పూర్తిగా విముక్తమైన ఈసమయంలో, ఆందోళన కల్గిస్తున్న పరిస్థితిలూ లేకపోలేదు. తూర్పుబెంగాల్ ఆశను యాహ్యాఖాన్ వదలుకున్నాడు కాని, అమెరికా అధ్యక్షుడు నిక్సన్‌కు మాత్రం ఇంకా కొట్టుకలాడుతున్నట్లే వుంది. ఇండియాను అదిరించి బెదిరించి ఏమీచేయలేకపోయినా యాహ్యాఖాన్ కండ్లనీళ్లయినా తుడుద్దామని కాబోలు బ్రహ్మాండమైన సప్తమ నౌకాదళాన్ని హుటాహుటి బంగాళాఖాతంలోకి పంపాడు. అదిచిట్టగాంగుకు చేరుతున్నదని ఒకవార్త, ఢాకాకే పోతుందని ఇంకో వార్త. ఎక్కడకుపోతేఏమి, మన పరిసరాలలో నిలువబోతున్నది. అది ఏమి చేసినా, ఏమి చెయ్యలేకపోయినా అమెరికా సప్తమ నౌకాదళం మన సరిహద్దుల సమీపంలో వుండడమనేది మామూలు వ్యవహారంకాదు; భయాందోళనలుకల్గించే విషయమే. దీని రాక వద్దేశమేమిటో అదమిత్థంగా తెలియడంలేదు. కొబ్బరిచెట్టు ఎందుకెక్కావంటే దూడ గడ్డికన్నట్లు ఎన్నెన్నో కుంటి కారణాలు చెప్తున్నారు. ఢాకాలోవున్న వదిహేను మంది అమెరికన్లను తీసుకొని పోవడానికి అన్నారు మొదట; కాదు, పాకిస్థాన్ అవశేషాలను తరలించడానికి అన్నారు, తర్వాత; అదీకాదు, ఐదులక్షల మందిగా వున్న బిహారీ ముస్లిం మైనారిటీవారిని దాటవేయడానికి అన్నారు అపిమ్మట. మరి ఇందులో యేదినిజమో, యేది నమ్మాలో, అసలు ఎందుకొచ్చినట్లో అనేది అగమ్యగోచరంగా వుంది. ఈసమస్యలన్నీ పాకిస్తాన్‌వాళ్లు-మనము మాట్లాడుకొని తేల్చుకోవలసినవి; ఏర్పాటుచేసుకోవలసినవి. ఎక్కడోవున్న అమెరికాకు సంబంధించినవికావు, అది ప్రమేయం పెట్టుకోవలసినవికావు. బలమైన, శక్తివంతమైన తన యుద్ధనౌకలనుతెచ్చి మన ప్రక్కన నిల్పడం నిస్సందేహంగా శత్రుచర్యే. అందులో పశ్చిమరంగాన యుద్ధం కొనసాగుతుండగా, అక్కడ పాకిస్తాన్‌బలాన్ని పెంచుటకు తూర్పు పాకిస్థాన్‌లోని వారిసైన్యాన్ని, ఆయుధ పరికరాలను దాటవేయుటకు ప్రయత్నించడమనేది ముమ్మాటికీ శత్రుచర్యే అవుతుంది. యుద్ధపరికరాలకు సంబంధించి అమెరికాఅజేయమైందికావచ్చు; కాని అంతకంటే అజేయమైంది భారతీయుల ఆత్మశక్తి, ధర్మదీక్ష. ఈపరిస్థితుల్లో అమెరికా సప్తమ నౌకాదళాన్నేకాదు, ఇంకెంత మహత్తరశక్తినైనా ఎదుర్కొంటాము, ఢీకొంటాము, పోరాడుతాము. వెనుకడుగువేయడమంటూ వుండదు.

కాని అమెరికాయే అపకీర్తి పాలవుతున్నది; అమెరికాయే ప్రజా వ్యతిరేకమవుతున్నది. అమెరికా ప్రజలు, పార్లమెంటు సభ్యులు, వివేకంగల ప్రతిఒక్కరు నిక్సన్ చర్యను గర్హిస్తున్నారు. వాస్తవాలను గుర్తించమని కోరుతున్నారు. బంగ్లాదేశ్‌ను పరిగణించమని విజ్ఞప్తి చేస్తున్నారు. సర్వప్రపంచమంతా ప్రత్యక్షంగానో, పరోక్షంగానో నిక్సన్‌ను నిందిస్తున్నారు ఇవన్నీ అతనిమొండితనాన్నిమార్పలేకున్నవి; అతనిని దారికి తేలేకున్నవి. నాలుగుకోట్లమంది ప్రజలపై పెత్తనం చేస్తున్న నియంతకోసం, అరవైరెండుకోట్లమందికి ప్రాతినిధ్యం వహిస్తున్న భారత- బంగ్లాదేశాలను, ప్రజానాయకు

గోబెల్స్ మేలనిపించే యాహ్యాఖాన్!

# ఆయుధాలకన్న అబద్ధాలతో యుద్ధంచేస్తున్న పాకిస్థాన్!

శ్రీ జి. సి. కొండయ్య

యుద్ధంలోను, ప్రేమలోను మొట్టమొదటి దావు 'సత్యా'నికి సంభవిస్తుందట. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో జర్మన్ ప్రచారమంత్రి గోబెల్స్ విపరీతపు ప్రచార వైఖరినిగూర్చి మనమెరుగుదుము. భారతదేశంతో శాశ్వత శత్రుత్వం వహిస్తున్న పాకిస్థానుకు ప్రచారానికి గోబెల్స్‌లాంటి మనుడు లేడనేకాని, అబద్ధాలను ప్రచారం చేయడంలో అంతకుమించిన ఘనతనే అది పొందింది. గిలిని పులిగా చిత్రించుకున్న వున్నాడి, తుదకు పులే మీదపడినప్పుడు 'గిలిగోడ్డా' అనుకొని, బలి అయ్యాడట. పాకిస్తాన్ ప్రచారధోరణి అట్లావుంది.

ఇది ఆఖరుయుద్ధం- అంటాడు యాహ్యాఖాన్. నిజమే; యింకోయుద్ధం చేయడానికి ఆయన మిగిలివుంటడుగదా! ఆయనకు సంబంధించినంతవరకూ యిది ఆఖరు యుద్ధమే. పాకిస్తాన్ విదేశాంగమంత్రినిని తనకుతాను వూహించుకునే భుట్టో యిది వెయ్యేళ్ల యుద్ధమంటాడు. వారంరోజులకే తోలు వూడిపోతుంటే దిక్కులేదుగాని, వెయ్యేళ్ళు యుద్ధంచేస్తాట్ట! ఇంతవరకే అయితే ఫర్వాలేదు. నవంబరు ఆఖరు వారంలో ఒక చైనా నాయకునికి యిచ్చిన విందులో యాహ్యా "ఇక పదిరోజుల్లో నేనిక్కడ కనిపించను. యుద్ధరంగంలో వుంటాను" అన్నట్లు ప్రకటించారు పాపం- అన్నమాట నిలబెట్టుకొన్నాడు కాని, ఇండియాతో యుద్ధమంటే తమాషా కాదని సైనికుడుగా యాహ్యాకు తెలియదా?

డిసెంబరు 3 తేది మధ్యాహ్నం పెద్దపెట్టున పాకిస్తాన్ యుద్ధవిమానాలు ఇండియాగగనభాగంపై కనుపించాయి నిరాయుధులైన బంగ్లా ప్రజల చేతుల్లో భంగపాటు చెందుతున్న యాహ్యాకు ఇండియాపై దేయిచేసుకొనేందుకు బలమైన కారణమేమిటా అని ఆలోచిస్తున్న నాకు, పాకిస్తాన్ రేడియో విన్నతర్వాత అర్థమైంది. మనకు శంకరాచార్యులు వున్నట్లే, పాకిస్తానుకు పీక్ అఫ్ వగారో (వగారో పీఠాధిపతి) అనే మతగురువున్నాడు. ఆద్దరికీ తేడా- మన శంకరాచార్యులు రాజకీయాల జోలికిపోడు; ఆ పీర్ రాజకీయ జోస్యాలు చెప్పేవాడులా వున్నాడు. డిసెంబరు 1తేది అర్ధరాత్రి ఇల్లా ఆయన్ను తట్టిలేపాడని, డిసెంబరు 30 నాటికి ఢిల్లీ పడిపోతుందని

—కొరవ 12 వ పేజీలో

## రెండు దేశాల యుద్ధ నష్టాలు

రక్షణమంత్రి జగ్జీవన్‌రామ్ 14 తేది పార్లమెంట్‌లో, అనాటికి 11 రోజుల యుద్ధంలో రెండు దేశాలు పొందిన నష్టాల వివరాలను అందించారు. పాకిస్థాన్ సైన్యం యెంత నష్టపడిందీ ఖచ్చితంగా తెలియరాలేదుగాని, మనకన్నా చాలా ఎక్కువగానే వుందని మాత్రం చెప్పవచ్చునన్నారు. మిగతా వివరాలు—

ఇండియా:

| | | |
|---|---|---|
| మరణించినవారు | : | 1978 |
| గాయపడినవారు | : | 5025 |
| తప్పిపోయినవారు | : | 1662 |
| టాంకులు | : | 61 |
| విమానాలు | : | 41 |
| యుద్ధనావలు | : | 1 |

పాకిస్తాన్:

| | | |
|---|---|---|
| ఇండియా స్వాధీనంలో | | |
| వున్న సైనికులు | : | 4102 |
| సైన్యేతరులు | : | 4066 |
| టాంకులు | : | 175 |
| విమానాలు | : | 83 |
| సబ్ మెరీన్లు | : | 2 |
| డెస్ట్రాయర్లు | : | 2 |

ఇవిగాక గణబోట్లు, చిల్లర మల్లర నకురు చాలా దెబ్బతిందింది.

లను శత్రువులు చేసుకుంటున్న నిక్సన్ అవివేకతకు విస్మయం కలుగుతున్నది. పదిలక్షలమంది బంగ్లాప్రజలను చంపి, వారి రక్తంత్రాగి, మరోపదిపదుల లక్షలమందిని దేశంనుండి తరిమివేసిన రక్తపిపాసికోసం; మానవతా విలువలకు ప్రాధాన్యతనిచ్చే అభ్యుదయ శక్తులను వ్యతిరేకం చేసుకోవడంలో నిక్సన్ అవజ్ఞతకు ఆశ్చర్యం కలుగుతున్నది. చిరకాల స్నేహసంబంధాలు కలిగిన ప్రజాస్వామ్యదేశమైన ఇండియాతో అకారణ శత్రుత్వం ప్రకటించిన నిక్సన్ వైఖరికి దిగ్భ్రమకలగుతున్నది. నిక్సన్‌ను మన మేమీ చేయలేకపోవచ్చు; కాని తాను చేస్తున్న మహా ఘోరపాపానికి అతను ఒకనాడు జవాబు చెప్పుకోకతప్పదు; ప్రాయశ్చిత్తం చేసుకోకతప్పదు; ఫలితం అనుభవించకతప్పదు.

ఈ యుద్ధం ఇండియాకు నిజమైన స్నేహితులెవరో, శత్రువులెవరో తెలియచెప్తున్నది. ప్రజాప్రజ్ఞానాలనీ, కపటీపులనిమొసలి కన్నీరుకార్చే చైనా నిజస్వరూపం తెలుసుకునే అవకాశంకూడా ప్రజలకు, ముఖ్యంగా మావో మంత్ర ముగ్ధులకు కలుగజేస్తున్నది.

బంగ్లాదేశ్ విముక్తి ధర్మస్థాపనకార్యం. అందుకు ఎన్నికష్టనష్టాలకు, త్యాగాలకు గురికావలసివచ్చినా భారత ప్రజలు సంతోషిస్తున్నారు బంగ్లాదేశ్ విముక్తితో సరిపోలేదు; ముందుందిముసళ్లపండుగ. పశ్చిమరంగంలోకూడా పాకిస్తాన్ యుద్ధయంత్రాంగాన్ని తుత్తునియలు చేయవలసివుంది; కలలోకూడా యుద్ధపు ఆలోచనరాకుండా పాఠం చెప్పవలసివుంది; భారతదేశంతో విరోధం నిప్పుతో చెలగాటమని గుర్తింపచేయవలసివుంది. అప్పుడే యుద్ధవిరమణ, అప్పుడే మనకు కంకణ విసర్జన!



8 తేది కావలిలో ఎన్. సి. సి క్యాడెట్ల నాయకత్వాన బ్రహ్మాండమైన వూరేగింపు జరిగింది విద్యార్థులు, పౌరులు అనేకమంది వుత్సాహంతో నడిచారు. బంగ్లాదేశ్ వర్ధిల్లాలి, ఇందిరాగాంధీ వర్ధిల్లాలి, భారత – సోవియట్ స్నేహం వర్ధిల్లాలి, అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి, చైనా ద్రోహం నశించాలి అనే నినాదాలతో పట్టణం ప్రతిధ్వనించిపోయింది ఆ వుత్సవదృశ్యమే ఇది.

# 'స్టుపిడ్' నిక్సన్!-



సాదిక్ మృతి

కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్ కామెర్ల వ్యాధితో చండీఘర్లో చికిత్స పొందుతుండి ఆదివారంనాడు (12 తేది) కన్నుమూశాడు. ఆయన వయస్సు 59 సంవత్సరాలు.

అభ్యుదయ భావాలుగల సాదిక్ ప్రమాదకరమైన ఆ రాష్ట్రంలో దేశానికి పెద్ద అండగా, కొండగా వుండినాడు. దేశద్రోహ శక్తులనుండి కాశ్మీర్‌ను విముక్తంచేసి, ఆరాష్ట్రంలో శాంతి సుస్థిరతలను నెలకొల్పాడు. ఈ క్లిష్టసమయంలో సాదిక్ మరణం తీరని నష్టమే.

సాదిక్ స్థానంలో మీర్ ఖాసిం కాశ్మీర్ ముఖ్యమంత్రి అయ్యాడు. ఖాసిం కూడా ఉక్కు పిడుగే. సాదిక్‌తో పోట్లాడి మంత్రిఅనవాడు.

## ప్రజాస్వామిక అమెరికా తన అధ్యక్షుణ్ణి దారికి తేలేదా?

స్టుపిడ్!

ఠరేమాట. అన్నదెవరు? ఠరేమనిషి! ఎవర్నిగూర్చిఅన్నారో అతడూ ఠరేమనిషి!

1965 లో భారత-పాక్ యుద్ధం జరిగినపుడు నాటి బ్రిటిష్ ప్రధాన మంత్రి హెరాల్డ్ విల్సన్ మనమే తొందరపడినామని అన్నాడు. నిజం తెలుసుకుని పరిత



'వైజ్' నిక్సన్ అనే దృశ్యం ప్రత్యక్షం కావాలి!

పించాడు. పిమ్మట మనదేశానికివచ్చి ఘనమైన స్వాగతాన్ని అందుకున్నాడు.

1971 లో అమెరికా అధ్యక్షునికి అ తొందరపాటు కలిగింది. అది ఎంత ప్రమాదకరమో అనతివైకవేద్యం గనక బ్రిటిష్ మాజీప్రధాని దానిని చక్కగా వర్ణించినాడు.

అమెరికాలోనే కెన్నడీవంటి మాన్యులు, ప్రాజ్ఞులు అమెరికా అధ్యక్షుని ధోరణిపై గావించిన వ్యాఖ్యరమారమి విల్సన్ వ్యాఖ్యకు సరిపోతుంది.

చరిత్రలో ఒక బ్రిటిష్ రాణి 'బ్లడ్‌మేరీ' అనిపించుకున్నది. రిచర్డ్ నిక్సన్ భావి చరిత్రకారులకు స్టుపిడ్ నిక్సన్‌గా కన్పించబోతాడు.

పరాధీనస్థితినుండి ప్రజలను విముక్తి గావించిన జార్జి వాషింగ్‌టన్, బానిసత్వ నిర్మూలనకైపోరి ప్రాణాలర్పించిన అబ్రహాం లింకన్, సుప్రసిద్ధ న్యూ డీల్ (ప్రజలకు నూతనంగా న్యాయం కలిగించే విధానం) ప్రవేశపెట్టిన ఫ్రాంక్‌లిన్ రూజ్‌వెల్ట్, వయోవృద్ధుడుగాకున్నా జ్ఞానవృద్ధుడై వర్థిల్లి ప్రపంచశాంతినే కాపాడిన జెట్ జెరాల్డ్ కెన్నడీ వంటివారు అమెరికా ప్రజల హృదయాధినేతలై పాలించారు.

ఆట్టిసీమలో అల్పబుద్ధి, టక్కుటమారాలు గలిగినవారు శాశ్వతంగా పాలించలేరు. ప్రజాసముదాయాలు, పత్రికలు నిజం పల్కినవి. ఇప్పటికైనా Wise Nixon (వివేకంగల నిక్సన్) అనేదృశ్యం ప్రత్యక్షమైతే ఆనందిస్తాము. ఈ పంక్తులందే లోపల అమెరికా అధ్యక్షుని ధోరణిలో మార్పువస్తే ఆశ్చర్యపడము.

ప్రజాస్వామిక అమెరికా తన అధ్యక్షుణ్ణి దారికి తేగలదని మా విశ్వాసం.

• • •

ఆంగ్లసీమ, ఫ్రెంచిసీమ, పశ్చిమ జర్మనీ, తూర్పుజర్మనీ కలిసి రష్యాతో సఖ్యంగావుండి ఆలి యూరప్ సమష్టి రక్షణ సమావేశం జరుపుతుంటే యూరప్‌లో ఒక నూతనాధ్యాయం ఆరంభమవుతుంది. ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరం రష్యా బలంతో ఎర్రబారిన సీమలు యూరప్‌లోని తూర్పుసీమలు. మసారిక్ అధ్యక్షుడుగావుండిన జెక్‌సీమ పాశ్చాత్యరాజ్యాలవలె అభివృద్ధికి వచ్చివుంటే అది ఎర్రబారేదికాదు. కుత్రబుద్ధితో మసారిక్-ఆతడి తర్వాతివారు జెక్‌సీమను అధునా ప్రజాస్వామికంగాచేసే యత్నానికి పూనుకున్నారు. కాని అంతలోనే ఎర్రటివారికి ఓపికలేక రాజ్యాన్ని పార్టీ వశం చేసుకున్నారు. డుబ్చెక్‌ద్వారా దానికి ప్రతీకారం జరిగింది. రష్యా పాఠం నేర్పుకున్నది.

అధునిక యూరప్‌రాజ్యం, ఒక ఎర్రటి యూరప్‌రాజ్యం ఒకదానినొకటి దెబ్బతీయలేవు. ఇది అదికాదు, అది ఇదికాదు. ఆస్ట్రియావలె రెండు తరగతుల రాజ్యాలు పరిణామం చెందవచ్చును.

స్కాండినేవియా, ఆస్ట్రియా సీమల ప్రభావం అధికమైతే యూరప్‌లో తూర్పు పడమరలకు వంతెన ఏర్పడుతుంది.

ఈలోగా సమష్టి రక్షణ ఎందుకోసం? అనే ప్రశ్న వెంటనే రాకమానదు. ఎర్రటి రాజ్యానికీ, ఎర్రదికాని రాజ్యానికీ సంపూర్ణ రక్షణ లేకపోతే రక్షణ ఎవరు ఎందుకొరకై ఎవరినుంచి కోరుతున్నారు?

ఉభయులు కలిసి ఎవరి దూకుడుకు భయపడి రక్షణను కోరుతున్నారు?

ఒకప్పుడు, రష్యా సేనలు పశ్చిమ యూరప్‌లోకి వచ్చేసి ఆ దేశాలను వశపరచుకుంటే అటామిక్ యుద్ధంలో అందరు చచ్చేకంటె ఎర్రబారైనా బ్రతకటం మేలుగదా అని పాశ్చాత్య రాజ్యాలలో వాదించిన ప్రముఖులు కొందరుండిరి. Better-Red Than Dead అన్నారు వారు. కాని ఆ వాదానికి బలం రాలేదు. పాశ్చాత్య రాజ్యాలు-అమెరికా కలిసి అన్ని విధాలా రక్షణకు సంసిద్ధమైనవి. తర్వాత సంఘర్షణ సడలింది. కాని, ఇంతలో జెక్‌సీమపై రష్యాతో కలిసి నాలుగురాజ్యాలు దండెత్తేసరికి పాశ్చాత్య రాజ్యాలలో భీతికలిగింది. పశ్చిమ జర్మనీ ప్రభావం చేత జెక్‌సీమలో తిరుగుబాటు రెచ్చిందని పక్కన అదండె త్తిన రాజ్యాల వారు మరికొంత కాలానికే ఆ పశ్చిమ జర్మనీతోనే సఖ్యం పెంచుకున్నవి. ఇప్పుడందరి సంగతి అందరికీ తెలిసిపోయింది.

ఎవరినీ ఎవరూ గెల్చేట్టులేదు. గెల్చి బావుకునేది లేదు. అందువలన సమష్టి రక్షణఅంటే ఒక విధమైనమైత్రి ఒప్పందం అని మనం భావించవచ్చును.

రాజ్యాల మధ్య సంబంధాలు మార్పు

ఈ పరిణామం మంచిదే కాని, ఏ దేశంలో నైనా ప్రజల వైపునుంచి ఒక

## విప్లవ చైనానడవడి మరీ విచిత్రంగావుంది!

అమెరికాతో ఇతరత్రా ఎంత సన్నిహితంగావున్నా, బాంగ్లాదేశ్ విషయం ప్రపంచసంస్థలో ప్రస్తావనకు వచ్చినపుడు తాము అమెరికన్-తదితర ప్రతిపాదనల వోటింగ్‌లో పాల్గొనకుండావుండి బ్రిటన్-ఫ్రాన్స్ సీమలు తమ ప్రతిష్ఠను కాపాడుకున్నవి, పరువు నిల్పుకున్నవి.

చెందిన కొద్దీ, రాజకీయ పదజాలానికి చెప్పుకనే అర్థాలలో భేదం కలుగుతున్నది. మునుపు ఒప్పందం అనే దానిని ఇప్పుడు మైత్రి ఒప్పందం అంటున్నారు. రక్షణ సంధికి ఆధారంగా ఇప్పుడు వెలుపలినుండి అపాయం అవసరం లేదు. ఒకరి మీద ఒకరు దూకుడు చేసుకోకుండా వుంటే అంతే చాలు.

నూతనమైన అభిప్రాయం తెల్పినప్పుడు గానీ, అధికారదాహంసిలో మార్పులుసూచించినప్పుడుగానీ ఆ ఉద్యమాలపై దమన నీతిని ఆయా ప్రభుత్వాలు ప్రయోగించరాదు. ప్రయోగిస్తే ఇతర రాజ్యాలు ఆక్షేపించడానికి స్వేచ్ఛను కలిగివుండవలెను. ఇది

—తరువాయి 8 వ పేజీలో

మన దేశంలో నిన్నటిదాకా అనేక వివాదాలు జరుగుతూవచ్చినవి. నేడు దేశమంతా ఒకేధ్యానంలో వున్నది. యుద్ధయత్నానికి అందరం సాయపడేదెట్లా?-ఇదే ఆలోచన. ఈ సందర్భంలో మనం నేర్చుకున్న నడవడి శాంతిసమయంలో నూ మనకు పనికివస్తుంది.

పాక్ కిరాతకుల పొగరును యుద్ధంలో అణచినాము. కాని అంతకంటె బలమైన శక్తి- మనం ఎన్నటికైనా ఎదుర్కొనవలసినది- మరొకటున్నది. శాంతి సమయంలో మనం చేసే కార్యసాధనవల్లనే దానిని ఎదుర్కొగలము. ఆ శక్తి మనపట్ల ఏవిధంగా ప్రవర్తించినప్పటికీ, దానికంత శక్తి ఎక్కడనుంచి వచ్చిందో తెలుసుకుని, అటువంటి శక్తిని ఇంకా ఎక్కువగా మనం సంపాదించవలెను. ఇది మన కర్తవ్యం.

ఆ శక్తిని స్థూలంగా, సూక్ష్మంగా పరిశీలించినవారంతా ముఖ్యంగా మూడు సంగతులు చెబుతున్నారు. ఒకటి: ప్రదర్శనాలలో కన్పించే వాక్యాలు, కొట్టవచ్చినట్టు కనిపించే వాక్యాలు: 'ఇక్కడ వుండేవంతా చైనాలో చేయబడినది. స్వయంశక్తిపై ఆధారపడవలెననీ, స్వతంత్ర ప్రవృత్తి ముఖ్యమనీ ఛేర్మన్ మావో ఇచ్చిన ఆదేశాల ప్రకారం, చైనా కార్మికులమైన మేము- చైనా టెక్నీషియన్లమైన మేము ఈనిర్మాణం చేశాము.'

మన రాజ్యాంగంలో ఆదేశ సూత్రావళి ప్రకారం ఈ నిర్మాణం మేము చేసిందే అని సగర్వంగా మన సైంటిస్టులు, మేనేజర్లు, కార్మికులు, టెక్నీషియన్లు ప్రకటించగలిగినవి మనకెన్నో వున్నవి. వాటిసంఖ్యను పెంచవలెను. ఆ ప్రకటనను చేయవలెను.

రెండు:- విదేశీకలయిక లేనేలేదు. యంత్రాన్ని తెప్పించి పరిశీలిస్తారు. లేదా డిజైన్ పుస్తకం తెప్పించి అధ్యయనంచేసి ఆలోచిస్తారు. అవసరమైతే కొన్నివస్తువులను, భాగాలను జర్మనీ, జపాన్, ఫ్రాన్స్, ఆంగ్లసీమల నుంచి దిగుమతి చేసుకుని, తామే కొత్తయంత్రాన్ని తయారుచేస్తారు. తమ శక్తియుక్తులపై ఈ విధంగా గట్టి విశ్వాసం చైనావారికి కలిగింది.

ఇకమీద ఈ పనే మనమూ చేయవలసివస్తుంది. చేదాం పదండి. పరాధీన జీవనానికి స్వస్తిచెప్పండి.

మూడు:- తిండి-బట్ట తక్కువైన జనం ఎక్కడా కన్పించలేదు.

మనంకూడా సరిగా ప్లానింగ్‌జేస్తే అటువంటి జనం ఇక్కడా కన్పించరు. మనం దీక్షబూనితే ఇది సులభసాధ్యం. ఇప్పటికే కొన్ని కార్యక్రమాలను ఈ దిశలో వేసుకున్నాము. మరింతశ్రమపడి పథకంవేస్తే అన్నవస్త్రాలకు ఎవరికీ లోపం వుండదు.

ఈ మూడేకాక నాల్గవ అంశం ఒకటున్నది. చైనావద్ద అణుశక్తిగల బాంబులున్నవి, బాంబులను విసిరివచ్చే సాధనాలు వున్నవి. అందరికీ అన్నవస్త్రాలిచ్చి చైనా

తక్షణం ఈ పనులు అమలుకాగలవని-

ఒకటి:- అందమైన YMCA కాటేజ్ వంటి కుటీరంలోకి కాపురానికై రాష్ట్రపతి రాగలడు- భవనాన్ని కార్యాలయానికిమాత్రమే వాడుకోగలడు. కేంద్ర మంత్రులు చిన్న చిన్న ఇండ్లలోకితరలి నీళ్ళు, లైట్‌వగైరాల ఖర్చు దుబారాలను తగ్గించగలరు. పార్లమెంట్ సభ్యులు తమ అలవెన్సులలో సగం విరాళంగా ఇవ్వగలరు.

రెండు:- రాష్ట్రాలలో శాసనసభ్యుని జీతంకంటె రెండురెట్లు మొత్తం స్వీకరించి

మన ధర్మయుద్ధ యత్నానికి అందరు ఉత్సాహంతోనే సాయపడుతున్నారు. అందులో తమిళనాడులో జరిగే యత్నం అద్భుతంగా వున్నది. చెన్నపురి మేయర్ (మహిళామణి) తదితరుల రక్తంతో సహాయ ప్రమాణాలు సంతకాలు చేసారు.

కాశ్మీర్‌నుంచి కన్యాకుమారి వరకు దేశమంతా ఒకటేనని రుజువైనది.

ఇది మహిమాన్వితమైన పరివర్తన.

---

## దేశంలో మహిమాన్వితమైన పరివర్తన

వారిన్ని మారణాయుధాలను, సాధనాలను పొందగలిగితే మనం పొందలేమా? పొందగలమని డిఫెన్స్ అకాడమీ సుబ్రహ్మణ్యం స్పష్టీకరించాడు. జనసంఘ్ అదరించిన సుబ్రహ్మణ్యస్వామి స్వదేశీ ప్లాన్ ద్వారా చక్కనిపథకం దొరికింది. దానిని పరిశీలించి ఇంకా నిర్దుష్టం చేయండి.

సర్వతోముఖమైన అర్థికాభివృద్ధిని పొందడానికి ముందుకుపోదాం, పదండి. అన్నవస్త్రాలందరికీ, అటంబాంబులు-వాటిని విసిరే వాహనాలు- అన్నీవస్తవి, రాకమానవు.

• • •

ఆ సీమలో ఆడంబరంలేకుండా జీవించడం ఒక విశేషంగా యాత్రికులు తెలియజేస్తున్నారు. మనంమాత్రం ఆడంబరాలకు దాసులమా? కామే!

ఒక దేశహితైషి అభిప్రాయంలో ఈనాడు అందరం కావాలని అనుకుంటే మిగిలినదానిని మంత్రులు విరాళాలుగా ఇవ్వగలరు. తమ భవనాలువీడి, ఇద్దరు శాసనసభ్యులకిచ్చే క్వార్టర్సునుపొంది, ఒకదానిలో కాపురం- ఇంకొకదానిలో సంప్రదింపు చేయగలరు. శాసనసభ్యులు తమ అలవెన్సులలో వీలైనంత అధికభాగం విరాళమివ్వగలరు.

మూడు:- పరిపాలించేపార్టీ అధ్యక్షునికి మంత్రులకంటె పందరూపాయలు అదనంగా జీతభత్యాలుండవలెను. కార్యదర్శులకూ అదేవిధంగా సముచితమైన పారితోషికము ఉండవలెను. సిబ్బందికి గౌరవప్రదమైన జీతనాదులు, రక్షణ వుండవలెను. ఒక గ్రంథాలయం, పఠనశాల వుండవలెను.

నాలుగు:- ఇదేవిధంగా మండలాలలో, తాలూకాలలో తగురీతిని ఏర్పాటుకావలెను.

పరిపాలించే పార్టీననుసరించి మిగిలిన పార్టీలు ఈవిధంగానే చేయగలవు.

• • •

### కరెంటు ఎడిటరు కరాకా అరెస్టు

బొంబాయినుండి వెలువడే ప్రఖ్యాత ఆంగ్లవారపత్రిక సంపాదకుడు డి. ఎఫ్. కరాకాను 14 తేది దేశరక్షణ చట్టంక్రింద అరెస్టుచేశారు. గతవారం 'కరెంటు'లో కరాకా వ్రాసినవ్యాసం చదివితే, ఆయన్ను అరెస్టు చేయడం- యీ పరిస్థితుల్లో సమర్థనీయమేనని పిస్తుంది. దేశం అత్యవసర పరిస్థితుల్లో వున్నప్పుడు, యుద్ధ ప్రయత్నాలు జరిగిఉన్నప్పుడుకూడా తన అమెరికా భక్తిని దాచుకోనేరక దేశభద్రతకు వ్యతిరేకంగా ఆయన వ్రాసిన వ్యాసం అందరిలోనూ అసహ్యం, జుగుప్స కలిగించింది.

## వారం వారం

దేశ త్రిమూర్తి



ఈ చిత్రంలో...

1. స్వతంత్ర ఆదర్శ క్షేత్రం యొక్క గంభీరమైన ప్రవేశద్వారము
2. "ట్రిపుల్ డ్వార్ఫ్" అనే గోధుమ పైరు మధ్య రైతు- హరిప్రకాష్
3. క్షేత్రం మధ్యగా బారులుదీరిన యూకలిప్టస్ చెట్లగుండా పోతున్న బాట
4. ట్రాక్టరు దుక్కి
5. ఎస్ 227 అనే రకం గోధుమపైరు.
6. ఫిల్టర్‌పాయింటు - మోటారుషెడ్డు

# ఆదర్శము, ఆధునికము... హరియానాలోని ఒక వ్యవసాయ క్షేత్రం

**శ్రీ తరిశాల రామచంద్రరావు**

ఒక వ్యవసాయ క్షేత్రాన్ని లేదా కమతాన్ని ఆదర్శప్రాయమయినదని, ఆధునికమైనదని ఎప్పుడంటాము?

సాగుకు అనువయిన భూమి ముక్కచెక్కలుగాకాక, అంతాకలసి ఏకఖండంగా వున్నప్పుడు—

సాగుకవసరమయిన నీటి సరఫరా వున్నప్పుడు—

సస్యపరివర్తన పద్ధతిని ఆచరణలో పెట్టినప్పుడు—

మేలి, అధిక దిగుబడి వంగడాలపైర్లు పెంచినప్పుడు—

అదేపొలంనుండి ఏడాదికి రెండు,మూడు వంటలు పండించినప్పుడు—

పొలం పనులన్నీ యంత్రసాధనాలచే చేయించినప్పుడు—

ప్రతిహెక్టారునుండీ అత్యధిక దిగుబడీ- అత్యధికలాభమూ లభించినప్పుడూ—

ఆ క్షేత్రం - ఆదర్శమైనది, ఆధునికమైనది అని చెప్పవచ్చును. శ్రీ హరిప్రకాష్‌యొక్క క్షేత్రం అట్లాంటిదే!

హర్యానాలో, కురుక్షేత్రంవద్దనున్న బరోనడే గ్రామంలోవున్న దీనిపేరు - "స్వతంత్ర మాడెల్ ఫార్మ్". దీనిలోకి ప్రవేశించగానే బారులుతీర్చిన చెట్లూ, పారే నీటి గలగలలూ, ట్రాక్టర్ల ధ్వనులూ, పనివారి కలకలమూ స్వాగతమిస్తాయి. అటుచూస్తే బావినుండి పొంగిపొరలుతున్న నీటిధార. ఇటుచూస్తే ట్రాక్టర్లు, కల్టివేటర్లు, దంతులు, పదునుపళ్ళెలు, నూర్పిడి సాధనాలు-ఒకటేమిటి అన్ని ఆధునిక సాగు పరికరాలు.

54 సంవత్సరాల రైతు హరిప్రకాష్ తన వ్యవసాయాన్ని చాల శ్రద్ధాసక్తులతో చేస్తాడు. కొంగ్రొత్త సాగు విధానాలను, విశేషాలను తెలుసుకుని ఆచరిస్తాడు. ప్రతి సంవత్సరమూ, వ్యవసాయ విస్తరణాధికారిని సంప్రతించి తన క్షేత్రానికి సాగు పథకాన్ని తయారుచేస్తాడు. తన 64 ఎకరాల క్షేత్రంలో ఏమూల ఏపంటవేయాలో నిర్ణయించుకుంటాడు. అవసరమైనంత ఖర్చు చేయడానికి వెనుకాడడు. 1966 లో హరిప్రకాష్ ఒకటిలో కళ్యాణ్-227 విత్తనాల కోసమని భగీరథ ప్రయత్నం చేశాడు. ఇప్పుడీరకాన్ని 30 ఎకరాలకన్న ఎక్కువ విస్తీర్ణం మేర పండిస్తున్నాడు.

1952 వరకు అతడిభూమి, అక్కడొకముక్కా, అక్కడొకముక్కగా 20 చోట్ల వుండేది. 1952 లో "ల్యాండ్ కన్సాలిడేషన్ చట్టం" మేరకు ఈ ముక్కచెక్కలను వదలుకుని వాటికి బదులుగా ఏకఖండమైన భూమిని సంపాదించాడు. "ఇట్లా చేయడంవలన నేను పొలం పనులన్నిటినీ యంత్రాలసాయంతో సాదువుగా త్వరగా చేయగల్గుతున్నాను. భూమి అంతా ఒకేచోట వుండడంవలన అజమాయిషీ కూడా సులభతరం అవుతుంది" అంటాడు హరిప్రకాష్.

అతడు అన్నీ మేలురకాలనే పండిస్తాడు. కో-976, కో-975 చెరకుని 15 ఎకరాలమేర పండించి, సగటున ఎకరాకు 38 టన్నుల దిగుబడి (ఇతర రైతుల సగటు దిగుబడి 14 టన్నులు మాత్రమే) సంపాదిస్తాడు. అతడి కళ్యాణ్‌సోనా గోధుమ పైరు గత నాల్గేళ్లనుండీ సగటున హెక్టారుకు 45-60 క్వింటాళ్ళ దిగుబడినిస్తూంది. బాస్మతి, ఐ. ఆర్-8 వరిపైరు 10 ఎకరాలమేర ఎకరాకు 1800 కిలోలచొప్పున సగటున ఇస్తున్నాయి. రెండెకరాలలో పండించే హెచ్. బి-1 సజ్జ మొత్తం 2000 కిలోల ధాన్యాన్ని ఇస్తుంది. ఖరీఫ్‌లో 25 ఎకరాల విస్తీర్ణంమేర వేసిన గంగా-5, కాంపోజిట్ మొక్కజొన్న రకాలనుండి ఎకరాకు సగటున 15-20 క్వింటాళ్ళ చొప్పున దిగుబడి లభిస్తున్నది. ఇవిగాక

—తరువ 10 వ పేజీలో

# సాహిత్యం సంఘానికి అద్దమే కాదు; దీపంకూడా!

**—శ్రీ సంజీవదేవ్**

వర్థమాన సమాజం యేపేటా పెట్టే మహాకవుల 'శద్దినాలు' మినహాయిస్తే, నెల్లూరులో సాహిత్యపరమైన సందడంటం చాలాతక్కువ; అసలు సున్నా అన్నా యెవరికీ అభ్యంతరముండబోదు. అరసం అట్టహాసాలు, విరసం వికటాట్టహాసాలు యిక్కడ ప్రతిధ్వనించలేదు; ఆ లాకిడే మన దాకారాలేదు. కవితావేశం, అభినివేశం వున్న యువకులు యెక్కడో చెదురు మదురుగా వైయక్తికంగా తమ ప్రతిభను ప్రదర్శించుకోవడమే జరుగుతూందిగాని, వారికి సరైన వేదిక యేదీయేర్పడలేదు. ఆకొరత తీరుస్తానంటూ 'చైతన్యసాహితి' ఆవిర్భవించింది. 'అరసం విరసం అరుపులమధ్య, పాతనంతా పాతరవేయక, ప్రగతికి ప్రతీకగా ప్రతినిధిగా వెలవడే ప్రతిభావానికి తావిచ్చే సాహిత్యవేదికగా, అర్హతలుండీ అవకాశాలులేని రచయితలకు, నివురు గప్పిన నిప్పుకణాలకు మెరిసి బంగరు భవితవ్యానికి బాటగా' ఈ చైతన్యసాహితి వ్యవహరిస్తూందని ఆహ్వాన పత్రికలోనే తమ ఆశయాలను వెలువరించుకొన్నారు కార్యకర్తలు. ఇందులో కొంత 'అతిశయోక్తి' వున్నా, మొత్తానికి యిట్లాంటి సాహిత్యవేదిక ఒకటి నెల్లూరులో స్థాపన చేయాలనే ప్రయత్నం హర్షించదగ్గది. అందుకే-యీ సాహిత్యవేదికకు స్వాగతం చెపుతూ, సభావివరాల్లోకి పోదాం—

11 తేది సాయంకాలం వర్గానాలుగన్నరకు టౌన్‌హాల్లో ప్రారంభోత్సవమని ప్రకటించినా, కార్యదర్శి శ్రీ సత్యవతి శ్రీకాంత్ స్వాగతం మొదలుపెట్టేప్పటికి ఐదుదాటింది. శ్రీ ఎల్వీ కృష్ణారెడ్డి అధ్యక్షించింది, చైతన్యసాహితి ఆశయాలను అవేశరహితంగా (విమాశ్చర్యం!) వివరించారు.

కథాకారుడు, విమర్శకుడు, తాత్వికుడు అన్నీకలిసింది-వెన్నపూసలాంటి మనస్సు గలిగిన స్నేహశీలి శ్రీ సంజీవదేవ్ జ్యోతి వెలిగించి, చైతన్యసాహితిని లాంఛనప్రాయంగా ప్రారంభించారు. సాహిత్యాల వ్యథలను కథలుగారాయడంలో చెయితిరిగినవాడని పేరందిన శ్రీ పెద్దిభొట్ల సుబ్బరామయ్య ఉపన్యసించారు.

వివిధ సాహిత్యరీతులను కూలంకషంగా చర్చిస్తూ శ్రీ సంజీవదేవ్- సాహిత్యం కళలన్నిటికీ మూలమైంది. సాధారణంగా వాఙ్మయం, సారస్వతం, సాహిత్యం అనే పదాలను ఒకే అర్థంతో మనం వాడుతూంటాం; కాని వాటికి అర్థాలు వేరు. మాటల్తో నిండింది వాఙ్మయం; హితంతో కూడింది సాహిత్యం; రసంతో నిండింది సారస్వతం.

## నెల్లూరు సాహిత్యసభలో...

సాహిత్యంలో రెండు వాదాలున్నాయి- నైతికవాదం, రసవాదం. టాల్‌స్టాయి నైతికవాదానికి ప్రాతినిధ్యం వహించాడు. నీతిని బోధించడం నైతికవాదమైతే, రసాన్నందించడం రసవాదమైంది. వీటికి ప్రతీకలుగా మనం గాంధీని, టాగూరును చెప్పుకోవచ్చు. The finest artist is he who lives finest life అన్నాడు గాంధి. గాంధీజీ జీవితానికి, టాగూరు కవితకు ప్రాధాన్యతనిచ్చారు. టాల్‌స్టాయి యేకవిగాని కేవలం ఒకకాలికగా వుండకూడదు; ముందు మానవుడు తర్వాతే కవి అన్నాడు. సత్యంశివంసుందరంలో టాల్‌స్టాయి శివానికి ముఖ్యత, సుందరానికి తక్కువ ప్రాధాన్యతనిచ్చారు.

తర్వాత కళలో కేవలం మానవసేవే ప్రధానంకారాదు; రసానందాన్ని కలిగించాలి అనే వాదం బయలుదేరింది. దీనికి వుదాహరణంగా సంగీతకళను చెప్పేవారు.

ఒకప్పుడు ఉదాత్తమైన విషయాలకు తావిచ్చారు కళాకారులు. విషయం గొప్పది కావాలన్నారు. క్రమేణా విషయవస్తువు యేదైనా వుండవచ్చు; చెప్పేపద్ధతి యెట్లా వుంది అన్నది ముఖ్యమైంది. వస్తువేదైనా రాసేపద్ధతి రసాత్మకంగా వుండాలి. చిత్ర

—తరువ 10 వ పేజీలో

# మూడు కొత్త టొమేటో రకాలు

లూథియానాలోని పంజాబ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఎక్కువగాపండే మూడు కొత్త టొమేటో రకాలను ఇటీవలనే విడుదలచేసింది. ఈ కొత్త రకాలు ఇప్పుడున్న రకాలకంటె 10 నుండి 35 శాతం ఎక్కువ పంట పండగలవు. ఈ కొత్తరకాల పేర్లు సెలెక్షన్-216, రెడ్‌రూబీ, రెడ్‌రూబీ-1

సెలెక్షన్-216 రకం టొమేటో మొక్క శీఘ్రముగా పెరిగి ఆకులు బాగా పెట్టుతుంది. దీనివలన వేసవికో టొమేటో పళ్ళకు ఎండదెబ్బ తగలకుండా సంరక్షణ కలుగజేస్తాయి. కొత్తగా విడుదల చేయబడిన మూడు టొమేటో రకములలోను సెలెక్షన్-216 ఎక్కువ పంటనిస్తుంది.

రెడ్‌రూబీ టొమేటో పళ్లు గుండ్రముగా, పెద్దవిగా వుంటాయి. పంటలో సెలెక్షన్-216 తరువాత ఇవి రెండవ స్థానమును ఆక్రమించుతాయి.

రెడ్‌రూబీ-1 రకం పళ్లు గుత్తులుగా కాస్తాయి. ఒక్కొక్క గుత్తికి 5 నుండి7 పళ్లు వుంటాయి. మామూలుగా పండించే రకాలకంటె ఈ రకం 10 శాతము మాత్రమే ఎక్కువ పంట నిస్తుంది.

### కొత్తరకం గుమ్మడి

సి. ఒ-1 అనే కొత్త గుమ్మడి రకం ఇటీవల తమిళనాడులో విడుదల చేయబడింది. ఈ గుమ్మడికాయలు నాణ్యమైనవి మాత్రమే కాక ఇతర రకములకంటె ఎక్కువ పంట పండుతాయి. ఈ కాయల కండ దళసరిగా వుండి, ఎరుపులో కూడిన పసుపురంగులో వుంటుంది. కాయల పరిమాణం మధ్యరకముగా వుంటుంది. సి. ఒ-1 రకం గుమ్మడి హెక్టారుకు 29, 675 కి. గ్రా॥ పంటనిస్తుంది. ఈ గుమ్మడికాయలు 175 రోజులలో కోతకు వస్తాయి.

### ఉల్లి పంటకు ఎరువులు

రాజస్థానులోని ఉదయపూర్ విశ్వవిద్యాలయములో చేసిన పరిశోధనల ననుసరించి ఉల్లి పంటకు ఈ క్రింది విధముగా ఎరువులను ఉపయోగించుటవలన హెక్టారుకు 33, 500 కి. గ్రా॥ ఉల్లిపాయలను పండించ వచ్చునని తేలింది.

—తరువ 10 వ పేజీలో



ఇందుకూరుపేట జి. ప. గరల్స్ హైస్కూలు భవనం – 'ఇంద్రమహల్'

# రక్షణ నిధికి నెల్లూరుజిల్లా కోటిరూపాయలైనా ఇవ్వాలి!

## —ఆర్థికమంత్రి అనగానిగారి కోర్కె

ఆర్. ఎల్. రెడ్డిగారు అన్నమాటలు ఆర్థికమంత్రి అనగాని భగవంతరావుగారికి తత్వంగా, వేదాంతంగా తోచిందిగాని; నిత్యానుభవ నిజాలవి. అనచూరు సుబ్బా నాయుడుగారు గత శతాబ్దాంతంలో మహోజ్వలంగా ప్రకాశించిన వ్యక్తి. మైరా రాజాగా విదేశాల్లో సైతం విఖ్యాతివహించి, కోటి అరవై లక్షలు రూపాయలు సంపాయించి, చేతికి ఎముకలేదన్నట్లుగా ఖర్చు పెట్టి, జీవితకాలంలోనే లేమిని కూడా అనుభవించినవ్యక్తి. సుబ్బానాయుడుగారు పోయారుకాని, ఆయన దాన దర్పాలకు, కీర్తి ప్రతిష్ఠలకు అంతవరకు సజీవంగా నిల్చివున్నది-1897 లో 125 వేల ఖర్చుతో జర్మని ఇంజనీర్లచే ఆయన నిర్మించుకున్న మూడంతస్తుల రాజప్రాసాదంవంటి భవనం. ఆ ప్రాంతంలో నేకాదు, బహుశా జిల్లాలో నే-వెంకటగిరి ప్యాలెస్‌లను మినహాయిస్తే- అంతటి పెద్దభవనం లేదని చెప్పవచ్చు. ఆ భవనాన్ని శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డిగారుకొని, తన తల్లి స్వర్గీయ వెంకటసుబ్బమ్మ పేరుతో జిల్లా పరిషత్తు గరల్స్ హైస్కూలుకు దానం చేశారు.



అర్జునలో అజేయులనిపించుకున్నారు–

దానపరతలో అద్వితీయులనే కీర్తిగడించాలి!

ఆ హైస్కూలు ప్రారంభోత్సవ సభలో ఉపన్యసించదలచిన శ్రీ ఆర్. ఎల్. రెడ్డిగారు ఆ భవనం వంక ఒక్కసారిచూచి, నిర్వేదంతో, ఇళ్ళువాకిళ్ళు ఆస్తిపాస్తులు, ధనమూ గిన్నెము శాశ్వతం కాదని హైస్కూలుకు నెలవవుతున్న సుబ్బానాయుడుగారి ఈ భవనం చాటుతున్నదని చెప్పారు. దాన్ని వేదాంతమనండి, విరక్తి అనండి, ఏదైనా అనండి- ఆ సమయంలో ప్రతి ఒక్కరి హృదయంలో అటువంటి అభిప్రాయమే మెదిలింది. రామచంద్రారెడ్డిగారు చూపెట్టిన ఔదార్యము, చేసిపెట్టిన దానం వంటివే శాశ్వతమనే అభిప్రాయమూ కలిగింది.

రామచంద్రారెడ్డిగారు ఈభవనాన్ని ఈ హైస్కూలు కోసం చాలారోజుల క్రితమే కొన్నారు. కాని డిసెంబరు వరకు, అంటే విద్యా సంవత్సరం మూడొంతులు గడచిపోయేవరకు, ఇది ప్రారంభం కాలేకపోయింది. ఆ ప్రారంభోత్సవం 14 తేది సాయంత్రం ఆర్థికమంత్రి శ్రీ అనగాని భగవంతరావుగారిచేత జరుపబడింది. రంగుల విద్యుద్దీపాలతో అలంకరింపబడిన ఆ భవనం, మేగోరె అన్నట్లు, మైసూరుదసరా దృశ్యాలను స్ఫురణకు తెచ్చింది. ఆరు గంటలకు ఇందుకూరుపేటకు చేరుకున్న అహూతులు అమాత్యవర్యుని ఆగమనం కోసం తొంభై నిమిషాలసేపు కాలాన్ని చంపుతూ కూర్చోవలసివచ్చింది! మంత్రిగారు మేళాలు తాళాలతో వేంచేశారు. లాంఛనంగా రిబ్బను కత్తిరించి, హైస్కూలు ప్రారంభోత్సవ ఫలకాన్ని ఆవిష్కరించి, షామియానాలోని సభావేదిక ఎక్కి ఆసీనులయ్యారు. సమితి అధ్యక్షుడు శ్రీ ఆనం భక్తవత్సలురెడ్డి అందరిని వేదిక మీదకు ఆహ్వానించారు; జి. ప. ఛేర్మన్ మేగోరెను అధ్యక్షత వహించమని కోరారు. అధికార అనధికార ముఖ్యులు ఒక డజనుమంది వరకు వేదికను అలంకరించారు. సభకు అన్ని శాఖలకు చెందిన అధికార్లు, అన్ని రంగాలకు చెందిన ముఖ్యులు అసంఖ్యాకంగానే వచ్చారు.

తొలుత మాలాలంకరణ కార్యక్రమం.

—తరువాత 8 వ పేజీలో


ఆదవాని సబార్డినేటు జడ్జి కోర్టులో

O. S. E. P. 21 of 71 in O. S. 35 of 62

కె. గోవిందరెడ్డి — — —డిక్రీహోల్డరు.

సి. చిన్నఅయ్యప్ప — — — జెడ్జిమెంటు డెట్టరు.

— యాలం నోటీసు —

పై నెంబరులోని డిక్రీమొత్తము రాబట్టుకొనుటకు ప్రతివాది షెడ్యూలు దాఖలా ఆస్తులు ఘనమైన కోర్టువారియెదుట 27-1-1972 తేది ఉదయం 11 గంటలనుండి బహిరంగముగా యాలంవేయబడును. కావలసినవారు కొనవచ్చునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

షెడ్యూలు: కర్నూలు రి. డి. ఆలూరు స. డి. బెళదోణ గ్రామంలోని భూముల వివరము:

| సర్వే నెం. | ఎ. సెం. | తరం | హెక్టారు | అమీనా వాల్యు | డి. హో. వాల్యు |
|---|---|---|---|---|---|
| 1. 284ఎ | 0—97 | 1-50 | 0-3925 | రూ. 1500 | రూ. 300 |
| 2. 430ఎ | 11—74 | 34-70 | 4-72 | 6000 | 1500 |
| 3. 181సి | 2—39 | 4-70 | 0-93 | 3000 | 400 |
| 4. 462ఎ | పైకి 0—89 | 2-65 | 0-36 | 500 | 1000 |
| 5. 463 | ,, 1—95 | 5-80 | 0-76 | 1000 | |
| 6. 464 | ,, 3—00 | 8-90 | 1-20 | 1500 | |
| 7. 465ఎ | ,, 1—50 | 4-50 | 0-60 | 700 | |

2-వ అయిటం రూ. 800 ల అయకమునకు లోబడియున్నది.

—కె. తిరుమలరెడ్డి, డి. హో. అడ్వకేటు.


# పఠాన్‌కోట యుద్ధదృశ్యాలు– ఒక నెల్లూరు మహిళ ప్రత్యక్ష కథనం

యుద్ధవార్తలు, వారవనిత, కొండలు దూరానికి అందంగా కనిపిస్తాయట. ఈతి భేదోహూలాని సంపాదిగా 'హిందూ' చూస్తూ, దానా పట్టుకోడానికి యింకాలస్యమా, దాంట్లో పాక్ సైన్యాన్ని తరిమి కొట్టకంలో యింత తాత్సారమా, ముందుకు పోవడానికి, శత్రువును ముక్కలు ముక్కలు చేసెయ్యడానికి యింత సేపా–అని యిక్కడ కూచొని ఆశ్చర్యపోతుంటాం; తొందర పడుతుంటాము. యుద్ధరంగం కథనాలను, వార్తలను వినడంలో, చదవడంలో ఒక విధమైన ఆనందం, ఆసక్తి కనపరుస్తాము. కాని ప్రత్యక్షంగా యుద్ధం జరిగేచావులోనే మనముంటే యెలావుంటుంది మన మానసిక స్థితి? ఎక్కడో పిడుగు పడితే 'అర్జునా ఫల్గుణా' అనుకొంటాంకదా, నాలుగు అడుగుల దూరంలో వున్నట్టుండి ఒక బాంబు పడితే నో? ఊహించుకోలేని పరిస్థితి అది! ఆ అనుభవాన్ని పొందినవారినుండి తెలుసుకోవడంకూడా ఆసక్తికరంగానే వుంటుంది. అట్లాంటి ప్రత్యక్ష కథనం ఒకటి వినండి–

పఠాన్‌కోట తదితర యుద్ధరంగ స్థావరాల్లో మన నెల్లూరీయులు నలుగురైదుగురున్నారు; కుటుంబ సమేతంగా వున్నారు. పాకిస్తాన్ హఠాత్తుగా యుద్ధ దాడులు ప్రారంభించిన రెండు రోజులకు మన సైనికుల భార్యాబిడ్డలను ఊరు వదలి వెళ్ళిపోవలసిందిగా మన ప్రభుత్వం ఆదేశించింది; స్వస్థానాలకు వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లుకు హుటాహుటిన చేసింది. అట్లా

—తరువాత 11 వ పేజీలో



## ఆదర్శ అధ్యాపకుడు

# టి. కె. కృష్ణస్వామి

[ కందుకూరు మరచిపోలేని ఒక మహావ్యక్తి ప్రిన్సిపాల్ స్వర్గీయ టి. కె. కృష్ణస్వామి. రేపు కందుకూరు కాలేజిలో ఆయన చిత్రపటావిష్కరణం జరుగబోతున్నది. శ్రద్ధాంజలి సంచిక విడుదల కాబోతున్నది. ఆ సందర్భంలో శ్రీ కృష్ణస్వామినిగూర్చిన ఈ చిన్న వ్యాసాన్ని ప్రచురిస్తున్నాము.

–సం. ]

మేధావులందరూ పాలనాదక్షులుకాలేరు. పాలనాదక్షులందరూ మేధావులు కాలేరు. ఈ రెండు విశిష్టలక్షణాలు ఒకేవ్యక్తిలో మూర్తీభవించడం అరుదు. ఆ అరుదైన విశిష్టవ్యక్తి స్వర్గీయ టి. కె. కృష్ణస్వామి.

కందుకూరు కాలేజి స్థాపించిన నాటి నుండి, దాని అభ్యున్నతికోసం ఆయన చేసిన కృషి కేవలం ప్రిన్సిపాల్‌గా చేసింది మాత్రమే కాదు; మానవతగల మనిషిగా, ఆదర్శానికి అంకితమైన జీవిగా, ఒకలక్ష్యంవైపు ప్రయాణం చేస్తున్న దీక్షాపరుడుగా ఆయనచేసినకృషి అది. ప్రిన్సిపాల్ బాధ్యత స్వీకరించిన కొద్దిరోజుల తర్వాత తనస్నేహితునికి వ్రాసినజాబులో– "ఈ కాలేజిని అభివృద్ధికి తీసుకరావడం నేనొక గురుతర బాధ్యతగా స్వీకరిస్తున్నాను. ఇది నాకొక సవాలు. నా సహాధ్యాపకుల, విద్యార్థుల సహాయ సహకారాలతో, ప్రజల సహృదయౌదార్యంతో నేను దీన్ని యూనివర్శిటీలోని ప్రథమ శ్రేణి కాలేజీల్లో ఒకటిగా తీర్చిదిద్దగలనని విశ్వాసం నాకువుంది"– అన్నారు. ప్రిన్సిపాల్‌గానే గాక, కృష్ణస్వామిగాకూడా ఆయన ఎంతగా ఆ సంస్థతో తాదాత్మ్యంచెందిందీ యీ లేఖ చెప్తుంది.

కృష్ణస్వామి విశ్రాంతి నెరుగడు. శక్తి శ్వరగా తనపని పూర్తిచేసికాని వెళ్ళిపోవాలన్నట్టు కనిపించేవాడు. పనిచేయడమే ఆయనధ్యేయం. నిరాడంబరంగా, నిజాయితీగా, ప్రయోజనకరంగా జీవిస్తూ, సమాజ సేవలో కష్టించి పనిచేయడం తన లక్ష్యమని ఆయనే చెప్పేవారు. కాలేజికి ఒక రూపాన్నిచ్చింది ఆయన. అందులో ఆయ నెదుర్కొన్న యిబ్బందులు అన్నీయిన్నీ కావు. అయితే దృఢచిత్తంతో నిర్విరామంగా కృషి

—తరువాత 11వ పేజీలో

# నెల్లూరు వార్తలు
## విమర్శకుడు

### రక్షణనిధి

దేశరక్షణనిధి సేకరణలో ప్రభుత్వమే వెనుకబడింది. కలెక్టరుగారికి ఈరోజు రావోలు టెలిగ్రాం వచ్చిందట-రక్షణనిధి సేకరించమని. ఎక్కువమంది ఎవరికి వంపాలి ఏమిటి-నేది తెలియకుండా సతమతమవుతున్నారు; కొందరేమో నేరుగా ఢిల్లీకో, కలెక్టరుగారికో పంపేస్తున్నారు; విద్యార్థులు వగైరాలు వసూలు చేస్తున్నారు; ఉద్యోగులు తదితరులు తమ వేతనాలలో నిధికి కొంత ఇచ్చే ప్రకటనలుచేస్తున్నారు. ఏమైతేనేమి ప్రజల వుత్సాహం చైతన్యం అపూర్వం అసాధారణం అనిచెప్పవలసి వుంటుంది. మరో గమనార్హమైన విశేషం-నెల్లూరులో ముస్లింలుకూడా ముందుకు వస్తున్నారు. కలెక్టరుగారిని ముందే ఆదేశించి సేకరణ ఎప్పుడో ప్రారంభమై వుంటే, ఈసారి రక్షణనిధికి పెద్ద మొత్తమే వసూలైవుండేది.

యుద్ధ విరమణ మనం తీసుకున్న నిర్ణయమైనా, పాకిస్తాన్ విరమిస్తుందనే నమ్మకం కల్గటంలేదు. విరమించినా, పోరాటంతర్వాత జరగవలసిన తతంగం ఎంతోవుంటుంది. అది ఎంతో వ్యయంతో కూడినది. అందువల్ల రక్షణనిధికి ప్రజలు వుదారంగా విరాళాలివ్వడం అవసరం. విరాళాలను కలెక్టరుగారికికాని, లేకా వారు అథరైజ్ చేసేవారికికాని పంపి రసీదులు పొందవచ్చు.

ఇంతవరకు దేశరక్షణనిధికి విరాళా లిచ్చినవారు:

గూడూరు పి. ఆర్. క్లబ్, అపోలో టీ ఫ్యాక్టరి పక్షంగా శ్రీ ఇషేక్ అహమ్మద్-చెరి రూ 1116 లు. ఈరెండు విరాళాలు కలెక్టరుగారికి చేరాయి.

ఎం. ఎల్. ఎ. వేమారెడ్డి రామచంద్రారెడ్డి, గూడూరు సమితి ప్రెసిడెంటు సి. సి. ఆర్. గోపాలరెడ్డి-యుద్ధం ముగిసేవరకు తమ గౌరవవృత్తిని రక్షణనిధికి ఇవ్వగలమని వ్రాసి యిచ్చారు. ఇది నెలకు రూ550లు వుంటుంది. శాసనసభ్యుడు వేమారెడ్డి వెంకురెడ్డి ఒకనెల గౌరవవృత్తి రూ 350 లు వాగ్దానం చేశారు. గూడూరు సమితి వైస్ ప్రెసిడెంటు పెసల గురుప్రసాద్ శెట్టి రూ516లు, రూ 500 ల విలువగలిగిన బీడీలు; ఓరేపల్లి వెంకటసుబ్బయ్య (ఎం. ఎల్. ఎ) 116.

వెన్నెలకంటి రామనయ్యగారి ద్వారా అదిమతాంతి సేవా సంఘం రూ 500.

వాకాడులో నర్సరీ మొదలు కాలేజిల వరకు సంస్థలన్నిటిలో వున్న ఉద్యోగులు యుద్ధకాలంలో ప్రతినెలా ఒకరోజు జీతాన్ని యివ్వ నిర్ణయించుకొన్నారని శ్రీ జనార్దనరెడ్డి గూడూరు సభలో ప్రకటించారు. ఈ మొత్తం నెలకు షుమారు రూ 3000 లు అవుతుంది.

ఖాదివాడ యువజన సంఘం 500; వాకాడు టీచర్లు-పద్మనాభరెడ్డిగారలు గ్రామంలో తిరిగి మహిళల నుండి సేకరించిన రొక్కం రూ 241, ఒక ముక్కుపుడక; నిర్మల వక్కపొడి కంపెనీ యజమాని బి. కొండారెడ్డి 16-12-71మొదలు 1-1-72 వరకు వక్కపొడి అమ్మకం మొత్తంలో 2½ శాతం రక్షణ నిధికివ్వగలనని ప్రకటించారు. ఈ 17 రోజులకు ఈ విధంగా చేకూరే మొత్తం రూ 1500 లు వుండవచ్చు.



హృదయంలో, ఔదార్యంలో దొడ్డవ్యక్తి-

భూరి విద్యా, వైద్యసంస్థల ప్రధాతగా

నెల్లూరు మండలీయులకు చిరస్మరణీయుడైన

శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి

స్వర్గసీమనలంకరించి ఐదేళ్ళు నిండాయి.

ఆరవ వర్ధంతి సందర్భంలో (18 తేది)

వారికి ప్రేమాంజలి ఘటిస్తున్నాము.

## పూలరథంమీద ప్రపంచ యాత్రికులు



ప్రపంచ పర్యటననుండి తిరిగివచ్చిన నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి, జనార్దనరెడ్డిగారలకు వారి స్వగ్రామం వాకాడు బ్రహ్మరథం పట్టింది. పూలవాహనంమీదనుండి అభిమానుల హారాలను అందుకుంటున్న బాలకృష్ణారెడ్డి, జనార్దనరెడ్డి గారలను పైచిత్రంలో చూడవచ్చు. నాలుగుగంటలపాటు జరిగిన ఈవుత్సవంలో నాలుగువందల మాలలైనా వారికంఠాన్ని అలంకరించి వుంటాయి; ఆ పిమ్మట, ప్రజల కాళ్లకింద పడి నలిగిపోయివుంటాయి!

గూడూరు మునిసిపల్ టీచర్లు ఒకరోజు వేతనాన్ని ఇచ్చుటకు తీర్మానించారు. గూడూరు పోస్టల్‌శాఖ గుమాస్తా వి. సోమసుందరం ఒక సంవత్సరం తన ఇంక్రిమెంటు మొత్తాన్ని (రూ 72 లు) డిసెంబరు జీతంలోనే ఇచ్చివేశారు. ఇది గొప్పత్యాగం. రాపూరు కరణం రాపూరు సుందరరామయ్య తన జీతంలో ప్రతినెల సగం 1-1-72 నుండి ఇవ్వదలచినట్లు తెల్పుతున్నారు. కానిస్టేబిల్ మొదలు ఎస్. పి. వరకు ఒకరోజు జీతాన్ని దేశరక్షణనిధికి విరాళమివ్వ నిర్ణయించుకున్నారు. విడవలూరు హైస్కూలు విద్యార్థులు రూ 100, ఉపాధ్యాయులు రూ 116-మొత్తం 216 లు ప్రదానికి పంపారు.

### రక్తదానం

నెల్లూరు జనసంఘం నాయకులు వి. పి. ఆర్. విఠల్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశమై 500 మందికిపైగా యువకార్యకర్తలు రక్తదానానికి సిద్ధంగావున్నామని తెల్పుతూ, స్వీకరించవలసినదిగా డి. ఎం. ఓ. గారిని కోరారట. [illegible]

### దేశభక్తిని చాటుకోవాలని ముస్లిం నాయకుల విజ్ఞప్తి

నెల్లూరు మిల్లత్ వెల్ఫేర్ అసోసియేషన్ పక్షంగా ఎస్. ఎ. ఖుద్దూస్, ఎం. వి. అహమ్మదుబాషా (మునిసిపల్ కౌన్సిలర్లు), ఎం. ఎ. జబ్బార్, ఎం. ఎ. హఫీజ్, ఇష్వాక్‌గారలు పత్రికా ప్రకటనచేస్తూ భారతదేశంపై పాకిస్తాన్ దురాక్రమణ సందర్భంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి ముస్లిములందరూ అన్ని విధాలా సహాయపడి అంకితభావంతో తమదేశభక్తిని చాటుకోవాలని; దేశరక్షణనిధికి ప్రతి ముస్లిం శక్తికొలది విరాళాలివ్వాలని విజ్ఞప్తి చేస్తూ; బాంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని గుర్తించినందుకు ప్రధానిని అభినందిస్తూ, బాంగ్లా రిపబ్లిక్‌కు తమ శుభాకాంక్షలు తెలియచేశారు. విజయపరంపరలు సాధిస్తున్న మన జవాన్లకు ధన్యవాదములుకూడా చెప్పారు.

### సారాయి అనుకొని కెమికల్స్ త్రాగి ఇరువురు మరణం

రామతీర్థం కు సమీపమైల్లరుదూరంలో వున్న పొన్నపూడి పెద్దపట్టుపుపాలెం వద్ద సముద్రంలో 13 తేది ఉదయం ఒకపెట్టె కొట్టుకొని వచ్చిందట. అందులో

## STOP PRESS

పాకిస్థాన్ కూడా యుద్ధం విరమించినట్లు తాజావార్త.

47 కిలోల బరువుగల రెండు గాజుసీసాలుండినవట. ఆ సీసాలలోది సారాయి అని భావించి కొమారి రాములు (45), కొమరిరెడ్డి (40) అను పట్టపు కులస్తులైన సోదరులిద్దరు ఒక సీసాలోని ద్రావకాన్ని త్రాగారట; స్పృహతప్పిపోగా, అల్లూరు ఆస్పత్రికి తీసుకపోతుండగా దారిలోనే మరణించారట. కోవూరు తాసిల్దారు, కొడవలూరు ఆర్. ఐ., కోవూరు బి. డి. ఓ. వగైరాలు ఆ ప్రదేశానికిపోయి చూచివచ్చారట; ఒక గుడిసెలో దాచిపెట్టబడివుండిన ఆ పెట్టెను స్వాధీనం చేసుకున్నారట.

ఆ పెట్టెలోని ఒక సీసామీది లేబిల్ మీద ఇలావుంది: KOCH- LIGHT-LABORATORIES LTD; Coin Brooks- England:- 1037 WM, Chloraniline Puriss; For Lab use only- 500 gms- అని వుందట.

### రివెన్యూ ఆఫీసర్ల రెస్టుహౌస్- టికెట్ల క్రయం వాపసు

నెల్లూరు రివెన్యూ ఆఫీసర్ల రెస్టుహౌస్ సహాయార్థం జనవరి 8 తేది ఏర్పాటైన చంద్రకళ నృత్యం అత్యవసర పరిస్థితుల దృష్ట్యా విరమించబడింది; ఈ సందర్భంలో అమ్ముడైన టిక్కెట్లక్రయం వాపసు చేయబడుతున్నదని తెల్పుతున్నారు.

### మరణాలు

విలువలేని కరుణీకానికి పెట్టును చేకూర్చిన ఇందుకూరుపేట పావులూరు కరణం శ్రీ బుడంగుంట సుబ్బారావు 2 తేది మరణించారు. వయస్సు 52 సంవత్సరాలు.

అల్లూరు తాలూకా పాతనాళ్ళరం వాసి; జస్టిస్‌పార్టీయుడుగా తాలూకాబోర్డు జిల్లాబోర్డు సభ్యత్వాన్ని నెరపిన శ్రీ మాలెపాటి ఆదివయ్యనాయుడు 12 తేది కాలధర్మం చెందారు. ఆయన వయస్సు 67 సంవత్సరాలు.

### నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| మొలగొలుకులు | పుట్టి 1-కి | 830-00 |
| దొంగసన్నాలు | ,, | 700-00 |
| జి. ఇ. బి. 24 | ,, | 625-00 |
| సజ్జలు (హైబ్రిడ్) | ,, | 780-00 |
| రాగులు | ,, | 760-00 |
| ఉలవలు (క్రొత్తవాలు) తూ 1 కి | | 72-00 |
| పిల్లిపెసలు | ,, | 46-00 |
| పచ్చపెసలు | ,, | 84-00 |


### ఉద్యోగులు కావాలి

★ ★ ★ ★

ఒక ప్రయివేటు కంపెనీలో పని చేయుటకు ఈక్రింది ఉద్యోగులు కావాలి. దరఖాస్తులు క్రింది అడ్రసుకు పంపుకొనవలెను.

1) L. C. E. లు (ప్యాసయినా ఫెయిలయినావర్లే) లెవలింగ్ ఇన్‌స్ట్రుమెంటు సరిగా వాడగలిగినవారు— 4 గురు

2) S. S. L. C. గాని 10th class గాని చదువుకొని కష్టపడి పనిచేయగలిగినవారు— 15 మంది

3) లారీడ్రయివర్లు హెవీ లైసెన్సు వున్నవారు— 3గ్గురు

4) జీపుడ్రయివర్లు— 1 రు

5) వంటమనిషి— 1 రు

6) కాంక్రీటు మిక్సర్ డ్రయివర్లు— 7 మంది

జీతం సమర్థతనబట్టి వుంటుంది.

Apply to;
Advt Box No. 185
ZAMIN RYOT
Nellore.



# సభలు

### యుద్ధం సభ

మన రాజకీయ పార్టీ లేమయ్యాయో; నాయకావతంసులేమయ్యారో; రాజకీయ వుత్సాహ నిర్వాహణోత్సాహవంతులెక్కడికి పోయారో - దేశం అసాధారణ పరిస్థితుల నెదుర్కొంటున్నప్పుడు ఒక సభ పెట్టాలనిగాని, ప్రభుత్వానికి మద్దతు స్తూ తీర్మానాలు చేయాలనిగాని, ప్రజల్లో జాగృతి కల్గించే వూరేగింపులు నడపాలని, ధైర్యం రంగరించిపోసే వుపన్యాసాలివ్వాలని గాని వారికి తోచనేలేదు; ఆ ప్రయత్నమేలేదు. పదిరోజు-తర్వాత శ్రీ జి. సి. కొండయ్య పూనుకొని, ఎడుగుర్ని ప్రోగు చేసి, ఒక కమిటీ యేర్పాటుచేసి, 13 తేదిన కోఆపరేటివ్ బ్యాంకు ఆవరణంలో ఒక బహిరంగసభ ఏర్పాటు చేసేదాకా నెల్లూర్లో ఆ సంచలనమే లేకపోయింది. కొంతయ్య సభ కూడా అందరు రాజకీయనాయకులూ హృదయపూర్వకంగా సహకరించినట్టు కనిపించదు. ఇట్లాంటి సమయాల్లోకూడా పెత్తనం ఎవరిది అని చూచుకుంటూ దూరం-వుంటే వెలితిపడటం మినహా యింకేమీకాదు.

శ్రీ ఆర్. యల్. రెడ్డి అధ్యక్షతన జరిగిన ఆ సభలో మేనకూరు గోపాలకృష్ణారెడ్డి, అన్నదాత మాధవరావు, బి. అనంతరామయ్య, పి. రావ కోటయ్య, రేబాల దమయంతమ్మ, యల్. బి. కృష్ణారెడ్డి, వాహబ్ తదితరులు వుపన్యసించారు. అనం వెంకటరెడ్డిగారు కాసేపు వేదిక నలంకరించి, ఒళ్ళుబాగలేదని లేచి వెళ్ళిపోయారు. చైనా భక్తులు సరే అంతులేరు.

ఉపన్యాసాలంతా పూకదంపుడే! కొండయ్య ఒక్కడే కాస్త యిన్‌ఫర్‌మేటివ్‌గా మాట్లాడాడు. సభలోని వ్యక్తులకన్నా, వేదికెక్కిన వక్తలే యెక్కువగా వున్నట్టనిపించింది. పాకిస్తాన్ దురాగతాలను, అమెరికాదితంత్ర వైఖరిని ఖండిస్తూ, భారత ప్రభుత్వానికి సంపూర్ణ సహకారమిస్తు, యుద్ధవీరులకు జోహారులర్పిస్తు తీర్మానాలు చేశారు.

### అంబేద్కర్ వర్ధంతి

భారత రాజ్యాంగ రచయిత, మహామేధావి, హరిజనుల యింటిదీపం డాక్టర్ అంబేద్కర్ 15 వ వర్ధంతి నెల్లూరు జిల్లా షెడ్యూలు కులాల వుద్యోగుల సంఘం యాజమాన్యాన 12 తేది టౌనుహాల్లో జరిగింది. డి. ఐ. జి. శ్రీ ఆర్. రామస్వామి అధ్యక్షత వహించారు. నెల్లూరీయుడు, ఏనుగు పట్టయ్య హాస్టలు ప్రాడక్టు అయిన అనంతపురం జిల్లా కలెక్టరు శ్రీ యల్. సుబ్బయ్య సభను ప్రారంభించారు. ఆయన పట్టయ్యను 'నన్ను పెంచిన తండ్రి' అని సంబోధించింది. హరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం యెంతడబ్బు ఖర్చుచేస్తున్నా సరైన ఫలితాలు రావడం లేదని, అందరికీ వుద్యోగాలకోసం యెగబడకుండా బ్యాంకులద్వారా అప్పులు పొంది చిన్నవ్యాపారాలు చేసిగాని ఆర్థికంగా స్థిరపడాలని, హరిజనులకు ఆర్థిక సుస్థిరత్వంవస్తే అస్పృశ్యత దానంతటదే నశిస్తుందని అన్నారు.

తర్వాత ఒకాఖిపట్టణం లెక్చరరట- పావనమూర్తిగారు, జడివాన కురిసినట్టు వుపన్యాసం దంచేశాడు. హరిజనుల రిజర్వేషన్లు ఎలావుపయోగించకుండాపోతున్నది, వుద్యోగాలవిషయంలో హరిజనులకు జరుగుతున్నఅన్యాయం-లెక్కపక్కలతోసహా మోసు కొచ్చి దుంపదెంచాడు. ఏనగు పట్టాభిరామరెడ్డి, ఇ. వి. చిన్నయ్యకూడా వుపన్యసించారు.

ఈ వర్ధంతి ఖర్చులకుగాను వసూలు చేసిన మొత్తంలో మిగిలింది రక్షణనిధికి యివ్వాలని నిశ్చయించారు.

సభకు పూర్వం అంబేద్కర్ నగర్‌లో ఒక చిన్న గ్రంథాలయం, రీడింగ్ రూములకు శ్రీ మునుస్వామి ప్రారంభోత్సవం జరిపారు.

### రోటరీ సభ

మన నెల్లూరు రోటరీ క్లబ్ రాష్ట్రంలో అంతటికీ బెస్ట్ అట; 12 తేది కోఆపరేటివ్ బ్యాంకు మిద్దెమీద జరిగిన రోటరీ సభలో రోటరీ గవర్నర్ శ్రీ యమ్. డి పటేల్ అన్నారామాట. ఆ రోజంతా రోటరీ కార్యక్రమాలు కిటకిటలాడాయి. ఉదయం రొటేరియన్ డాక్టరు కె. మోహనరావు తన దంత వైద్యశాలలో విద్యార్థులకు ఉచితంగా దంత పరీక్ష చేయడం ప్రారంభించారు. రొటేరియన్లు గవర్నరు సమేతంగా యీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తర్వాత రోటరీ దత్తగ్రామం కొత్తూరుకు వెళ్ళి స్కూలు రెండవగది నిర్మాణానికి గవర్నరు చేత పునాదిరాయి వేయించారు. కొత్తూరు క్లబ్ తరపున జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు.

రాత్రి 'విందుసభ'లో రక్షణనిధికి 500 రూపాయల విరాళం యిచ్చారు. చదువుల్లో ప్రథమంగావచ్చి, వస్తుమార్కులు తెచ్చుకున్న విద్యార్థులు చాలామందికి ధారాళంగా నూటపదహార్లు, రెండు నూటపదహార్లు యిచ్చారు. సైంట్‌జోసెఫ్ ఇంగ్లీషు మీడియంస్కూలుకుకూడా నగదు బహుమానం యిచ్చారు.

ఇంకో విశేషం- స్త్రీ జనంగళనుకూడా రోటరీక్లబ్‌లో ఒక విభాగంగా యేర్పాటు చేశారు; దాన్ని 'ఇన్నర్‌వీల్' అన్నారు. దానికి పటేల్ ప్రారంభోత్సవం జరిపారు. నెల్లూరు రోటరీని అభినందిస్తూ శ్రీ పటేల్ చాలా ఆహ్లాదకరంగా వుపన్యసించాడు.

గౌరవ రొటేరియన్ శ్రీ ఆర్. యల్. రెడ్డి రోటరీ స్వంతభవన నిర్మాణానికి పూనుకొంటే దానికయ్యే ఖర్చులో సగం తాను విరాళంగా యిస్తానని ప్రకటించారు. రొటేరియన్లలో ముప్పాతిక ముఖ్యేసం సిరిగల మారాజులు. వాళ్లు తలచుకుంటే రోటరీకి బ్రహ్మాండమైన భవనం క్షణాల్లో లేచిపోతుంది.

—

## రేబాలలో మంత్రి బసిరెడ్డి



బుచ్చిరెడ్డిపాలెం సమితిలోని రేబాలలో ప్రాథమికోన్నత పాఠశాల నూతన భవనానికి మీడియం ఇరిగేషన్ మంత్రి శ్రీ పి. బసిరెడ్డి 9 తేది ప్రవేశోత్సవం జరిపారు. ఫొటోలో ముందు: ఎడమవరస- మంత్రి బసిరెడ్డి, ఎం. ఎల్. ఎ. బెజవాడ పాపిరెడ్డి; కుడివరుస- జి. ప. చైర్మన్ గోపాలకృష్ణారెడ్డి, ఎం. ఎల్. సి. గునుపాటి రామచంద్రారెడ్డి, కోవూరు సమితిపతి కాటంరెడ్డి వెంకటరామరెడ్డి.

## యుద్ధ విరమణ

(మొదటిపేజీ తరువాయి)

అన్నాడు. బాంగ్లాదేశ్‌లోని తన సైనికులందరిని అస్త్రసన్యాసంచేసి లొంగిపొమ్మని ఆదేశించాడు. ఈ శరణాగత షరతుల పత్రం మీద బాంగ్లాదేశ్‌లోని పాక్‌సైన్యాల పక్షంగా నియాజీ, భారత-బాంగ్లాదేశ్ పక్షంగా భారత సైన్య తూర్పురంగ అధిపతి అరోరా సంతకాలు చేశారు. ఢాకా సెక్రటేరియట్ మీద బాంగ్లాదేశ్ పతాకం స్వాతంత్ర్య సమీరంలో సగర్వంగా నాట్యం చేసింది. లక్షలాది అమాయక బాంగ్లా ప్రజలు, వేలాది ముక్తివాహిని - భారత సైనిక వీరుల ప్రాణత్యాగాలతో బాంగ్లాదేశ్ కల నిజమైంది. ఈ శుభ తరుణంలో ఆ అమర వీరులకు శ్రద్ధాంజలి ఘటించడం ధర్మం. ఈ చరిత్రాత్మక సమయంలో బాంగ్లాపిత ముజిబుర్ రెహమాన్ క్షేమాన్ని, స్వదేశాగమనాన్ని కాంక్షించడం కర్తవ్యం.

బాంగ్లాదేశ్‌లో పాకిస్థాని సేనల లొంగుబాటు, భారత-ముక్తివాహిని అధిపత్యాన్ని 16 తేది సాయంత్రం 6-30 కు ప్రధాని ఇందిరాగాంధీ రేడియోలో విశదీకరించింది. అంతకు పదిహేను నిమిషాల ముందు ప్రధాని చరిత్రాత్మక ప్రకటన చేయబోతున్నదని ఆకాశవాణి ప్రకటించింది. ఆమె సందేశం కోసం కార్యక్రమాలన్నిటినీ రద్దు చేసి, సందర్భోచితమైన వాద్య సంగీతంతో శ్రోతలను ఎదురుచూపులో పెట్టింది. ఆ శుభ ఘడియ అసన్నమయింది; ఆ సంతోష వార్త వెలువడింది. పద్నాలుగు రోజులుగా ఆశానిరాశలు, ఆవేశానందాలు, వుత్సాహ వుద్రేకాలతో వూగిపోయిన ప్రజల మానసాలు స్థిమితపడ్డాయి; సంతృప్తిపడ్డాయి; అత్యుత్సాహంగా, అవ్యక్తంగా జై బాంగ్లా, జై భారత్ నినాదాలను ఘోషించాయి.

★ ★ ★

16 తేది రాత్రి తొమ్మిది గంటల వార్తా ప్రసారంలో ఇంకో గణనీయమైన వుదాత్తమైన, వుదారమైన వార్త వినిపించింది. శుక్రవారం (17 తేది) రాత్రి 8 గంటల నుంచి పశ్చిమరంగానకూడా తనంతతానుగా యుద్ధం విరమిస్తున్నట్లు ప్రధాని ప్రకటించింది. ఐక్యరాజ్యసమితికికూడా ఈవిషయం తెలియచేయాలని ఆదేశించినట్లు చెప్పింది. బాంగ్లా విజయానికి, ఈ విరమణ పూజ్యతను, మాన్యతను చేకూర్చింది. పాక్ దురాక్రమణ తమ ధ్యేయంకాదని, బాంగ్లా ప్రజలకు విముక్తి కల్గించి, కోటిమంది కాందిశీకులను వాపసుతీర్చుకోడమే తమ వుద్దేశమని ప్రధాని స్పష్టంగా చేసిన యుద్ధ విరమణ ద్వారా లోకానికి చాటింది; తనను దురాక్రమణదారని దూషించి, దురద్దేశాలు ఆపాదించిన నిక్సన్ మావో యిత్యాదుల నోరు మూయించింది.

పశ్చిమ రంగాన తనకు తానుగా యుద్ధాన్ని విరమించుకోవడమంటే భయంతో కాదు, బలహీనతతో కాదు; పశ్చిమరంగాన కార్గిల్ మొదలు కచ్‌వరకు భారతసేనలదే పైచేయిగావుంది. ఛాంబ్ వంటి ప్రదేశంలో పాకిస్థాన్ తీవ్రమైన వుధృతమైనముట్టడిని నిరోధించగలగడమే కాకుండ; తక్కినఅన్నిరంగాల్లో పాకిస్థాన్ భూభాగంలోకి లోతుగా చొచ్చుకొని పోగలిగారు; కీలకమైన అనేక ప్రదేశాలను పట్టుకోగలిగారు; పాక్ విమానాలను, టాంకులను, నావలను, అసంఖ్యాకంగా విధ్వంసం చేయగలిగారు; కరాచీ, లాహోర్, హైదరాబాదు నగరాలమీద త్రివర్ణపతాకం ఎగురవేయగలమనే ఆత్మవిశ్వాసాన్ని పొందగలిగారు. బాంగ్లా విముక్తి తర్వాత, తన సైనికశక్తినంతా ద్విగుణీకృతోత్సాహంతో పశ్చిమరంగాన కేంద్రీకరించగలిగిన అవకాశం భారతదేశానికి వుంది. అట్టి ఆధిక్యస్థితిలో స్వచ్ఛందంగా యుద్ధవిరమణను భారతదేశం ప్రకటించిందంటే, శాంతి సహజీవనంపట్ల దాని చిత్తశుద్ధికి సంకేతంగా మాత్రమే.

భారతదేశ చరిత్రలో ఒక సువర్ణాధ్యాయం ముగిసింది; ఇక నిక్సన్ నోరు మూయవచ్చు, ఆయన సెవన్త్ ఫ్లీట్ బాది తోకపీకవచ్చు!

★ ★ ★

తూర్పుబెంగాల్ భ్రమలు తొలగిపోయాయి కాబట్టి, కాశ్మీర్ కలలుకూడా దగ్గరకు రానివ్వకుండా, అసూయా ద్వేషాలను చెంతకు చేరనివ్వకుండా, మత మౌఢ్యం ప్రజలను ముడివేసిపెట్టలేదనే నగ్నసత్యాన్ని గుర్తించి, స్నేహ సుహృద్భావాల, శాంతి సహజీవనాలే భారత పాకిస్థానీల శ్రేయస్సౌభాగ్యాలకు శ్రీరామరక్ష అనే అనుభవ వివేకం ఇప్పుడైనా పాక్ పాలకులలో కలిగితే మంచిది. ఇండియా ప్రకటించిన యుద్ధ విరమణ స్నేహహస్తంగా భావించి, యాహ్యాఖాన్ గ్రహించినందుకోగలడని ఆశిస్తాం. చరిత్ర చెప్పే పాఠాలను నేర్చుకోలేని మూఢుడు, మూర్ఖుడు కారాదని ఆకాంక్షిస్తాం.

—


హరనాథపురంలో

ఇండ్లప్లాట్లు

నెల్లూరు హరనాథపురంలో ఇండ్ల ప్లాట్లకు పనికివచ్చు 3 ఎకరాల స్థలం అమ్మబడును. మొత్తంగాకాని, విడిగాకాని అమ్మబడును. ఈ పొలానికి మూడు వైపుల నడవ్వవున్నవి. వివరాలకు:-

ఎస్. మస్తాన్‌రెడ్డి,
(మద్రాసు బస్‌స్టాండు సమీపం)
నెల్లూరు ఫోన్: 466.

ముఖ్యప్రకటన

అలోపతి మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సభ్యులు సెంట్రల్ హెల్తుమినిష్టరుగారి పిలుపును పురస్కరించుకొని, ఎమర్జన్సీ మెడికల్ అసిస్టెంటులుగా వెళ్ళవలసినవారు వెంటనే తమ సంసిద్ధతను తెలుపుకోరుచున్నాము.

ఇట్లు,
డా॥ ఎస్. బాబురావు
Organising Secretary of
A. M. P.
A. P. State - Nellore.

బహిరంగ ప్రకటన

ఇందువల్ల యావన్మందికి తెలియచేయడమేమనగా: నా భర్తగారైన అన్నదాత సీతాపతిరావు రేబాల వారియొక్క స్థిరచరాస్తులయందు నాకు సర్వసంపూర్ణ హక్కులున్నవి. వారు వయోవృద్ధులై దేహారోగ్యములేక, క్రమముగా మతిస్థిమితము లేక తిరుగుచున్నారు. కొందరు దురుద్దేశ్యముతో సదరు అవకాశమును గమనించి అక్రమముగా అన్యాయముగ నాభర్తగారిని మోసముచేసి అబద్ధపు ఆస్తి హక్కులు, అప్పులు వగైరాలు సృష్టించుటకు ప్రయత్నించుచున్నట్లుగా వదంతిగా వున్నది. నా భర్తగారి ఆస్తిహక్కుపైన నాకు హక్కు వున్నది. వారి ఆస్తిపైన యిప్పటికి ఏలాటి బాకీలు అన్యాక్రాంత పరాధీనము వగైరాలు ఏమియునులేవు. కావున నా పరోక్షమున యెవరైన నా భర్తగారిచేత ఏలాటి లిఖితపూర్వకమైన చర్యలు జరిపించినచో అవి చెల్లనేరవు. అవి నాహక్కుకు భంగము కలిగించనేరవని ఈ ప్రకటనద్వారా యావన్మందికి తెలియజేయడమైనది.

— ఇట్లు —
అన్నదాత రామేశ్వరమ్మ,
రేబాల.

రాజమండ్రి సబ్ కోర్టులో
E. P. No. 159 of 1971
రాజమండ్రి Ist అడిషనల్ డి.ఎం.సి. ఫైలు
Sc. No. 497 of 1970

భమిడిపల్లి సూర్యనారాయణమూర్తి—వాది.
చిట్టిమాను వీరాస్వామి —ప్రతివాది.

తూర్పుగోదావరిజిల్లా, ఆలమూరు తాలూకా బడుగువానిలంక గ్రామం కాలువ జిరాయితీ మెట్ట రీ సర్వే నెం 37/6 పూరా యం 1-20 లకు లో దక్షిణపు యం 0-92½ లు భూమికి హద్దులు: [తూ] దూలం సూర్యనారాయణ భూమి [ప] కొత్తపల్లి రామారావు భూమి [ఉ] కొత్తపల్లి మంగయమ్మగారి భూమి [ద] అంబటి వేమిగ భూమి. సదరు హద్దుల మధ్య యం 0-92½ లు భూమిన్ని అందలి నానావిధ ఫలవృక్షములున్నూ పై కోర్టువారి యెదుట 8-2-72 న పగలు 11 గంటలు లగాయతు సాయంత్రం 5 గంటలువరకు వేలంవేయబడును. వివరములు వాది అడ్వకేటుగారి ఆఫీసులో తెలుసుకొనవచ్చును. యిస్తిహారు షరతులకు లోబడి వేలం కాబడును.

—మద్దూరి నాగభూషణరావు,
వాదితరపు అడ్వకేటు.

శుభవార్త

Bombay Races carried over amount
Rs. 24,89,620/-

గుర్రపుపందెముల టిక్కెట్లు కొనువారికి గొప్ప అవకాశము. మేము బొంబాయి రేసుల జాక్‌పాట్ టిక్కెట్లు కొనుటకు అవకాశము కలిగించినాము. వివరములకు మా ఆఫీసుకు దయచేయండి.

Manjira Enterprises, Hyderabad.
Agents: ANAND COMBINES,
16/31, Jonnalagaddavari St., NELLORE.
Phone No. 1119

## క్రిష్టమస్ పండుగకు

"బెన్ని" వారి

మరకతా; మారల్ బరో

సూటింగులు - సింఫోని;

ట్రయింప్ షర్టింగులు

ఇంకా ఎన్నో ఎన్నో సరిక్రొత్త

రకములు వచ్చియున్నవి.

అథరైజుడు డీలర్లు:

మాడరన్ స్టోర్సు

ట్రంకురోడ్డు - నెల్లూరు.


## బట్ట పోయినది

ముఖ్బాజాతి నల్లకొల్లు బట్ట

కొరకొమ్ములు మధ్యరకము బట్ట 3-12-71 రాత్రి మా దొడ్లో కట్టివేసియున్న బట్ట పలుపుతోగూడా పోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రసునకు తెలియ పరచవలెను. తగినైన బహుమానము ఇవ్వబడును.

ఉచ్చూరు క్రిష్ణారెడ్డి,
అల్లిపురం పోస్టు,
నెల్లూరుజిల్లా.

## నెల్లూరు సబ్ జడ్జిగారి కోర్టులో

E. P. 38 of 67 O. S. 59 of 66

గంగపట్నం వెంకటసుబ్బారెడ్డి —పిటీషనరు.

దువ్వూరు జయరామిరెడ్డి — రెస్పాండెంటు.

ఈ డిక్రీదారికిగాను రెస్పాండెంటు తాలూకు గూడూరు నరసింగరావుపేట లోని వార్డు నెం. 2, డోరు నెం. 258 ర్లగల [అ] నూర్ మహమ్మదు వగైరాల యిల్లు [ద] రావూరు రోడ్డు [ప] నూర్ మహమ్మదు వగైరాల స్థలం [ఉ] రెస్పాండెంటు తాలూకు కోర్టులో యేలంకాబడె ఖాళీస్థలం-యిందులోని 750 అంకణముల స్థలం యిందులోని 200 అంకణముల మిద్దెయిల్లున్ను 17-1-72 తేదిన పైకోర్టు వద్ద వేలం వేయబడును. డిక్రీదారు విలువ రూ. 50000, జాకీదారు విలువ యీ ఆయిటమున్ను యీ యింటికి ఉత్తరపు వైపున యుండే యీ కోర్టులో యేలంకాబడిన 1650 అంకణములతోసహా రూ. 200000 కమీషనరు విలువ సదరు 1650 అంకణములతోచేరి రూ. 100000.

—మేనకూరు ఆదిశేషారెడ్డి,
పిటీషనరు అడ్వకేటు

## విజయనగరం డి॥ము॥ కోర్టులో

O. S. No. 526 of 1970

బండవిల్లి కృష్ణమూర్తి —వాది.

వునుదుర్తి రఘురాం వగైరాలు —ప్రతివాదులు.

To (1) వునుదుర్తి రఘురాం s/o నరసింహారావుగారు అనేవార్కి:

వాదిపేర మీరున్ను మీభార్య అయిన 2-వ ప్రతివాదిన్ని 25-2-64 తేదిన వ్రాయింది యిచ్చిన ప్రోనోటు తాలూకు చెల్లులోగా నియ్యవున్న అసలు వృద్ధులు మీవల్ల వసూలునిమిత్తం వాది పైనెంబరు దావా మీపైన దాఖలుచేసియున్నందున అందుకు మీకుగల అక్షేపణలు 1971 వ సంవత్సరం డిశెంబరునెల 28 తేదీ పగలు 11 గంటలుకు పైకోర్టువారియెదుట మీరు స్వయముగాగాని వకీలుద్వారాగాని హాజరై మనవిచేసుకోవలెనని యిందుమూలముగా మీకు తెలియజేయడమైనది. లేనియెడల సదరుదావా మీ పరోక్షమందు విచారించి తీర్మానించుమరని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

—పి. వెంకటసుబ్బారావు,
పిటీషనర్ల అడ్వకేటు.

# శివారెడ్డి పద్యాలు

### శరణాగతి

చెవికి రానెరాదు, చెప్పి లాభంలేదు,
యింపితమ్ముగాదు హితవునీకు.
అవరబుద్ధిబుట్టె అవసానకాలమ్ము,
నుదుటవ్రాలు దుడువ నోపునెవడు?

ఇస్లాము మతము నీచే
అశ్లీలము బొందెనోయి యాహ్యాఖానా!
మస్లాని హిట్లరుగతి
కొస్లో ఏమైందొ నీవు కొంత తెలుసుకో.

నెత్తురుకూడని పీకల
కత్తుల కెఱజెయ్యలేని కారణమున ఆ
యత్తంబుయితి లడాయికి
మెత్తదనము కడకు పెద్ద మేకయ్యెగదా!

శేవగల్లమగలు, సింహ శార్దూలాలు
భారతీయ యుద్ధవీరులేడ
కుక్కపిల్లలంటి కక్కుర్తి నీదౌ వ
టాలమేడ ఖాను! అలమేడ?

చైనాను నమ్మకొని యు
ద్ధానికి దిగినావు, దివరదశయిది పాకి
స్థానానికి, నీదగు వత
నానికి, నిన్నుంది సర్వనాశనమగులే!

ఉత్తవున్నెమునకె యెత్తావుమాపైన
ధ్వజము, యుద్ధమునకు దారిదీసి
నావు, దిక్కులేనిదావు జావకపోవు
పూరవిముకవీవు పూరుకోవు!

చుట్టుముట్టెమాదు ఘట్టప్పసైన్యాలు
దుంపదెంచి నీదు కొంపగూల్చి
గంపకెత్తుతాయి గట్టెక్కెదికలేదు
పాకిస్థాను బూపిగారకపోదు.

వేనవేల ప్రజలు ప్రాణాలు హరియించి
కృంగదీసినీవు బంగళాను
రాపుమాపినావు పాపమ్ముబండింది
అనుభవించు ఖాన! ఆ ఫలితము.

ఇండియాను చీల్చి రెండుముక్కలుజేసి
పాపభీతిశెల్లి పందియిచ్చె
గాంధితాత దాన గర్వించిపొయ్యారు
కన్నుమిన్ను మీకు కానరాల!

అయూబునడిగి తెలుసుకొ
మాయీ సైన్యాల శౌర్యమహిమోన్నతి అ
య్యా! యెఱుగవీవు వట్టి అ
మాయకుడవు ఖాన! బుద్ధిమట్టమునీకు.

నెహ్రూనికి, వియ్యానికి,
కయ్యానికి కొంతసమత గావలె, సైగ్గా
పొయ్యాము యింతకాలము,
అయ్యిది నీకింతవేటకు అర్థంగాలా!

తిరగమాతకూడు తిని వండుకోలేక,
హంక్కద్రావి నీవు వూరుకోక,
కోరికోరి నీవు కొనితెచ్చుకున్నావు
కాలుదువ్వినావు కలహమునకు!

మాకు మీకు హస్తిమశకాంతరము, ఎంతో
లేద, యాహ్యాఖాన! తెలియరావు
యీ నిజానిజాలు యీ నగ్నసత్యాలు
కానివేళ, చెడ్డకాలమందు!

అయిపొయింది పగము, ఆశ ఏకోశాన
లేదు, జయము మీకురాదు, చైన
అదుకోదు షత్త అడియాస యిదిఖ్యాంతి
బూటకాలు పైకి నాటకాలు!

అప్తబ ధుగుండు ఆ నిక్సనై నీకు,
భానికోరు మావో కులదైవము,
యిండియా ప్రధాని యీమె శత్రువ నీకు?
ఎంత పిచ్చివాడవీవు ఖాన!

పత్రికలకు వ్రాసే ప్రకటించ యుద్ధము
రాకముందె బూదిగాకముందె
పాకిస్థాను నీవు పడుపాట్లు అగిదాట్లు,
మంది వినరు చెడ్డమనుషులెవరు!

మా ప్రధాని మనసు మధురాతిమధురమ్ము
వెన్నవూస నీవువెళ్లి ఆమె
శరణువేడు నిన్ను దరిచేర్చికాపాడు,
లేకపోతే బ్రతుకులేదుఖాన!

—

## లోకవృత్తం

(3 వ పేజీకొరవ)

ధాలా ముఖ్యం. లేకుంటే ప్రజా రాజ్యాలు కూపస్థమండూకాలై పోతవి.

• • •

రష్యా నేర్పిన అనేక అనుభవాలు, పాఠాలు మనకు బాగా వుపకరించినవి. అభిరుచు మంది చెడ్డలను తెలుసుకునే శక్తి ఆ రాజ్యాలకి కలిగింది.

అందువలన ఆ రాజ్యంతో మన స్పెషల్ బాంధవ్యంకూడా సమర్థనీయమే. రష్యా నడవడి దానిని బుజావు చేసింది.

యుగొస్లావియా, రమేనియా వప్పులో కాలు వేసినవి. బంగ్లాదేశ్ ఉద్యమ స్వరూపం ఆ రాజ్యాలకు అర్థమైనది; బాంగ్లా ప్రజల ఈప్సితం నెరవేరవలెనని ఆ రాజ్యాలు వక్కినవి.

కాని, టెక్నికల్‌గా (లాంఛన ప్రాయంగా), బాంగ్లాదేశ్ పక్షం వహిస్తే మరొక రాజ్యంలో జోక్యంచేసుకున్నట్లే ననే భావనకలిగి, భయపడి, ఆరాజ్యాలు సంకోచించినవి. సంశయాత్ములవలె ప్రవర్తించి నవి. రష్యా ప్రతిపాదనలో రాజకీయ పరిష్కారం, యుద్ధవిరమణ ఒకే పర్యాయం జరగవలెనని వున్నది. దానిని బలపరచడం, న్యాయావలెనే, యుగొస్లావియా, రుమేనియాల విధియైయుండెను. కనీసం చిలి (లాటిన్ అమెరికా) వలె మౌనంగా వుండగలసియుండెను.

కాని, కొత్తగా ఈ రాజ్యాలకు లభించిన చైనాస్నేహం ఈ రాజ్యాలను తప్పుదారి బట్టించినట్లున్నది. ఇప్పుడైనా మేల్కొని ఆ రాజ్యాలు పూర్ణంగా భారత-రష్యా ధోరణులను బలపరచడం ధర్మం.

• • •

ఇక చైనా సంగతి అర్థమే కావడం లేదు. అటు ఇస్రాయిల్, ఇటు తైవాన్ (రెండవచైనా) మనవైపు పలికినవి. అమెరికా - పాక్ బంధం అర్థమవుతున్నది. వాటితో మావో చైనా వెయ్యిమైళ్ళదూరాన వుండవలసినరాజ్యం. అటువంటిది, ప్రజాభీష్టం పొంగి పొరలి వెల్లువైపోయిన ఉద్యమాన్ని ఖండిస్తూ దానిపై క్రూరంగా, ఘోరంగా, పైశాచికంగా, నిర్దాక్షిణ్యంగా దండప్రయోగంచేసిన శక్తినీ, దానికి అండగావుండే సామ్రాజ్యవాదినీ మావోచైనా బలపరచింది. ఇతర రంగాలలో వియత్నాంలో- పశ్చిమాసియాలో (అరబ్బీ-ఇస్రాయిలీ రంగాన) అమెరికా దుర్నీతిని చైనా ఖండిస్తూనే వున్నది.

సరిగా ఆలోచించుకొని రాకపోతే నిగ్సన్ చైనా యాత్ర నిష్ప్రయోజనం కావచ్చునకూడా చైనా నాయకులంటు న్నారు.

అటువంటి అమెరికా ప్రభావంవలన పాక్ కిరాతకులవైపుకు చైనా మొగ్గిందా? ఊహకందడంలేదు. యుద్ధంలో యీసారి ఎట్లయినా నడ్డి విరిగిపోయే కిరాతకులను బలపరచి తన కిష్టవచరిత్రను రూపుమాపించుకోవడం చైనా కేమిలాభం?

రష్యాతో దానూది పోరున్నదిగనుక రష్యా స్పెషల్‌గా బలపరచే భారతావనికి ఎదురుగా పాక్ కిరాతకాన్ని సమర్థించడమె చైనాకు న్యాయమవుతుందా? మార్క్సిస్టులు-లెనినిస్టులు అయిన చైనా పార్టీ వారు తమ నాయకుల ఈవింత నడవడిని సహిస్తారా? అంతా చిత్రంగావుంది.

• • •

ఏది ఎట్లయినా యాహ్యా బుద్ధి విపరీతమైనందున, దేశవిభజనవలన కలిగిన బాధ తీరిపోయింది. పక్కలోబల్లెం శుత్తు నియలైపోయింది. కాశ్మీరంతా మనదే. ముందుముందు సింధ్, పాఖ్తూనిస్తాన్, బెలూచిస్తాన్, పశ్చిమ పంజాబ్ ప్రజలు కలిసి వస్తామంటే, లోహియా స్వప్నం నిజమవుతుంది. భారత పాక్ సమాఖ్య ఏర్పడుతుంది-భారత్-బాంగ్లాదేశ్- పశ్చిమపాక్ సమాఖ్య రూపంలో!

— —

## ఇందుకూరుపేట

(5 వ పేజీకొరవ)

స్థానిక కాంగ్రెస్‌వాది శ్రీ వముజాల వెంకటసుబ్బయ్య - ఒక్కో పేరు ప్రకటిస్తుంటే, ఒక్కొకరొచ్చి మంత్రికి మాలలు వేశారు. ఊళ్ళో ఎన్ని వీధులున్నాయో, ఎన్ని సందులు గొందులున్నాయో, అన్నిటి తరఫున అన్నిమాలలు పడ్డాయి. ఆ మాలల గుట్టతో మంత్రిగారిముఖం మరుగైపోగా, ఫోటోగ్రాఫర్ సౌకర్యార్థం వాటిని తొలగించడం జరిగింది! ఈ అత్యవసర పరిస్థితిలో ఈ అడంబరాలేమిటి, ఈ దండగ మారి పనులేమిటి అని మంత్రిగారు మాట సామెతకైనా నాలుకమీదనుండైనా అంటారేమోనని అనుకున్న ఈ విలేఖరికి ఆశాభంగమే కలిగింది. ఇంకా వేస్తున్నారేమోనని అయిపోయిన తర్వాతకూడా చూర్పో దానికే మరచిపోయిన మంత్రి, అడంబరాలు వద్దంటాడనుకోవడం వెర్రేకదా!

సభకు అధ్యక్షత వహించిన శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి-గునుపాటి రామచంద్రారెడ్డిగారు అర్థనదశనుదాటి, దాదార్య పథంలో అడుగుపెట్టాడని; తనతల్లి పేరుతో హైస్కూలుకు దాతయై మాతృరుణం తీర్చుకున్నాడనిఅంటూ, ఆయన్ని హృదయపూర్వకంగా అభినందించారు. ఆర్. ఎల్. రెడ్డిగారు- కన్నరణానికి ఈ దానం సరిపొయిందని, పెంచి పెద్దచేసిన ఋణాన్ని ఇంకా ఎక్కువదానాలుచేసి తీర్చుకోవాలని రామచంద్రారెడ్డిని కోరారు. ప్రత్యేక అహ్వానితులుగావచ్చి, పూలమాలలతో సన్మానింపబడిన పద్మశ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి, జనార్దనరెడ్డిగారలు తమ 14 దేశాల 70 రోజుల 56000 మైళ్ల ప్రపంచ పర్యటన విశేషాలను ముక్తసరిగా వివరించారు. ఇందుకూరుపేట రూరల్ బ్యాంకును, బాలుర హైస్కూలును సమర్థవంతంగా ఆదర్శంగా నిర్వహిస్తున్న శ్రీ వై. వి. రెడ్డిగారు వుపన్యసిస్తూ, ఇందుకూరుపేటఖ్యాతిని వివరించారు. నిర్మాణ దక్షతలో అసమానుడైన నేదురుమల్లి బాలకృష్ణారెడ్డిగారిని డాక్టరేటుతో సన్మానించాలని వెలిబుచ్చారు. అనుమూరు సుబ్బానాయుడుగారి భవనంలో ధనరాసులను చూడగలిగినభాగ్యంతనకుకలిగిందన్నారు. అఖరుగా వుపన్యసించవలసిన మంత్రిగారు సమయానికి ప్రక్కకు పోయివుండగా, 'స్టాప్ గ్యాప్' ఏర్పాటుగా ఎం. ఎల్. ఎ. శ్రీ మాధవరావుగారిని నియోగించాడు-సభాధ్యక్షుడు. ఆయన రెండు నిమిషాలు మాట్లాడాడు.

మంత్రిగారు చాలసేపు మాట్లాడారు కాని, పూర్తిఅయిన తర్వాత ఆయన ఏమి మాట్లాడాడో నెమరు వేసుకుంటే, వ్రాయడానికి ఈ విలేఖరికి ఏమీ మిగలలేదు! సంపదలు శాశ్వతంకాదన్న ఆర్. ఎల్. రెడ్డిగారిమాటను ప్రస్తావించి; తాను ఆ వేదాంతంతో ఏకీభవించనని, శిష్టవాత్మకమైన మార్పుకు అది భిన్నమని; ఇటువంటి భవనాలు ప్రజకు అంకితంకావడం సోషలిస్టు సిద్ధాంతంలో తొలిసూత్రమని ప్రవచించారు. అఖరుగా భగవంతరావుగారు దేశరక్షణనిధికి కోటి రూపాయలైనా ఇవ్వాలని నెల్లూరుజిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇందుకూరుపేట ప్రాంతం పాడిపంటలతో తులతూగుతున్నదని అంతకుముందు మాట్లాడిన వారనగా; అట్లయితే జిల్లా అంతా కలసి కోటిరూపాయలు ఇవ్వవచ్చునని ఆర్థికమంత్రిగారు లెక్క వేసినట్లున్నారు. చివరన భవనదాత శ్రీ రామచంద్రారెడ్డిని మంత్రిగారు పూలమాలతో సత్కరించారు; మేగోరెకూడా అక్కడున్న ఇంకో మాల తీసుకొని జిల్లాపరిషత్తు తరఫున సన్మానించారు. సర్‌పంచ్ శ్రీ కొన్నల గడ్డ మురహరిరావు సభకు మంగళం పాడాడు.

మేగోరె అన్నట్టు ఇంతవరకు అర్జనరంగంలో వుండిన శ్రీ రామచంద్రారెడ్డి దానధర్మాల దారిలో పడ్డారు. ఇందుకూరుపేట గరల్స్ హైస్కూలు వారి మొదటి దానం. ఇందుకూరుపేట అస్పత్రికూడంలో వారి రెండవదానం ప్రభుత్వానుమతికోసం నిరీక్షిస్తున్నది. అర్జనలో అజేయులని పేరు పొందినట్లే, దానపరతలో కూడా గునుపాటి సోదరులు అద్వితీయులనిపించుకోవాలి! ఈ చిన్న సంస్థతో ఆ పెద్దభవనం చిన్నబోకుండా, సంస్థను కూడా పెద్ద చేయాలి! —హా. వి.

— —

# పంచాంగం

### పుష్యమాసము

71 డిశంబరు 18 తేది మొదలు 72 జనవరి 16 తేది వరకు పుష్యమాసము.

### వృష్ట్యర్ఘ్యరిష్టం

ఇందు శుక్లమున మేఘచలనం, కృష్ణమున ఖండవృష్టి. చలి, మంచు, ధరలు నిలకడ; దేశభయాందోళన.

### మౌఢ్యనివృత్తి

71 డిశంబరు 24 తేది తూర్పు దిశ గురోదయం, గురుమూఢమి పోవును.

### శూన్యమాసం

71 డిశంబరు 18 తేది మొదలు 72 జనవరి 14 తేది వరకు ధనుఃపుష్యము శూన్యమాసం.

### డిశంబరు తిథులు

| | | | |
|---|---|---|---|
| 18 శని | పుష్య శుద్ధ పాడ్యమి | రా 12-37 గం వ. | |
| 19 ఆది | విదియ | రా 12-51 | ,, |
| 20 సోమ | తదియ | రా 12-35 | ,, |
| 21 మంగళ | చవితి | రా 11-46 | ,, |
| 22 బుధ | పంచమి | రా 10-30 | ,, |
| 23 గురు | షష్ఠి | రా 8-48 | ,, |
| 24 శుక్ర | సప్తమి | రా 6-47 | ,, |

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

— —

## నంద్యాల ప్రి॥ డి॥ ము॥ కోర్టులో

O. S. 351 of 70 E.P. 138 of 71

కమలపురి సుబ్బరాయుడు, నంద్యాల —వాది (డి. హో.)

దండె మహానంది వగైరా, పుసులూరు, నంద్యాల తా॥ —ప్రతివాదులు (జె.డి.లు)

ఈ నెంబరు డిక్రీకి కర్నూలుకింద ప్రతివాదులు తాలూకు షెడ్యూలు స్థిరాస్తిని 29-12-71 తేదిన ఉ. 11 గంటకు పైకోర్టు వారియెదుట బహిరంగా వేలంవేయబడును. కొనదలచిన సవాలుదార్లు సదరు వాయిదా దినం హాజరై సవాలుచేసికొనవలయును.

షెడ్యూలు: నంద్యాల తా॥ పుసులూరు గ్రామం పొలంలోని ప్రతివాదుల తాలూకు స్థిరాస్తి 1. సర్వేనెం. 123 పైకి యి1-89కు శిస్తు రూ. 1-90 లు గల్గుబేను 2. సర్వే నెం.244 పైకి యి1-00 కమ్మరివాడ్లచేను.

షరా: 1-వ ఐటంకుమాత్రం 14-6-66 తేదిన బొమ్మలగడ్డ రామసుబ్బయ్య పేర 1-వ ప్రతివాది దండె మహానంది వ్రాయించిన రూ. 2000 లకు నెల 1-కి 100 కి 0-8-0 ప్రకారం వడ్డీతోయుండె అయికం బాకీకి లోబర్చి యీలము.

—శ్రీ శెట్టి ఓబులపతి, అడ్వకేటు.

# చిత్ర జగత్

కొలను బ్రహ్మానందరావు

## అందంకోసం పందెం— జానపదమైనా సాఫీగావుంది!

చాలాకాలంగా ఎదురుచూస్తున్న చిత్రం విడుదలైంది. ఎప్పుడూ పాఠకులు అడుగుతూనే వున్నారు 'అందంకోసం పందెం' ఏమైందని! సమాధానాలు యివ్వటానికి కూడా నాకు విసుగేసేది!

కాని నిర్మాత వై. వి. కృష్ణయ్యమాత్రం విసుగు, నిరాశ చెందకుండా, పట్టుదలగా వ్యవహరించి, చిత్రాన్ని విడుదలచేశారు.

మొన్నీ మధ్య పత్రికలవారికి చూపించారుకూడా. పదేళ్ళకిందటికథ. ఆరోజుల్లో జానపదచిత్రాలు ఉధృతంగా వున్నాయి. ఇప్పుడు క్రైంచిత్రాలజోరు ఎక్కువగావుంది. అయితే ఈ జోరులోంచి ప్రేక్షకులకు కొంత రిలీఫ్‌గా వుండొచ్చు 'అందంకోసం పందెం'. చిత్రంలో సంగీతం చాలా బాగుంది. కథ సాఫీగా నడుస్తుంది. జానపద చిత్రమని అనవసరంగా కత్తియుద్ధాలు, గుర్రాలపరుగులు లేకుండా కథానుగుణంగా సంఘటనలను చొప్పించారు.

నాకు వస్తున్న వార్తల్నిబట్టి ప్రజలు చిత్రాన్ని బాగానే ఆదరిస్తున్నారని తెలుస్తోంది. నిజంగానే— ఈ చిత్రం విజయవంతమయితే, దర్శకుడు అమంచర్ల శేషగిరిరావు జాతకమేకాక, యింకా నిలిచిపోయిన 'అదృష్టదేవత', ఏదో 'రాముడు' చిత్రంకూడా బయటపడి, కాంతారావు మళ్ళీ నిలబడగల్గుతాడు.

పరిశ్రమ పదికాలాలపాటు పచ్చగా వుండాలంటే ఇలాంటి మార్పు రావటమే మందిది!

### "దత్తపుత్రుడు" మారాడు!

తమ్మారెడ్డి కృష్ణమూర్తి, తన కుమారుడు లెనిన్‌బాబు దర్శకత్వాన, హైదరాబాద్‌లో నాగేశ్వరరావు, వాణిశ్రీలతో నిర్మిస్తున్న చిత్రానికి 'దత్తపుత్రుడు' అని పేరుపెట్టారు. కాని యిప్పుడు కథలో మార్పువచ్చిందని, ఆ పేరు అతకలేదని పేరుమారుస్తున్నారు.

రైతు రామన్నగా నాగేశ్వరరావు, అతని చెల్లెలుగా వెన్నిరాడైనిర్మల, తల్లిగా శాంతకుమారి నటించిన ఒక సెట్‌లో పని జరిగింది.

నాగేశ్వరరావు రైతుగా నటించిన చిత్రం బాగా డబ్బుచేసుకుంటుంది. పైగా యిది కలర్‌లో నిర్మించబడుతోంది.

'మక్కళ్ పెట్ర మహారాసి' అనే తమిళ చిత్రం దీనికి ఆధారం. శివాజిగణేశన్, భానుమతి, ఎం. ఎన్. రాజం, నంబియార్లు ధరించినపాత్రల్ని నాగేశ్వరరావు, వాణిశ్రీ, వెన్నిరాడైనిర్మల, నాగభూషణం ధరిస్తున్నారు. సంగీతం టి. చలపతిరావు.

### క్రైం చిత్రాల జోరు!

'మోసగాళ్ళకు మోసగాడు' చిత్రం ఎంత వసూలుచేసిందో ఏమోగాని, పరిశ్రమలో మాత్రం పెద్ద సంచలనాన్ని కలిగించింది. ఇప్పడలాంటిచిత్రాలు చాలా నిర్మాణంలో వున్నాయి. 'మావూరి మొనగాళ్ళు' అదేరకం. వై. వి. రావు కలర్‌లో నిర్మిస్తున్న 'మొనగాడొస్తున్నాడు జాగ్రత్త' కూడా అదేరకం! ఇప్పుడు కృష్ణ- శోభన్ నారాయణ జాయింట్‌గా నిర్మిస్తున్న చిత్రమూ అదేబాపతే!

—కొరవ 10వ పేజీలో

# కవితారావం

## తీక్షణ చేతన

పి. బి. మోనా

'మానవతా మారణహోమం!
రారండాై! రాక్షసులారా!
నరమేధం మారణవేదం
లక్ష్యం రుధిరం, హింసాసూత్రం,
రారండాై! రాండి! రాండి!
యాహ్యాఖాన అహ్వానానికి,
బంగ్లాభూమికి బరంర రాండి!'
కవితానది కన్నులరక్తం,
యేమమ్మా! యేడుస్తున్నావ్?
పైశాచం బాధించిందా?
పైశాచిక మనిపించిందా?
అంతేనమ్మా కవితామాతా,
నేవిన్నది అంతేనమ్మా!
యాహ్యాఖాన కహకహారావం
బంగ్లాదేశపు బాధలనాదం
ఆకాశంలో అగ్నిమేఘములు
నేటికి నెత్తిన నిప్పులవర్షం
అయినాపోయినా అంతిమవిజయం
వారిదె! వారిదె! వారిదె! వారిదే!
ఎవరిది? ఎవరిది? ఎవరిది? ఎవరిది?
ముక్తివాహిని జిందాబాద్!
ముక్తిఫౌజు జిందాబాద్!

ఈదినాన బంగ్లాదేశంలో......
నగ్నోద్విగ్న నరరూపరాక్షసీయం
నృత్యన్మృత్యు ప్రళయేద్వానాటకీయం
ముజీబ్‌కు ఉరికొయ్యకు దూరంఎంత?
ప్రశ్నార్థక ప్రపంచభంగిమ!
కురుస్తున్న చీకటిచూడు
వృత్యువడా అకలిచూడు
రాబందుల విందులుచూడు
నిశాచర పిశాచుల నెత్తురుటబ్లిన్
బి. రా. న. హైరానాభంగిమ!

దద్దరిల్లు భూగోళానికి
యుద్ధోన్మాదపు అబార్షన్
పిల్లల అల్లాడేనోటికి,
పీనుగచన్నుల పాలపీకలు
హృదిలోరక్తం, నదిలోరక్తం,
కుటిలోరక్తం, కటిలోరక్తం
గదిలోశవాలు, నదిలోశవాలు
కదిలేశవాలు, మెదిలేశవాలు,
శవాలపైన సవారిజేసే,
సమష్టిహింసా సాక్షాత్కారం!
పైశాచిక పలుకగియాతన!
స్వతంత్రించే బంగ్లాచేతన!
అంతేనమ్మా అనర్ఘకవితా!
విన్నానమ్మా అపరిమితా!
దావ్వాలకులకుల శబ్దములేర్చి,
శతఘ్ని గర్జా ప్రతిధ్వనుల్కూర్చి
ప్రేవుల్పోవుల రీతినిచేర్చి
కంకాళాలంకారముతీర్చి
ఆత్మార్పణ కౌశల్యమునేర్చి
ప్రేతాత్మల ప్రీత్యర్థంబై
కావలానే కవితనవ్రాస్తే
ప్రతికాయం గేయంపలుకదా;
ప్రతికాయం కావ్యంమలచదా!

అవమించిన దానవామవాస్యలు,
గుండెల్ పగిలిన కొత్తకోడలు,
కడుపుచీలిన కాందిశీకులు
వికట భీషణోగ్ర కరాళదంష్ట్రల
వ్రేలాడే పసిపిల్లల గుండెలు
గర్భంపగిలిన గావుకేకలు!
హత్యల్, లూటీల్, దోపిడి రాపిడి,
బుల్లెట్, బాయ్‌నెట్, టాంక్, టార్పిడో..
ఏమైతేనేం, ఏదైతేనేం,
ప్రతిబిక్కటి చావుకు ప్రతీతి...
యేచేస్తుంది మునల్మిపపంచం,
గమ్మున మొసలికన్నీరుకారుస్తూంది...
యేంచెయుతుంది పిరికిసమాజం
లంబెయేద్పుతో లాలిస్తుంది...

పరికిస్తే ధనవంతుల మంకుతనం
ఉపమిస్తే మొగుడెరుగే బంకుతనం
సాటిమానవులు చస్తూవుంటే...
సమాధికట్టి పూలేస్తుంది...
అయితేమటుకు అభిరువరకు
కరుణామయు అరుణోదయముకు,
స్వతంత్రబంగ్లాదేశంకొరకు
ప్రతిపావన కవిహృదయం
ప్రతిమానవ మృదుహృదయం
వేయికళ్ళతో వేచుంటుంది...!
రేయింబవళ్ళు రోదిస్తుంది...!

* * *

## ప్రజావాహిని కదలింది!

జి. ఆర్. వేపకొమ్మ

కరము కరము కలపండి!
కదనభూమికి కదలండి!!
భవితవ్యం కోరుకున్న
కర్తవ్యం తెలుసుకున్న
ప్రజావాహిని కదిలింది,
ప్రచండ వేగంతో తరలింది!

దారుణ మారణ హోమానికి,
దానవమానవ సంగ్రామానికి,
స్వేచ్ఛాస్వాతంత్ర్య విధ్వంసానికి,
స్వైరాజనిత మతోన్మాదానికి
ఎదురుదెబ్బతీయాలని
కరము కరము కలపండి!
కదనభూమికి కదలండి!!

బాంగ్లాదేశంలో
చెలరేగిన యుద్ధజ్వాలల్లో
హతమారిన, అణగారిన
అనేకానేక మానవకోటి
చిందించిన రుధిరస్రవంతుల్లో
ఉద్భవించిందొక మహోద్యమం!
చెలరేగిందొక మహావిప్లవం!!

అంతరంగ సమస్యలంటూ
నియంతృత్వపాలన సాగించే,
అంతర్జాతీయ సమస్యలంటూ
జాతినానా నాటికే యత్నించే,
అమానుష ప్రజాసీకాన్ని
అమానుషంగా హింసించే
నీతిలేని నియంతృత్వ
రాజకీయ ప్రహసనానికి
చరమగీతం పాడాలని-

—కొరవ 10వ పేజీలో

# ప్రశ్నోత్తరావళి

ప్రశ్నోత్తరావళి: పాఠకుల ప్రశ్నలను ఈ క్రింది అడ్రసుకు పంపాలి.
కొలను బ్రహ్మానందరావు, 7 నాగేశ్వరరావు రోడ్డు,
టి. నగర్, మద్రాస్-17.

**విస్సా — నెల్లూరు**

ప్ర: బాపు "సంపూర్ణరామాయణం" చిత్రానికి 'భలే శ్రీరామచంద్రుడు' అని పేరు పెట్టారా?

జ: అని యెవరో జోక్‌చేసివుంటారు. దీనికి బాపు కార్టూన్‌వేస్తే మరీ బావుంటుంది.

**జహూర్ అహ్మద్ — కావలి**

ప్ర: సినిమాల్లో చెక్కు వుండితీరాలంటుంది నటి రాజశ్రీ. ఏమిటి కథ?

జ: లేకపోతే ఆమెకు అవకాశాలు వచ్చేట్లు లేవు-అదీకథ.

**విస్సా — నెల్లూరు**

ప్ర: 'భార్యాబిడ్డలు' కథ చదువుతూంటే, 15 ఏళ్ళక్రితం వచ్చిన 'బ్రతుకుతెరువు' గుర్తుకొస్తూంది. ఒకసారి విజయవంతమైన సాంఘిక చిత్రాన్నే పేరుమార్చి తీస్తే ప్రేక్షకులు కనుక్కోలేరనుకొన్నారా?

జ: 'బ్రతుకుతెరువు'నే హిందీలో 'జీనేకి రాహ్' పేరుతో తీశారు. ఆ హిందీ చిత్రం ఆధారంగా యిప్పుడు 'భార్యాబిడ్డలు' తయారైంది. కాబట్టి బ్రతుకుతెరువు-భార్యాబిడ్డలు.

**కళ్యాణ్ — చెన్నూరు**

ప్ర: మీలాంటి సినీజర్నలిస్టులు అక్కినేని నటనలో లోటుపాట్లను నిశితంగా విమర్శిస్తుండడంవల్ల, ఆయన నటనలో కొత్తదనం కనిపిస్తూంది. రామారావు చిత్రాలనుకూడా అట్లానే విమర్శిస్తే, ఆయన నటనలోనూ నూతనత్వం వస్తుంది కదా?

జ: విమర్శను సవ్యంగా తీర్ణం చేసికొనే వారిని గురించి వ్రాస్తేనే ప్రయోజనం.

**సాదు కృష్ణప్రసాద్ — కుల్లూరు**

ప్ర: సత్యచిత్రవారు 'తాసిల్దారుగారి అమ్మాయి' తర్వాత 'కలెక్టరుగారబ్బాయి' తీస్తారా?

జ: పేరుతెలిని కథ సిద్ధమైంది. ఈనెల్లో షూటింగు ప్రారంభంకావొచ్చు.

**ఆంజనేయులు — లింగసముద్రం**

ప్ర: 'చెల్లెలికాపురం'లో శోభన్‌బాబు నల్లనివాడుగదా; మధ్యలో అప్పుడప్పుడూ తెల్లగా కనిపింపచేయడం లోపంకదా?

జ: అక్షరాలా.

**టి. సురేంద్ర — గూడూరు**

ప్ర: 'శ్రీకృష్ణ సత్య' సంగీతదర్శకుడు టి. వి. రాజా, పెండ్యాలా?

జ: పెండ్యాల.

**ఏ. ప్రకాశ్‌నాయుడు — బొంబాయి**

ప్ర: సినీనటుల అభిమానులు వారికి యిష్టంలేని నటుల లోపాలనుగూర్చి అడిగితే మీరు చల్లగా తప్పించేస్తున్నారేం?

జ: సాధారణంగా తప్పించుకోను. కాని కేవలం అభిమానంతోనే ప్రశ్నలడిగితే సమాధానమివ్వటం అనవసరం. అభిమాన సంఘాలకోసం, తమ అభిమాన నటుల్ని పొగడుతూ, యితరులను తెగడుతూ వచ్చే ప్రశ్నలకు సమాధానం యివ్వటంలేదు. అదీగాక కేవలం అభిమాన సంఘాల పురోభివృద్ధికై వచ్చే ప్రశ్నల్ని నేనుచూడను. ఎందుకంటే- వాటికి దోహదంచేసే ఏపనికీ నా సహాయం వుండదు.

**వై. కోటీశ్వరరావు — కావలి**

ప్ర: కామెడీకింగ్ రాజబాబు మొదటిచిత్రం, చిరునామా తెలియజేస్తారా?

జ: 'సమాజం'. మురళీకృష్ణవీధి, మహాలింగపురం, మద్రాసు 34.

**కమల్ శ్రీ — కావలి**

ప్ర: పావడతో ముద్దుగా కనిపించే రోజారమణిని 'రామాలయం'లో చీరకట్టి బుట్టబొమ్మగా తయారుచేశారు. పైగా చంద్రమోహన్‌తో జోడు కలవలేదు.

జ: రోజారమణి బుట్టబొమ్మలాలేదు నా దృష్టికి. ఆ అమ్మాయికి అగెయిన్ యిచ్చినందుకు దర్శకుణ్ణి అభినందించిన వారిలో నేనొకణ్ణి. చంద్రమోహన్‌తో రోజారమణి బాగుంది-పద్మనిజన్నా!

**ఖాదర్ హుస్సేన్ — కావలి**

ప్ర: 'పవిత్ర హృదయాలు'లో ప్రపంచ ప్రఖ్యాత సంగీత విద్వాంసుడైన రామారావును పాడమంటే యెంకిపాట పాడుతూ, చిందులు తొక్కుతాడు. విద్వాంసులు యిలాచేస్తారా?

జ: ఆ చిత్రం దెబ్బతినటానికి ఆ పాత్రపోషణే కారణం!

**ప్రసూనకుమార్ — నెల్లూరు**

ప్ర: పూనా ఫిలిమ్ యిన్స్టిట్యూట్ అడ్రసు తెలుపుతారా? అలాంటిది యింకెక్కడైనా వున్నాయా?

జ: ఫిలిమ్ యిన్స్టిట్యూట్, పూనా. మద్రాసులోకూడా ఫిలిమ్ యిన్స్టిట్యూటు వుంది: అడయారు, మద్రాసు20 అడ్రసు.

**డి. శ్రీనివాసులురెడ్డి — మైపాడు**

ప్ర: 'అదృష్టజాతకుడు' నిర్మించిన హేమాంబరధరరావు తర్వాతి చిత్రంలో రామారావును గాక, కృష్ణను తీసికొన్నారెందువల్ల?

జ: కొద్ది పెట్టుబడితో కొద్దిలాభాలు పొందాలని!

**వి. విజయకుమార్ — పురిణి**

ప్ర: రేలంగి, గిరిజ సినీ రంగంనుండి విరమించుకొన్నారా?

జ: గిరిజ పెళ్ళిచేసుకొని రిటైరైంది. రేలంగి ఆరోగ్యం సరిగాలేదు.

**జిలానిబాషా — రాపూరు**

ప్ర: నటుడు కాంతారావు యికపై సినిమాల్లో నటించనన్నాడని విన్నాను. నిజమేనా?

జ: శుద్ధఅబద్ధం. స్వంతంగా క్రైంచిత్రం తీస్తూ, నటిస్తున్నాడుకూడా.

**ఆర్. పెంచలరెడ్డి — కంద్రిగ**

ప్ర: ఘంటసాల తన విదేశ పర్యటన అనం

—కొరవ 10వ పేజీలో

## విలన్‌గా సి. హెచ్. నారాయణరావు

అలనాటి అందాల హీరో సి. హెచ్. నారాయణరావు ఈమధ్య అప్పుడప్పుడు చిత్రాల్లో కనిపిస్తున్నారు. చాలాకాలానికి తొలిసారిగా హేమంబరధరరావు పరిచయంచేశారు. తర్వాత 'భాగ్యవంతుడు' 'ఒకే కుటుంబం' చిత్రాల్లోకూడా నటించారు.

ఇప్పుడు భానుమూవీస్ వారి 'కన్నతల్లి'లో కొత్త తరహా విలన్ పాత్రలో కనిపించబోతున్నారు. ఈచిత్రం షూటింగ్ పూర్తి అయింది. హిందీలో ప్రాణ్‌లా తెలుగులో నారాయణరావుకూడా చక్కగా నటించగలడు. 'స్వర్ణసీమ'లో ఆయన పాత్ర యీనాటికీ కళ్ళకు కట్టినట్లు ఉంది!

పద్మశ్రీ వారి 'భలే మోసగాడు' చిత్రంలోకూడా నారాయణరావు ఒక పాత్రను ధరిస్తున్నారు.

నారాయణరావు మళ్ళీ పుంజుకుని, వెలుగు వెలగాలని ఆశిద్దాం.

## భారతి మహిళామండలి

రిజిష్టర్ నెం. 79.
నెల్లూరు-3

### నోటీసు

పైమండలివారు, మూలపేట, పొదలకూరురోడ్డునందుగల తమ కార్యాలయములో కట్టు సెంటరు నడుపుచున్నారు. మా కార్యాలయము పేరుతో నెల్లూరులో రెండు కట్టు సెంటర్లునూ, కార్యకలాపములనూ, చందాలు వసూలును జరుపుచున్నట్లు తెలియుచున్నది. వెంటనే మా సంస్థ పేరుతో ఏలాంటి కార్యకలాపములు చేయకూడదని ఇందుమూలకముగా తెలియపర్చడమైనది. ఈ నోటీసు తిరస్కరించి వ్యవహరించినవారిపై సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకొనబడును.

ఎ. రాజేశ్వరి, ఎ. లలిత బి.యస్‌సి,
సెక్రటరి. 11-12-71 ప్రెసిడెంటు.

## ఆపటెద్దు—వేలం

నెల్లూరు తాలూకా, సౌటూర్ బిట్ I గ్రామపంచాయితీ, ఒంగోలుజాతి ఆపటెద్దు 30-12-71 తేది ఉ. 9 గంటలకు బహిరంగముగా వేలం వేయబడును. పాటదారులు పాటకుముందు రూ. 150 లు డిపాజిట్టుకట్టి పాడుకొనవలయును. పాటదారుడు పాట తెగినవెంటనే డబ్బు చెల్లించి ఆ పటెద్దును తోలుకొనిపోవలయును. మిగతా వివరములకు పంచాయతీ ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును. రేటు గిట్టుబాటుగాలేనిచో పాట కాన్సిల్ చేయుటకు సర్పంచ్‌గార్కి అధికారము వున్నది.

ఇట్లు,
అల్లూరు గోవిందరెడ్డి
సర్పంచ్.

### కావలి సబ్ జడ్జి కోర్టులో

E. A. 391 of 71 Sc. 97 of 59

(1) పీసా వెంకటశెట్టి (Died) వార్సులు (2) పీసా వెంకటేశ్వర్లు (3) పీసా వెంకటనర్సయ్య (4) పీసా విశాలాక్షమ్మ
—పిటీషనర్లు.

(1) పీసా పిచ్చయ్య (2) పీసా వెంకటసుబ్బయ్య సాకిన్ పెదచెర్లోపల్లి, కనిగిరి తాలూకా. —రెస్పాండెంట్లు.

యీ నెంబరులో చనిపోయిన 1-వాడికి పిటిషనర్లను వార్సులుగా చేర్చవని పిటిషన్ దాఖలుచేసినందుకు, 2వ రెస్పాండెంటుకు నోటీసునిమిత్తం 12-1-72 తేదికి వాయిదా వేయబడియున్నది. 2వ రెస్పాండెంటుకు ఆక్షేపణలున్నయెడల వాయిదా రోజున కోర్టుకు హాజరై తెల్పుకోవలెను.

—చిమట రామారావు.
పిటిషనర్ల అడ్వొకేటు.

### నెల్లూరు సబ్ కోర్టులో

E. P. 102 of 70 Sc. 91 of 69

ఆత్మకూరు శేషయ్య —వాది.

1. దాసరి చినవెంకమ్మ వగయిరాలు
—ప్రతివాదులు.

షెడ్యూలు దాఖలా ఆస్తి పైకోర్టువారి యెదుట 27-12-1971 తేది యాలము వేయబడును.

షెడ్యూలు: నెల్లూరు రి. డి. యిలాకా ఆత్మకూరు సబ్. రి. లో చేరిన ఖండాపురం గ్రామములో రేటు దాసరి యానాదయ్య తాలూకు ప్రతివాదుల స్వాధీన అనుభవంలోయుండు నె 17 రు పట్టా నె 221-2 రు సర్వే యు 8-23 ట్లుకో యు 0.35 ట్లు 0-141 హె. మెట్ట మాగాణి యిందులోని 48 గజనిమ్మచెట్లునహా. వాది క్రయం రూ. 1000 లు, అమినా క్రయం రూ. 2000 లు.

—యస్. వి. శర్మ, వాది అడ్వకేటు.

## సాహిత్యసభ

(4 వ పేజీ కొరవ)

కళల్లోనూ యీ మార్పు వచ్చింది. సంగీతంలో విషయవస్తువు ప్రాధాన్యతలేకున్నా రసానందాన్ని యిస్తున్నప్పుడు యితర కళల్లోన్నూ అలా యెందుకుండకూడదు అనే వాదం ప్రబలింది.

కవిత ఒకప్పుడు వినేది; తర్వాత పాడేది; ఇప్పుడు ఆలోచింపచేసేదయింది. వచనకవిత వచ్చింది; అందులో వస్తువు చాలా క్లిష్టమైంది. ప్రాచీనత్వాన్ని, నవీనత్వాన్ని కలిపి వచనకవితగా రూపొందింది; కవిత్వంలో సామగస్యమవసరం. కవిత్వం అర్థంచేసికోడానికి రసమయ రూపం (Aesthetic surface), విషయ వస్తువు (Theme), భావం అవసరం. దీపం యితరవస్తువులనుచూపుతూ, తనను తాను చూపించుకున్నట్లే కవిత్వంకూడా!

కవితావిషయాల్లో రాజకీయాలు చొప్పించకూడదని శాసించలేము; రాజకీయాలే చొప్పింటాలి అనీ అనలేము. ఒకప్పుడు కవిత్వంలో భక్తి, తర్వాత దేశభక్తి ప్రతిబింబించాయి. అంటే పరిసర ప్రభావాలు కవిత్వంమీద పడ్డాయన్నమాట. నేటి సాంఘికజీవితంలో రాజకీయాలు అత్యంత ప్రధానంగా వున్నాయి. అందువల్ల అవి సాహిత్యంలో ప్రతిబింబిస్తాయి; కానీ అదే ఆదర్శమనుకోకూడదు. సాహిత్యం బహుముఖమైంది; అందులో రాజకీయాలు ఒక ముఖం అవుతాయిగాని, బాహ్యజగత్తు ఒక్కటే నిజమైందికాదు.

1789 ఫ్రెంచివిప్లవం మానవజీవితానికి సంబంధించి అనేకరంగాల్లో మార్పును తెచ్చింది. దేనికీలొంగకుండా, కట్టుబడకుండా వుండడం అనేది వచ్చి, సాంఘిక ఆర్థిక రాజకీయ సాంస్కృతిక రంగాల్లో విప్లవంతెచ్చి, నేడు అనేకమైన నూతన రీతుల్లో గోచరిస్తూంది. నేటి కళాసృష్టి అంతా మానవుని మానసిక ప్రవృత్తికి ప్రతిబింబం. వాస్తవంలో జీవిస్తూ, ఆదర్శం వైపు పయనించడం వుత్తమమార్గం మన జీవితాలకు స్థిరమైన, అచంచలమైన బ్యాక్ గ్రౌండ్ వుండాలి. కదిలేపట్టాలమీద రైలు నడవలేదుకదా! సాహిత్యం సంఘాన్ని ప్రతిబింబించే అద్దంమాత్రమేకాదు; వెలుగు నిచ్చే దీపంకావాలి. ఇది చైతన్యయుగం; విశ్వమంతా చైతన్యమే; జడంకూడా చైతన్యమేనని భౌతికశాస్త్రం నిరూపించింది. నిర్జీవమూ, నిస్తేజమైన సాహిత్యం మానవజీవితానికి పతనం కలిగిస్తుంది. పార్టీలనుబట్టి సాహితీవిమర్శలుచేయకుండా విలువలనుబట్టి విమర్శించడం మనం అలవరచుకోవాలి''— అన్నారు.

తర్వాత పెద్దిభొట్ల సుబ్బరామయ్య సమకాలీన కథా సాహిత్యంగూర్చి సుదీర్ఘోపన్యాసం చేశారు. ''నేడు సాహిత్య సృష్టి లాభసాటి పరిశ్రమగా చలామణి అవుతూంది. టన్నులకొద్ది. లారీలకొద్ది సాహిత్యం వుత్పత్తి అవుతూంది. సీరియల్స్‌లో క్రొత్త ప్రపంచం సృష్టింపబడుతూంది. అందులో అంతా వెలుతురు, నక్షత్రాలు, అందమైన అబ్బాయిలు, అమ్మాయిలే! రచయితలు సదసద్వివేచన తోటి రచనలుచేస్తే పాఠకుల అభిరుచులు పెరుగుతాయి. మన రచయిత లిప్పుడు పనికిమాలిన సినిమాలకు పనికివచ్చే కథలు వ్రాయడంలో వున్నారు; వ్యక్తిగతమైన ట్రాజెడీస్ వ్రాస్తున్నారు. ఉత్తమ సాహిత్యం చదవగానే మన మనస్సు స్పందించాలి. పాత్రలో Cross Section of Life కనిపించాలి. ప్రపంచంయొక్క దిగుల్చు, సమస్యలు, కన్నీళ్లు కథావస్తువులు కావాలి. పాత్రల వెనుక సంఘం కనిపించాలి. ఉత్తమ రచన ఆలోచింప చేసేదిగా వుండాలి. ప్రేరేపణ కల్గించలేనిదిగా వ్యర్థ రచన. సామాన్యుని కష్టసుఖాలను, ఒడిదుడుకులను, కల్లోలాలను రచయిత నిశితంగా పరిశీలించి, కథావస్తువులుగా స్వీకరించాలి. ఇప్పుడు అర్జెంటు రచయితలు పుట్టుకొస్తున్నారు. చదవడం కొందరికి వ్యసనమైనట్లే, రాయడం కొందరికి వ్యసనమైంది. రచయితైనవాడు ప్రపంచాన్ని చూడ్డానికి ఎక్కువ కాలం వినియోగించి, దాన్ని రిపోర్టు చేయడానికి తక్కువ వ్యవధి తీసికోవాలి. సామాన్యుని జీవితం చాలా సారవంతమైన కథావస్తువు.

సమస్యలకు పరిష్కారం చూపాలా వద్దా అని ఒక ప్రశ్న వినవస్తూంటుంది. రచయిత సంఘాన్ని చూస్తాడు; సామాన్య మానవుని జీవితాన్ని అర్థం చేసికొంటాడు. దానిపట్ల పాఠకుల్లో సానుభూతి కలిగే విధంగా వ్రాస్తాడు. సానుభూతి కలిగితే చాలు, పరిష్కారమేమిటో పాఠకుడే నిర్ణయించుకొంటాడు.

ఇతిహాసాలు ఇకరావు సామాన్యుని జీవితమే ఇతిహాసం. రచయితలు తమ చుట్టూ జీవితాలను అవగాహనం చేసికొని, నిగ్రహంలో వ్రాయడం అవసరం. Integrity in a writer is like virginity in a woman, once lost can not be recovered' అన్నారు.

ఈ రోజుల్లో పలాయన వాదం రాజ్యం చేస్తూంది. అందువల్లనే మీడియోకర్ టాలెంటు బ్రతుకగలుగుతూంది. వాస్తవ జీవితాన్ని మరచిపోయి, కలలను వూహించుకోవాలనే తత్త్వం ప్రబలం కావడానికి మన నవలా సాహిత్యం, సినిమాలు దోహదం కలిగిస్తున్నాయి.'' అన్నారు సుబ్బరామయ్య. ఆయన రచన ఎంత లోతుకు వెణుకుల్లేకుండా సాగుతుందో, వుపన్యాసం కూడా నల్లేరు నడకలాగా సాఫీగా నింపాదిగా నడచి, ఆయన కథల్లాగానే వుంది అనిపింప చేసింది. శవసాహిత్యం, రైల్వే సాహిత్యం, సెక్స్ సాహిత్యాలను నిశితంగా విమర్శించి, రచయితలకు నిర్మాణాత్మంగా సూచనలిచ్చారు. నేటి నవలావళు సీరియల్స్‌లోని ఘట్టాలను అసక్తికరంగా వర్ణిస్తూ విమర్శించారు; అవి దిగమతి చేస్తున్న పలాయన వాదాన్ని దుయ్యబట్టారు. అలాగే విప్లవంకూడా వున్నట్టుండి వూడిపడదని, రచయిత విప్లవానికి పునాదులు వేసేవాడు కావాలేగాని, ప్రచారకుడు కారాదన్నారు.

సభానంతరం ధారా రామనాథశాస్త్రి నాట్యావధానం చేస్తాడని ప్రకటించారు గాని ఆయన యెగనామం పెట్టాడు. పోతే పోనీండి - మంచి సాహిత్యోపన్యాసాలు రెండు విన్నాం అనే తృప్తినిచ్చిందీ చైతన్య సాహితి. ఇంకో విశేషం-యీ సభలో పూలమాలల ప్రహసనం లేకపోవడం! అయితే 'ప్రార్థన కచేరీ' మాత్రం ఎందుకు వదలిపెట్టలేకపోయారో?

'చైతన్యసాహితి' నెల్లూర్లో మంచి-అంటే ప్రయోజనకరమైన - సాహిత్య సంస్థగా వెలగంద గలదని ఆశిద్దాం! —మా. వి.

## కవితారావం

(4 వ పేజీకొరవ)

ఖ్యాతిగలిగిన బాంగ్లాదేశంలో
ప్రజాస్వామ్య వ్యవస్థను
పునఃప్రతిష్ఠించాలని—
కరము కరము కలపండి!
కదనభూమికి కదలండి!!

యాహ్యాసుర సంహారానికి
దేశరక్షణ మహత్కార్యానికి
ఉత్తేజితులై లేవండి
ఉగ్రనరసింహులై వురకండి
విజయశంఖం పూరించండి
జైత్రయాత్ర సాగించండి
విశ్వశాంతినే వాంఛించండి!
కరము కరము కలపండి!
కదనభూమికి కదలండి!!

★ ★ ★

## ఇదే మన ఇజం

### శ్రీనివాస చక్రవర్తి

వియత్తలంలో ఘంటానాదం
విరామమెఱుగక మ్రోగించండి
ధర్రితినిండా చరిత్ర మనదై
చిరస్థాయిగా నిలవండి!

పరాయిమూకల దలాయింపులకు
భయపడబోమిక మనం, జనం
కర్కశమూకల నణచేసేందుకు
కలపాలిక మనభుజం, భుజం.

హరోంహరాయని హరోంహరాయని
కిరాయిమూకల దునుమండీ;
శాంతీ, సఖ్యం, సమతాదిన్యాం
మనదే మనదని చాటండి!

నిరంకుశత్వపు నియంతలందర
నిర్ధూమధామం చేయండీ;
విరుత్తలంబు విప్లవమందగ
విప్లవజ్యోతి వెలిగించండి!

ఒకటేమాట, ఒకటేబాట
ఒకటేపార్టీ మనదేమనదే!
మనపైకొచ్చే మూర్ఖపునజాల
వసికసి గావించెయ్యండి!

రక్కసిమూకల కర్కశచేష్టలు
సహించబోమిక నిజం, నిజం
స్వయంశక్తితో నిలబడిపోరే
సిద్ధాంతమె మన ఇజం, ఇజం!

## వ్యవసాయక్షేత్రం

(4 వ పేజీకొరవ)

వేసవిలో పశుగ్రాసానికి జొన్నను, అలసందలనూ, తదితర పంటలన్నిటికి ముందుగా పచ్చియాకు ఎరువు పంటనూ అతడు పండిస్తాడు. ఇంచుమించు 50 ఎకరాలమేర కళ్యాణ్-227, సోనాలిక-1593, ఎస్-227, ట్రిపుల్‌డ్వార్ఫ్ వంటి గోధుమరకాలు రబీలో పెరుగుతుంటాయి. ఈ విధంగా అతడు ఏడాదికి అదేమతం నుండి రెండుమూడుపంటలను పండిస్తాడు.

పొలం మట్టిని పరీక్షించిన నిపుణులు చెప్పినమేరకు హరిప్రకాష్ నత్రజని, భాస్వరము, పొటాష్‌లనిచ్చే రసాయనిక ఎరువులను, పచ్చియాకు ఎరువులను, పశువుల పెంటనూ వేస్తాడు.

అతడిపొలంలో, 5. హెచ్. పి. ఎలక్ట్రిక్ మోటార్ సాయంతోనడిచే గొట్టపుబావులు అయిదున్నాయి. ''నన్ను 'గంగామాత' కటాక్షించింది. నా పొలంలోని పైరులన్నిటికి ఏడాదిపొడుగునా వలసిననీరంతా ఈ గొట్టపు బావులనుండి లభిస్తూంది''— అంటాడతడు.

హరిప్రకాష్‌కు 7 ఎకరాల పండ్లతోటవుంది. దానిలో ద్రాక్షతీగలు, మామిడి, లీచీ, ప్లమ్, మాల్టా, బత్తాయి, జామ, నిమ్మ, కమలా, ఉసిరిక, మొదలయిన పండ్ల చెట్లున్నాయి. ఏడాది పొడుగునా కమ్మకమ్మటి ఫలాలు లభిస్తుంటాయి.

ఇంత సమర్థవంతంగా, లాభదాయకంగా, నిర్వహించబడే ఈ క్షేత్రం చుట్టుప్రక్కల గ్రామాల రైతులందరికీ యాత్రాస్థలం కావడంలో ఆశ్చర్యం ఏమున్నది?

—(ఎఫ్. ఐ. యు.)

## టొమేటో

(4 వ పేజీకొరవ)

దీనికి 34 కి. గ్రా॥ నత్రజని, 45 కి గ్రా॥ భాస్వరామ్లము, 22 కి. గ్రా॥ పొటాష్ నిచ్చే ఎరువులు ఉపయోగించబడినాయి. నత్రజని యూరియా రూపములో ఉపయోగించబడింది. దీనిని రెండు సమాన భాగములుగాచేసి ఒక భాగమును ఊడ్పినారును ఊడ్చుటకు ముందు, రెండవ భాగమును నారును ఊడ్చిన 30 రోజుల తరువాత వేశారు. నారును ఊడ్చుటకు ఒకరోజు ముందు, ఉపయోగించవలసిన సూపర్ ఫాస్ఫేటును, మ్యూరియేట్ ఆఫ్ పొటాష్‌ను నేలలో బాగా కలియునట్లు చేశారు. ఈ పద్ధతి ద్వారా పైన పేర్కొనినట్లు ఎక్కువ పంట పండింప గలిగారు.

## చిత్రజగత్

(9 వ పేజీకొరవ)

ఇక యిలాంటిచిత్రాల వసూలు సైపిక్చర్లు ఇకపైనకూడా వుంటాయి. ఇవన్నీ ఒకదానివెంట ఒకటి వచ్చేవే! జానపద చిత్రాలు మూమ్మరంగావచ్చి విసుగెత్తించినట్లు, ఈ క్రైం చిత్రాలుకూడా విసుగెత్తించక తప్పదు.

అయినా అందరూ తీస్తున్నారుగాని, ఒకటిద్దరో, డిస్ట్రిబ్యూటర్ల సహకారంతో నిలబడ్డారుగాని, మిగతావారెవరూ సంపాదించినట్టు కనిపించదు.

సాంఘిక చిత్రాల పరిస్థితి మాత్రం స్థిరంగా వుంటుంది. కలెక్షన్లూ బాగుంటున్నాయి. పాతచిత్రాలు సెకండ్‌రన్‌లో కూడా బాగా వసూలు చేస్తున్నాయి. కాని ఈ క్రైం చిత్రాలు రెండోసారి ప్రదర్శింపబడినట్లుగా తెలీదు. పదిమందీ కుటుంబసమేతంగా చూడగలిగే చిత్రాలకే ఏనాటికైనా ప్రజలహృదయాల్లో స్థానం వుంటుంది. ఇది చరిత్ర చెప్తున్నపాఠం. రాబోయే నిర్మాతలు ఇది గ్రహించటం మంచిది.

## ప్రశ్నోత్తరావళి

(9 వ పేజీకొరవ)

తరం మొట్టమొదట నెల్లూరులో సమావేశంపెట్టి, విదేశీయ సంగీతాన్నిగూర్చి చెప్తానని డబ్బు తీసుకపోయాడు ఇంత వరకూ అంతులేదేమండి?

జ: ఆయన్నే అడగండి - ఆ వ్యక్తైనా వాగ్దానం గుర్తుకొస్తుందేమో!

**సుబ్బరామయ్య చింతలపాళెం**

ప్ర: జానపద హీరో కాంతారావు లాగానే క్రయిమ్ హీరో భవిష్యత్తుకూడా......?

జ: ఓడలు బళ్ళు, బళ్ళు ఓడలు కావడం సహజమే!

**దామోదరం సూళ్లూరుపేట**

ప్ర: 'జయసింహ'లో నటించిన వహీదా, ప్రఖ్యాత హిందీతార వహీదా ఒక్కరేనా?

జ: ఒక్కరే!

**ఆర్. పెంచలయ్య నెల్లూరు**

ప్ర: 'తాసిల్దారుగారి అమ్మాయి'కి బదులు 'కండక్టరు కొడుకు కలెక్టర వుతాడా'! అంటే బాగా ఆకర్షించి వుండేదేమో?

జ: అదేదో ఓల్. ఐ. సి వారి ప్రకటన అనుకుంటారేమో మరి!

**బి. సుబ్బుసింగ్ పించిమ్‌పేట**

ప్ర: కొద్ది రోజుల్లో శోభన్‌బాబు నాగేశ్వరరావును మించుతాడని కొందరంటారు; నేనలా అనుకోను. మీరేమంటారు?

జ: శోభన్‌బాబు నాగేశ్వరరావు అంతస్థుకు క్రమేణా రాగలడని యిటీవలి చిత్రాలు తెలియ జేశాయి; అంతమాత్రాన నాగేశ్వరరావును శోభన్‌బాబు యేమీ చేయలేరు.

**పసిరికలు-**
**-కామెర్లు**
**భయపడపనిలేదు**
డాక్టర్ సి. రామయ్యంగార్
రంగనాయకులపేట — నెల్లూరు.

# పఠాన్‌కోటయుద్ధదృశ్యాలు

(5 వ పేజీతరువాత)

నెల్లూరుకు మూడు నాలుగు కుటుంబాలు వచ్చాయి. తమ భర్తలను యుద్ధరంగంలో వదలి, పిల్లలతో కట్టుబట్టలతో వాళ్లు రైలెక్కవలసి వచ్చింది.

8 తేది జనతాలో ఒక తల్లీ బిడ్డ దిగారు. అంతే అమ్మగారింటికి వచ్చారన్న మాట. అదే రైల్లో మైపాడుకు చెందిన మరొక కుటుంబంకూడా దిగింది. తర్వాత జి. టి. లోకూడా కొందరు దిగారు. రైల్లో వీళ్ళకు ప్రత్యేకంగా కంపార్టుమెంట్సు కేటాయించారు; ఒక సోల్జరును తోడిచ్చి పంపారు. దారిపొడుగునా వాళ్ల సౌకర్యాలన్నీ జాగ్రత్తగా చూస్తూ వచ్చింది మన ప్రభుత్వం.

అలా నెల్లూరులో దిగిన ఆ తల్లీబిడ్డలను యీ విలేఖరి కలుసుకొన్నాడు. యుద్ధరంగంలో ఆమె రెండు రోజుల ప్రత్యక్షానుభవాలను గురించి సేకరించాడు. ఆమె చెప్పిన కథనం ఇది—

"ఆరోజు 3 తేది. సాయంకాలం 5-45 అయింది. దీపాల్లేవు. రెండు మూడు నెలలుగా మేము లైట్లు వేసుకోవడంలేదు. గుడ్డి దీపాల్తోనే కాలక్షేపం చేస్తున్నాము. నేను వంటింట్లో వంటచేసుకొంటున్నాను. మా చంటివాడు నాప్రక్కనే కూచొని ఆడుకొంటున్నాడు. ఇంతలో పెద్దశబ్దం; చెవులు తూట్లు పోయేటంతశబ్దం! ప్రక్కనే బాంబు పడిందా అన్నంత శబ్దం! గుండెలదిరిపోయాయి. అనుకోకుండా ఆకాశంలోకి చూదాను. బాటు పేలినప్పుడు రాలిపడే వెలుగులాగా ఎర్రటి దీపం, వేగంగా పోయింది. మా చుట్టుప్రక్కల వాళ్ళంతా చూదారు! బాంబు వేశారని అందరం అనుకున్నాము. మావారప్పుడు యింట్లోలేరు. కాసేపు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని గడిపాం. మా ప్రక్కయింటి అద్దాలకిటికీ ఆబాంబు శబ్దానికి బిరిగిపడిపోయింది. ఇంతలో సైరన్ మ్రోగింది. వెంటనే రెండవ బాంబు ప్రేలింది. అప్పుడు గంట ఆరయివుంటుంది. ఇక బాంబింగు యెక్కువౌతుందని మేమందరం మాయిళ్ళ యెదురుగావున్న మోరీల్లోకి వెళ్ళిపోయాం. ఆమోరీలు రెండుమూడు వారాలక్రితం త్రవ్వి పెట్టారు. ఒక్కోదాంట్లో నలుగురైదుగురు వుండవచ్చు—యిరుకుగా కూచొని. తల పైకి ఎత్తడానికి వీల్లేదు. ఉత్త నేలమీదనే కూచబడాలి. కాళ్ళుచాపి పడుకోవీల్లేదు. బయటికి తొంగి చూడకూడదు. చీకటి. వీధిలైట్లుకూడాలేవు. అలానే రాత్రంతా ఆ మోరీల్లో వుండిపోయాం. మా అబ్బాయికి పాలు పట్టించే అవకాశంకూడా లేకపోయింది. సమయానికి చేతులో బిస్కెట్లపాకెట్టు వుండింది. వాడారాత్రి ఆ బిస్కెట్లతోనే గడిపేశాడు. రాత్రంతా నిద్రలేదు. గుండెల్లో చెప్పలేనంతభయం. ఎక్కడ యేమి జరుగుతుందో తెలియదు. మేము వున్నది పూరికి చివర. మా మోరీలో నలుగురం యిరుక్కున్నాం. రాత్రంతా బాంబింగు జరుగుతూనేవుంది. ఒక్కొకబాంబు పడ్డప్పుడు మా గుండెలాగిపోయేది! భయంకరమైన శబ్దం, భరించలేనంతటి దుర్వాసన. చెవుల్లో ముక్కుల్లో దూది పెట్టుకొన్నాం. ఊపిరాడదు. అయినా విధిలేదు.

"తెల్లవారింది. మెల్లిగా ఒక్కొక్కరం యిళ్ళకు వచ్చాము. ఎంతసేపు—క్షణం. మళ్ళీ మోరీల్లోకి దూరాము. అప్పుడప్పుడూ మన సోల్జర్సువచ్చి ధైర్యం చెప్పేవాళ్ళు. వాళ్ళను చూస్తూనే మాకు ప్రాణాలు లేచి వచ్చేవి. వాళ్ళెంతో వుత్సాహంగా కనిపించేవారు. 'ఏమీభయపడనవసరంలేదు. శత్రువును తరిమి తరిమి కొడ్తాం. ముందుగా ప్రకటించకుండా బాంబింగ్ మొదలెట్టారు పాక్ కిరాతకులు. అయినా వాళ్ళ పాపం పండింది. మా చేతుల్లో వాళ్లకు మూడింది.' అని మూడు ముక్కల్లో యెంతో ధైర్యాన్ని యిచ్చి వెళ్ళేవాళ్ళు. అంత చీకటిలోనూ ఒక ఆశారేఖ; అంత దిగుల్లోనూ సంతోషం!

"జననష్టం అంతగ లేదని, శత్రువును మన సైనికులు ధైర్యంతో యెదుర్కొని శృంగభంగం చేస్తున్నారని తెలిసినప్పుడు అదేదో మావ్యక్తిగతమైన విజయంగా భావించేవాళ్ళం.

"రోజంతా అలానే గడపాము. భోజనం లేదు సరికదా; పచ్చిమంచినీళ్ళుకూడా త్రాగేందుకు అవకాశంలేదు. ఎదురుగానే ఇల్లు పెట్టుకొని ఈ గోతుల్లో గడపవలసి వచ్చిందే అని ఒకవైపు బాధ. 4 తేది రాత్రికూడా మోరీలే గతయ్యాయి.

"5తేది ఉదయమే మావారు వచ్చారు. అంతా క్షేమంగానే వున్నారని, భయపడవల్సిందేమీ లేదని అన్నారు. పాక్ సైన్యానికి తగిన బుద్ధి చెప్పడంలో మన సైనికులు దృఢదీక్షతో ముందుకు పోతున్నారని, విజయం మనదేనని యెంతో ధైర్యంగా చెప్పారు. ఆనందం పట్టలేకపోయాను.

"క్షణాల్లో ప్రయాణం కమ్మన్నారు. అన్నికుటుంబాలూ బయల్దేరుతున్నాయి. వ్యవధిలేదు. కట్టుగుడ్డల్తో బయల్దేరవలసి వచ్చింది. మా బాబును తీసికొని యిల్లు వదలి వచ్చేస్తుంటే పుట్టెడు దుఃఖం ముంచుక వచ్చేసింది. ఆయన యెంతో ధైర్యంగా వీడ్కోలిచ్చారు.

"అందరం రైలెక్కి ఢిల్లీ చేరాం. మాతో ఒక ఆఫీసరు వచ్చాడు మాకేమికావాల్సినా క్షణంలో అందించాడు. ఎంతో ఆదరంతో చూశారు అందరూ అన్నిచోట్లా! నేను జనతాలో ప్రయాణించాను. నాతో ఆంధ్రప్రాంతానికి చెందిన నాలగు కుటుంబాలు వారు వచ్చారు. అందరం సురక్షితంగా చేరాము."

ఇదీ ఆమెనుంచి అతికష్టంమీద సేకరించగల్గిన కథ. ఆమెపేరు, వివరాలు యివ్వడం సముచితంకాదు. అందుకామె యిష్టపడలేదుకూడా. రెండు రోజులు మృత్యుగహ్వరంలో వుండి, నరకయాతన ననుభవించిన ఆమె యింకా పూర్తిగా ఆ షాక్ నుంచి కోలుకోలేదు. ఆ జ్ఞాపకాలకే ఆమె అదరిపడిపోతుంది.

———

## కృష్ణస్వామి

(5 వ పేజీతరువాత)

చేతాడుగనుక ఎడారిలాంటి ప్రదేశాన్ని ఉద్యానవనంగామార్చగలిగాడు. ఎప్పుడూ కాలేజీగూర్చిన ఆలోచనలే; దాని అభివృద్ధికి సంబంధించిన పథకాలే!

శ్రమ ఆయనదైవం. పారతీసికొని నేల త్రవ్వడానికీ, గోడలకు సున్నం పూయడానికి, స్టేజిపై తెరలు బిగించడానికి ఆయన వెనుకాడేవారుకాదు. తానే స్వయంగా అన్నిపనులూ చేసిచూపేవారు. 1955 లో అనంతపురం కాలేజిహాస్టలు డెప్యూటీవార్డన్‌గా వున్నప్పుడు విద్యార్థులను వుత్సాహపరచి, వారితో తానూకలిసి, శ్రమదానంతో ఒక చక్కని ఓపెన్ ఏర్ థియేటర్ కట్టించాడు. కందుకూరు కాలేజిని 100 ఎకరాల మైదానంలో నిర్మించాలన్న కల ఫలించకమునుపే ఆయన వెళ్ళిపోయాడు.

పాటిమనిషిని అర్థంచేసికోవడం, సానుభూతి చూపడం, వీలైనంత సహాయం చేయడం కృష్ణస్వామినుంచే నేర్చుకోవాలి. విద్యార్థులనుగాని, అధ్యాపకులనుగాని, యేమీ పరిచయంలేనివారినిగాని, పెద్దవారుగాని చిన్నవారుగాని— ఆయన ఒకేవిధమైన ఆదరంతో పలుకరించేవాడు. అది కేవలం 'ఫార్మాలిటీస్' కాదు; నిజమైన ప్రేమ ఆయన హృదయమంతా నిండివుండేది. పాటిమనుషులను ప్రేమించడం, ఆదరించడం ఆయన హృదయంలోంచి వచ్చే భావం.

కందుకూరు కాలేజికి ట్రాన్స్ఫర్ వస్తే, అది పనిష్మెంట్ ఆర్డరుగా భావించేవారట లెక్చరర్లు. ఎక్కడో మారుమూల వుందని, తగిన సౌకర్యాలులేవని భయపడేవారట. కాని అక్కడికివచ్చి, కృష్ణస్వామి సాన్నిధ్యంలో కొంతకాలం పడవగానే 'పనిష్మెంట్'అన్న భావంపోయి, మహాభాగ్యంగా భావించేవారట. కృష్ణస్వామి ఆకర్షణీయమైన వ్యక్తిత్వమే యీ మార్పుకు కారణంగా తెలుసుకొనేవారు. చాలా నిరాడంబరంగా జీవించే ఆ వ్యక్తిలోని ఒక తీక్షణమైనశక్తికి అధ్యాపకులు, విద్యార్థులు—అందరూ ఆకర్షితులయేవారు. నిజాయితీ ఆయనలో దీపంలాగా వెలిగేది. అధికారాన్ని చెలాయించి, తన ఔన్నత్యాన్ని నిలుపుకోవాలని ఆయనెప్పుడూ అనుకొనేవాడుకాదు. అన్ని కాలేజీల్లాగానే కందుకూరు కాలేజిలోకూడా విద్యార్థుల సమ్మెలు తక్కువగా యేమీలేవు. అటువంటి సందర్భాల్లో కృష్ణస్వామి విద్యార్థులతో వ్యవహరించే విధానం అందరి అభినందనలకు పాత్రమయ్యేది. ఎటువంటి పరిస్థితిలోనూ నిగ్రహంకోల్పోక, విద్యార్థులను సరిదిద్దేందుకే ఆయన ప్రయత్నించేవారు; అట్లాంటి ప్రయత్నాల్లో ఆయన యెప్పుడూ విఫలంకాలేదు.

కృష్ణస్వామి బహుగ్రంథపఠనాసక్తులు. సాహిత్యదర్పులు, సమావేశాలంటే ఆయనకెంతో యిష్టం. ఎకనమిక్స్ మూలసూత్రాలను ఆయన తమిళంలో వ్రాశాడు. ఆ గ్రంథానికి మద్రాసు యూనివర్సిటీ బహుమతి, తమిళ అకాడమీ అవార్డు లభించాయి.

అయితే కృష్ణస్వామి జ్ఞానతృష్ణ అర్థికశాస్త్ర అధ్యయనానికి, బోధనకు మాత్రమే పరిమితంకాలేదు; భిన్నకళావిజ్ఞానశాస్త్రాల పరిచయంకోసం ప్రయత్నించేవారు. విజ్ఞానం ఆయన ఊపిరి.

అట్లాంటివ్యక్తి మళ్ళీరాడు. సముద్రస్నానానికి మిత్రులతో, బంధువులతోవెళ్ళిన కృష్ణస్వామి తిరిగి సజీవంగా రాలేకపోయారు. కందుకూరు అంతా దుఃఖసముద్రమే అయింది. స్వల్పకాలంలోనే కృష్ణస్వామి కందుకూరీయుల హృదయాల్లో యెంత ప్రగాఢమైన ముద్రవేసికొన్నాడో ఆ 'అంతిమయాత్ర' నిరూపించింది. ఎక్కడో నార్త్ ఆర్కాట్ జిల్లాలో పుట్టి, తిరుపతిలో పెరిగిన కృష్ణస్వామి కందుకూరుతో తాదాత్మ్యం చెందినాడు; కందుకూరీయులకు ఆప్తుడయ్యాడు. అందుకు కారణం ఆయన మానవతాదృక్పథం, కార్యదీక్ష, నిజాయితీ. కృష్ణస్వామిలాంటి విశిష్టవ్యక్తులు, కార్యసాధకులు మన కాలేజీలకు అధిపత్యంవహిస్తే అవి నిజంగా గురుకులాలు అవుతాయి.

———

### అనంతపురం డి॥ము॥ కోర్టులో

Sc. 270 of 68 E. P. 116 of 71

సొండూరు వెంకటమ్మ —వాది.

కటిక మల్కొటీరావు —ప్రతివాది.

— యాలం ప్రకటన —

ప్రతివాదియొక్క షెడ్యూలుదాఖలా ఆస్తిని పైకోర్టువారియెదుట 4-2-72 తేది ఉ. 11 గం.లగాయతు వేలం వేయబడును. సవాలు చేయగోరువారు సవాలు చేయవచ్చును.

షెడ్యూలు: అనంతపురం గ్రామంలోని మునిసిపల్ వార్డు నెం. పాతది 10, కొత్తది 17, బ్లాకు నెం. 11, డోర్ నెం. పాతది 248, కొత్తది 81, సవరు: కొత్తది 1233 పాతది 1234, అ. నెం. పాతది 3351 కొత్తది 6285 గల యింటికి చెక్కుబంది [తూ] పోలుశేను యిల్లు [ప] రోడ్డు [ప] నీలాయమ్మ యిల్లు [ఉ] వెన్న అక్కమ్మ యిల్లు యీమధ్యగల [తూ-ప] 14 అడుగులు [ఉ-ద] 12 అడుగులుగల యిల్లు.

—బి. శ్రీరాములు. వాది అడ్వకేటు.

### కోర్టుప్రకటన సవరణ

10-12-71 తేది ఆదివారైతు సంచిక 7-వ పేజిలో ప్రకటింపబడిన నెల్లూరు సబ్‌జడ్జి కోర్టుపైన ఐ. ఎ. 577/70 అని వున్నది. అది పొరపాటు. ఐ. ఎ. 587/70 అని చదువుకోవలెను.

—అడ్వకేటు.

### చీరాల ము. మే. కోర్టులో

O. S. No. 338 of 70

శిఖాఖొల్లి కోటేశ్వరరావు అండ్ కంపెనీ రిప్రజెంటెడ్ బై మేనేజింగ్ పార్టనర్, శిఖాఖొల్లి బలరామయ్య. —వాది.

బి. రామచంద్రనాయుడు, బట్టల వ్యాపారము, తిరుమల. —ప్రతివాది.

వాది ప్రయింటు పరిహారం 1196-21 రూపాయిల నిమిత్తం పై కోర్టులో మీపై దావావేసినాడు గాన సదరుదావాలో మీరు హాజరగుటకు నోటీసు నిమిత్తం 6-1-72 తేదికి వాయిదా వేసినారు. సదరుతేది వుదయం 11 గంటలకు మీరుగాని మీ తరపున అడ్వకేటుగాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనని ఎడల మీపరోక్షమందు పై దావా తీర్మానింపబడునని యీప్రకటన మూలముగా మీకు తెలుపడమైనది.

—గిడుగు వేంకట శ్రీనివాసరావు
వాదితరపు అడ్వకేటు, చీరాల.

### నెల్లూరు సబ్ కోర్టులో

E.P. 16 of 65 of O. S. 64 of 61

కె. ఎస్. హనుమంతరావు వగైరా —పిటీషనర్లు

దొడ్ల వెంకటసుబ్బారెడ్డి వగైరాలు —రెస్పాండెంట్లు.

యాలం నోటీసు: ఈ క్రింది భూములు 17-1-72 తేదిన కోర్టువద్ద యాలం జరుగును. (1) నెల్లూరు తాలూకా కొండాయపాళెం కొరుమాగాణి పట్టా నెం. 116, అర్.యస్ నెం. 194, 195 యు 3-02 ట్లు డి హె. కిమ్మత్తు రూ. 1500, ఆమీనా కిమ్మతు సర్కారుపాట రూ. 18000 (2) డి నెం. అర్. యస్. నెం. 184 యు 2-05 ట్లు యస్. నెం. 186 యు 2-59 ట్లు 187/ఎ యు 0-41 ట్లు కుల్లు యు 5-05 ట్లు డి. హె. కిమ్మత్తు రూ. 15000 లు, ఆమీనాకిమ్మతు రూ. 30300 లు, సర్కారు పాట రూ. 30000 లు.

—పి. ఆదినారాయణమూర్తి, ప్లీడరు

### ఆత్మకూరు గ్రామపంచాయతి

నెల్లూరుజిల్లా.

## టెండరు నోటీసు

నెల్లూరుజిల్లా ఆత్మకూరు గ్రామపంచాయితీకి ఈదిగువ తెలియపరచిన వస్తువులు సప్లయిచేయుటకుగాను 31-12-71 తేది సాయంత్రము 3-30 గంటలవరకు సీలు చేసిన టెండర్లు పంచాయతి కార్యనిర్వాహకాధికారిగారి వద్ద అనుమతిపొందినవారిచేగాని తీసుకొనబడి అదేరోజు 4 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. ప్రతి టెండరుతోటి డిపాజిట్టు చెల్లించిన రశీదు జతపరచవలయును. ఇతర వివరములు ఆఫీసు పనివేళలయందు తెలుసుకొనవచ్చును.

1. వివరము: 1971-72 సంవత్సరమునకు పంచాయతి పబ్లిక్ హెల్తుసిబ్బందికి దుస్తులు సప్లయిచేయుట: చెల్లించవలసిన డిపాజిట్టు: రూ. 40 లు.

2. 1971-72 సంకు పంచాయతి పబ్లిక్ హెల్తుసిబ్బందికి పాదరక్షలు సప్లయిచేయుట: చెల్లించవలసిన డిపాజిట్టు: రూ. 15 లు.

3. పంచాయతి వీధిలైట్లకు 200 స్వ్యాపైపు 40 W బల్బులు సప్లయిచేయుట: చెల్లించవలసిన డిపాజిటు: రూ. 40 లు.

**Md. ఇస్మాయిల్,**
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
ఆత్మకూరు గ్రామపంచాయతి.

### నెల్లూరు సబ్‌జడ్జి కోర్టులో

O. S. No. 115 of 1971

రావూరు బాలకృష్ణయ్యనాయుడు —వాది

వేమన రమణరావు —ప్రతివాది.

ఇందువల్ల ప్రతివాదికి తెలియజేయడమేమనగా: ఈ నంబరున వాది సీమీద ప్రోనోటుపట్టి దావా చేసియున్నాడు. ఇందునుగురించి ఏకేదైనా ఆక్షేపణలున్నయెడల పైకోర్టువారియెదుట 30-12-71 తేదిన పగలు 11 గంటలకు హాజరయి తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు వుత్తర్వులు కాబడును.

—న్యాపతి పాండురంగరావు,
ప్లయింటిఫ్ అడ్వకేటు.

A. P. State Electricity Board
Operation Division, Kavali

## TENDER NOTICE

Sealed tenders for the works noted below will be received by the undersigned upto 3 p. m. on 28-12-71 and will be opened at 3-15 p. m. on the same day.

| S. No. | Spn. No. | Name of work | Approx Value | E.M.D. |
|---|---|---|---|---|
| 1. | 8/71-72 | Construction of control room at Vinjamur | Rs. 12,650 | Rs 316/- |
| 2. | 9/71-72 | Construction of control room at Darsi. | ,, 14,880 | ,, 372/- |

Detailed tender specifications referred to above can be had from the office of the Divisional Electrical Engineer/ Operation/Kavali on any working day during working hours from 18-12-71 to 28-12-71 (upto 12 p. m. only on 28-12-71) on payment of Rs. 5-15 per each specification either in cash or money order only in favour of Divisional Elecl. Engineer / Operation / Kavali. Remittance towards cost of tender specification will not be refunded in any case.

The board will not be held responsible for any postal delays.

Phone : 78.

S. S. RAO,
Divisional Elecl. Engineer,
Operation, Kavali.

# పాకిస్థాన్ అబద్ధాల యుద్ధం

(2 వ పేజీకొరవ)

ఆ సాయంకాలమే ఢిల్లీ జామ్మామశీదులో జరిగే అభినందనసభలో పీర్ భగవంతుని సందేశాన్ని భారతీయులకు వినిపిస్తాడని రేడియో పాకిస్తాన్ ఒక కథను వ్యాపారం చేసింది. ఇది వట్టి వున్మాద ప్రేలాపనగా మనం అనుకొంటాముగాని, స్వయంకృతాపరాధంగా విపత్తులో చిక్కుకున్న పాకిస్తాన్ సేనానులకు వాస్తవమేనన్న భ్రమను కల్గించి వుండవచ్చు. ఈ దావల్యాన్ని వారు నమ్మినారో లేదోగాని, పాక్ ప్రజలను నమ్మించి యీ యుద్ధంలో వారిని సమిధలుగా చేయడానికి పీరు మహాశయుని దాదస్తవుకలగా వుపకరించవచ్చునని అనుకున్నట్టు వున్నారు.

పాకిస్థాన్ మతగురువు మనోదావల్యాన్ని తలదన్నే విధంగావుంది పాక్ సైనిక ముఠా ఆలోచనావిధానం. డిసెంబరు 5 తేదీకే భారతదేశ వైమానిక బలం విరిగిపోయిందని పాకిస్తాన్ రేడియో వ్యాపారం చేసింది ప్రతి రెండుగంటలకూ సగటున ఆరు ఇండియా విమానాలను కూల్చివేస్తున్నామని గత శనివారం పాకిస్తాన్ రేడియో ప్రగల్భాలు పల్కింది. ఆ లెక్కనచూస్తే గత 10 రోజుల యుద్ధంలో 1400 భారత విమానాలు కూలిపోయి వుండాలి. కాని భారతదేశానికి వున్నవే ఆరువందలాచిల్లర విమానాలే!

### రెండు దేశాల బలసంపత్తి

ఇండియా పాకిస్థాన్ బలాబలాల వివరాలు దిగువ యిస్తున్నాము–

| | ఇండియా | పాకిస్థాన్ |
|---|---|---|
| సైనికులు | 980000 | 392000 |
| టాంకులు | 1450 | 1100 |
| విమానాలు | 625 | 285 |

తూర్పురంగంలో పాకిస్థాన్ కన్నా ఇండియా రెండింతలకు పైగా సైనిక బలాన్ని కలిగివుంది. పశ్చిమ రంగంలో రెండుదేశాలూ దాదాపు సరిసమాన సంఖ్యలో సైన్యాన్ని కలిపి వున్నాయి.

('టైమ్' పత్రికనుండి)

భారతదేశం ప్రజాస్వామ్యదేశం కాబట్టి అధికారం కొరకు అంతులేని వైరుధ్యాలు, సంఘర్షణలు సాగుతుంటాయి; ప్రజాస్వామ్య వ్యవస్థ స్వరూపమేఅది. కాని దేశ భద్రతకు యేమాత్రం వుపద్రవం కలిగినా, అన్ని వైరుధ్యాలు వైషమ్యాలు క్షణంలో రూపుమాసిపోయి, అందరూ ఒకే పార్టీగా, ఒకే జాతిగా, ఐక్యంగా నిలబడి పోరాడగలరన్న జ్ఞానం పాక్ పాలకులకు లేకపోయింది. 1947, 65 పాక్ యుద్ధాల్లో, 1962 చైనా యుద్ధంలో భారత జాతి ఐక్యత రుజువైంది. పాక్ నియంత జ్ఞాపక శక్తి చాలా కురచ. ఇండియాతో యుద్ధం చేసి జయించడం అసంభవమే అయినా, యుద్ధకాలంలో భారతదేశమంతటా అంతర్యుద్ధం తప్పదని, ఆ విధంగా యింటా బయటా పోరులో యిరుక్కొని ఇండియా ఓడిపోయి తీరుతుందని పాకిస్తాన్ పగటి కలలు కన్నది. లేకంటే, భారతదేశంలో అంతఃకలహాలు, విద్రోహాకరచర్యలు ముమ్మరంగా ప్రారంభమైనాయని పాకిస్తాన్ సంబరపడడం యెట్లా సంభవం?

అమృతసర్ నగరాన్ని, తూర్పు పంజాబ్ పట్టణాలను శాశ్వతంగా పట్టుకోలేకపోతున్నామనే అనుమానం ప్రజల్లో రాకుండా చూడనుకాబోలు రేడియో పాకిస్తాన్ ఒక విచిత్రమైన సంజాయిషీ ఇచ్చింది. "పీరోదిత సిక్కుజాతి యిది అదనుగా ఖాలిస్తాన్ నిర్మాణం కొరకు బ్రహ్మాండమైన సాయుధ పోరాటం రేపో మాపో ప్రారంభించ బోతున్నారు. కాబట్టి యిక మన ప్రయత్నం అనవసరం" అని పాకిస్తాన్ రేడియో ప్రకటించిందంటే దానికి పైత్యం యెంతగా తలకెక్కిందీ తెలుస్తుంది.

లాహోర్ నుండి వెలువడే 'నవాయిత్' దినపత్రిక పరిపక్వమైన మతిభ్రమను ప్రదర్శిస్తు "అమృతసర్ నుండి ఢిల్లీదాకా వున్న ట్రంకురోడ్డంతా పారిపోతున్న జనాన్ని అదుపులో వుంచను ప్రత్యేకమైన కర్ఫ్యూ విధించితేగాని భారత సైన్యాన్ని కదలించ లేకపోతున్నారు" అని వ్రాసింది. రావల్‌పిండి నుండి వచ్చే పత్రిక "మష్రిక్"– ఢిల్లీ యిప్పటికే సగం ఖాళీఅయింది. సిక్కుజాతి ఢిల్లీని ఏ క్షణంలోనైనా స్వాధీనం చేసికోనున్నది. కాబట్టి దానిపై బాంబు వేయడంలేదు– అని ప్రకటించింది. విరివిగా ప్రచారంలోవున్న 'జంగ్' అనే దినపత్రిక, బంగ్లాదేశ్‌లో బంధింపబడి దిక్కులేక చేతులెత్తివేస్తున్న పాక్‌సైన్యానికి ప్రాణంపోసి, శరవేగంతో దూసుకవస్తున్న భారతసేనను ముక్తివాహినికి బలిపెట్టడానికి తగిన దమ్ము వేయడానికిగాబోలు– "ఇస్లాం విద్రోహి ముజీబ్ రహ్మాన్ సహాయంతో పాకిస్తాన్‌ను రెండుగా విడగొట్టడానికి ప్రయత్నిస్తున్న భారతదేశానికి ప్రాయశ్చిత్తం జరుగుతుంది. ఇప్పటికే ఇండియా ముక్కచెక్కలైపోయింది. పాక్ సేనలు అస్సాంను భారతదేశం నుండి విడగొట్టాయి. భారత కిరాతకత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్న నాగా, మిజోజాతుల విముక్త ప్రభుత్వాలకు అస్సాంను అప్పగించి ఆ విముక్త ప్రభుత్వాలను పాకిస్తాన్ గుర్తించబోతుంది. ఈశాన్య భారతదేశానికి నిజమైన వారసులు నక్సల్‌బరీ నివాసులు. వీరోచిత శ్రామిక ప్రజావిముక్తదేశమైన చైనా సహాయంతో నక్సల్‌బరీ విప్లవకారులు బెంగాల్‌ను, పరిసర హిమగిరి లోయలను పట్టుకోనున్నారు. అకాలీస్తాన్‌ను ప్రకటించడానికి సిక్కుప్రజలు ప్రారంభించిన పోరాటానికి భారతసైన్యంలో ప్రముఖ స్థానం ఆక్రమించివున్న సిక్కులు తిరుగబాటు ప్రారంభించారు. భారత సైన్యంలో నాయకత్వం బ్రాహ్మణులు, వైశ్యులది. వీరి పెత్తనాన్ని దాటివేయడానికి జగ్జీవన రామ్ మాదిగలను తక్కువరకం సైనికులుగా సైన్యంలో చేర్చుకొన్నారు" అని వ్రాసిన 'జంగ్' పత్రికవ్యాసానికి పాకిస్తాన్ ప్రచారశాఖ మూలం. అంటే యెంత వికృతమైన మనోదౌర్బల్యంలో పాక్ పాలకులు పడిపోయారో తెలుస్తుంది.

కరాచీనుండి వెలువడే 'డాన్', 'పాకిస్తాన్ టైమ్స్' పత్రికల వున్మాదం చరమస్థాయి నందుకొన్నది. 'రాజపుత్రులు భారత పరిపాలనకు వారసులు. కాని బ్రాహ్మణస్త్రీ చేతుల్లో యిప్పుడు అవమానాలకు గురయ్యారు. రాజపుత్రుల మర్యాదలు, సంపద మంటగలసి పోయాయి. అందువలన రాజస్థాన్ – గుజరాత్ సరిహద్దులను దాటుకొని ఉధృతంగా భారతదేశంలో ప్రవేశిస్తున్న మొగల్ సైన్యాన్ని ఆహ్వానించి, జయపూర్, జోధ్‌పూర్, బికనీర్ లలో రాజపుత్రులు రాజ్యస్థాపనకు సిద్ధంగావున్నారు"– ఈ అసత్యప్రచారం ముందు గోబెల్సుకూడా తలవంచవలసిందే!

ఢక్కాలో దొరికిపోయి, చేతులెత్తడం మినహా గత్యంతరంలేని పాక్ సైనికులు తమను సురక్షితప్రాంతానికి పంపించి వేయమని ఐరాస సహాయం కోరారు. మృత్యుముఖాన నిలబడిన పాక్‌సైనికులకు మరణమో లేక లొంగుబాటో అనివార్యం. అట్టి నిస్సహాయస్థితిలో సైనికులుండగా పాక్ పాలకుల రేడియో "కలకత్తాలో ఢండం విమానాశ్రయం ధ్వంసమైంది. పాకిస్తాన్ బాంబులకు ప్రేలిపోయిన హౌరా బ్రిడ్జి మంటల్లోవుంది. పాకిస్తాన్ వీరులారా! ఒక్కమనిషి వున్నంతవరకూ ఢక్కాను రక్షించాలి" అని వుత్తుత్తిమాటల్తో ప్రోత్సహించ జూచింది.

పశ్చిమ పాకిస్తాన్ సైనికముఠా సైతా దిక కృత్యాలకు తట్టుకొనలేని స్వీయ మతస్థులు, స్వీయజాతివారైన మహమ్మదీయులే బంగ్లాదేశ్‌లో తిరుగుబాటుచేశారు. మతంపేరుతో, దేవుడిపేరుతో దెయ్యాలయి దోచుకుంటున్న పాకిస్తాన్ యుద్ధయంత్రాంగాన్ని బూడిదచేయను బంగ్లాదేశ్ ప్రజలు ఆత్మార్పణకు సిద్ధమయినారు. ఈ విపత్తు నుండి మర్యాదగా బయటపడలేని పాక్ పాలకవర్గం ఇండియా అంతటా అంతర్యుద్ధం సాగుతుందని వూహించిందో, లేక దాని ఏజెంట్లు యెవరైనా ఇండియాలో వుండివుంటే, వారు చెప్పినమాటలు నమ్మి యీ అత్యాశ్యానికి తలపడిందో! పిచ్చి ద్వేషంతో మొరటుగా తన సైన్యాన్ని మృత్యుగహ్వరంలో యిరికించి, కల్పితకథలతో వారిని హింసించడంమినహా యీ ఉన్మాద ప్రేలాపనలకింకొక అర్థం కన్పించదు.

జీవితంలో అనుభవం అనేక పాఠాలను చెప్తుంది. సైనిక జీవితంలోను, ముఖ్యంగా యుద్ధపరిణామంలో అనుభవం అతిముఖ్యమైంది. "1965 లో చేసిన పొరపాట్లు అవి మాకిచ్చిన అనుభవాలను పురస్కరించుకొని– యీసారి అట్టి తప్పులు చేయము" అని పశ్చిమరంగంలో పోరాడుతున్న భారతసేనాని ప్రకటించాడు. కాని పాక్ సేనానులకు గత యుద్ధం నేర్పిన పాఠాలు స్ఫురణకు వచ్చినట్లులేవు. అవునుమరి! అప్పుడు అయూబ్‌ఖాన్, యిప్పుడు యాహ్యాఖాన్. ఆ గతాన్ని అయూబే మరచిపోయాడో లేక యాహ్యాతో చెప్పను మరచిపోయాడో! లేక యాహ్యా తిక్క అజాగా లెమ్మని వూరకున్నాడో! ఎందుకంటే గతయుద్ధంలో యెంత ఊన్మాదానికి గురై, అపజయాలను మెడకు వేసికొన్నారో, సరిగ్గా అట్టి చిత్రక్రమలే యిప్పుడూ వస్తున్నారు.

1965 యుద్ధంలో కాశ్మీరును స్వాధీనం చేసికొనడానికి పథకం అన్నా, ఒక మనోచిత్రణను అల్లుకొన్నారు. పాకిస్తాన్ సరిహద్దు పట్టణమైన ముర్రీలో కూర్చొని ఒక పథకం వేశారు. ఆగస్టు 8 తేదిన శ్రీనగర్‌లో పీర్ దస్తగిరి (ఒకదేవదూత) జన్మదినోత్సవం జరుగుతుంది. కాశ్మీర్ అంతటినుండి జనం శ్రీనగర్ చేర్తారు. కావున పాకిస్తాన్ సరిహద్దులను ఆగస్టు 3 తేదినే దాటుకొని నాలుగువైపులనుండి కాశ్మీరులో ప్రవేశించి ఆగస్టు 8కి శ్రీనగర్ చేరి, గుంపులతో చేరిపోవాలని. 9 తేది షేక్ అబ్దుల్లా అరెస్టు దినోత్సవంనాడు హర్తాళ్ చేయాలని ప్లెబిసైట్ ఫ్రంటు పిలుపు నిచ్చింది. కావున దీనిని అవకాశంగా తీసికొని, శ్రీనగర్‌లోని తమ మిత్రుల సహకారంతో తిరుగుబాటు సాగించి, శ్రీనగర్ రేడియో, విమానాశ్రయం, సెక్రెటేరియట్ పట్టుకుని, ముందే నియమితమైన విముక్త విప్లవ మిత్రమండలిని ప్రకటించాలన్నది కుట్ర. పాపం యిదంతా నిజంగానే జరుగుతుందని నమ్మిన పాక్ విధ్వంసకులు 8 తేదికి శ్రీనగర్ చేరారు. ఇది ముందే పసిగట్టిన భారతసైన్యం దాదాపు అందర్నీ పట్టుకుంది. మిగిలిన కొద్దిమంది రాత్రి శ్రీనగర్‌లో 300 యిళ్లు తగులబెట్టారు. అంతకు మినహా జరిగిందేమీలేదు. కానీ ఆగస్టు 9న కాశ్మీర్ విముక్తి యెలాజరుగుతుందో, 14న అయూబ్, విముక్తశ్రీనగర్‌కు సగర్వంతో పయనించి, సాధించిన స్వాతంత్ర్యాన్ని విప్లవవిముక్త మండలికి యెలా అప్పగిస్తాడో ముందే వార్తాప్రతులు సిద్ధంచేసి, రేడియోకు, పత్రికలకు పంపుకొన్నారు. 9 తేది తెల్లవారేప్పటికి "శ్రీనగర్ విధ్వంసమైపోయింది. రేడియో, విమానాశ్రయం, సెక్రెటేరియట్ విప్లవకారుల స్వాధీనమయ్యాయి. సాదీ కాశ్మీర్ రేడియో మాకివిషయం శ్రీనగర్‌నుండి చెప్పింది" అని ముర్రీనుండి ప్రసారం! ఆగస్టు 10 తేదికి అంతా హంబక్కు అని పాక్ ప్రజలకు అవగతమైంది. కాని పాలకులు ఉన్మాద భ్రమలకు యెంతమంది సైనికులు బలయ్యారో వూహించవచ్చు. ఇప్పుడు సరిగ్గా అలాంటి పగటి కలలే సత్యాలవుతాయని నమ్మించి పాలకులు పాక్ సైన్యాన్ని, ప్రజలను బలిపెడుతున్నారు. అధికార తృష్ణ, అహంభావం, పాలకులను అథమాథములు చేస్తుందనే సత్యం యాహ్యా ఋజువు చేస్తున్నాడు.

## పొదలకూరు నేత్రశిబిరం



నెల్లూరు లయన్సక్లబ్బువారు పొదలకూరు సమితి సహకారంతో పొదలకూరులో ఉచిత నేత్రశిబిరం నిర్వహించారు. 550 మంది రోగులను పరీక్షించి, 58 మందికి ఆపరేషన్లుచేసి, 4 తేది వారందరికీ జి. వ. చేర్మెన్ మేగోరె చే అద్దాలు బహూకరించారు. చిత్రంలో రోగిని పరీక్షిస్తున్నవారు డాక్టరు పట్టాభిరామరెడ్డి; కుడివైపు కూర్చొనివున్నవారు డి. ఎం. ఒ డాక్టరు అర్జునరావు.

## నరసరావుపేట డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

D. K. C. O. S. 323 of 71

మొగల్ చినమస్తాన్‌సాహెబు —వాది.

పఠాన్ ఖాసింసాహెబు —ప్రతివాది.

అనువారు

ఈ నెంబరున వాది ప్రయింటు పరిహారము నిమిత్తం దావా దాఖలుచేయగా నీకు యస్. యస్. నోటీసునిమిత్తం 31–12–71 తేదికి వాయిదా వేసినారు. ఆక్షేపణలు వున్నయెడల తెలియపర్చుకోవలెను.

—కె. సూర్యనారాయణరెడ్డి,
వాదితరపు అడ్వకేటు.


## జమీన్‌రైతు

| | |
|---|---|
| సంవత్సరం చందా | రు. 16–00 |
| 6 మాసములకు | రు. 8–00 |
| విడిప్రతి | రు. 0–30 |



### "నవ్యకళా భారతి" సంగీత, నృత్య పోటీలు

నవ్యకళాభారతివారి ఆధ్వర్యాన ఈ నెల 31 తేదినుండి ఆరవసారిగా, రాష్ట్రస్థాయిలో జరుగనున్న పోటీలు. కర్ణాటక గాత్రం, లలిత సంగీతం, భరతనాట్యం, కూచిపూడి నృత్యంలో పోటీలు జరుగును. ప్రఖ్యాత కూచిపూడి, సినీ నృత్య దర్శకులు శ్రీ వెంపటి పెద్దసత్యం గారికి (మద్రాసు), ప్రఖ్యాత డోలు విద్వాన్ శ్రీ సి. మునిరామయ్య (తిరుపతి) గార్లకు సన్మానం జరుగును.

ప్రఖ్యాత సినీ నిర్మాత, 'ఉషశ్రీ' ప్రొడక్షన్స్ పి చిన్నపరెడ్డి M.SC. గారు విజేతలకు బహుమతులు పంచెదరు.

–: వివరాలు :–

యం. రాజారావు,
కార్యదర్శి, నవ్యకళాభారతి,
సంగీత నృత్యకళాశాల,
బృందావన్ - నెల్లూరు
నుంచి పొందవచ్చును.


## కోవూరు గ్రామపంచాయతీ టెండరు నోటీసు

ఇందుమూలముగా ఈ దిగువ సంతకము చేసినవారు తెలియచేయునది యేమనగా: కోవూరు గ్రామపంచాయతీకి 1971-72 సం॥కు క్రింద సమూదుపరచిన అయిటములు సప్లయిచేయుటకు సీలువేసిన టెండర్లు 29–12–71 తేది బుధవారము సాయంత్రము 3గం. వరకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుచేగాని, వారి అనుమతి పొందినవారిచే గాని, తీసుకొనబడును. టెండరులుఅదే రోజు సా. 4 గం॥ కు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. మిగత విషయములు కార్యాలయం పనిచేయు వేళలయందు వచ్చి తెలసుకొనవచ్చును.

1) 1971-72 సంవత్సరమునకు ప్రజారోగ్య సిబ్బందికి కాకి, ఖాకీ యూనిఫారం సప్లయి: ధరావత్తుమొత్తము: రూ. 70 లు.

2) పాదరక్షలు సప్లయి: ధరావత్తు మొత్తము: రూ. 15 లు.

3) బండ్లు తోలుటకు పంచాయతీకి రెండు ఎద్దులు సప్లయిచేయుటకు: ధరావత్తు మొత్తము: రూ. 50 లు.

Md గౌసు మొహిద్దీన్,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

## In the Court of the Subordinate Judge of CHITTOOR.

S. C. No. 207 of 1971

Agaram Srinivasulu Chetty & Son, by manager A Srinivasulu Chetty —Plaintiff.

1. Syed Ismail Sahib, 2. P. Gopal Nayar —Defendants.

Notice to 2nd Defendant :-

D2) P. Gopal Nayar son of Neelakantam Nayar; Hotel Business, Kallur, Chandragiri Taluk, Chittoor District.

Please take notice, that the Plaintiff herein has filed the above suit for amounts due to him under the pronote dated 5-5-69 for Rs. 300 executed by you both.

The matter is posted to 30-12-71 for your appearance. If you fail to appear in the above court on 30-12-71 at 11 a. m. the matter will be decided in your absence.

—N. RAMANATHA AIYAR
Advocate for plaintiff.

Edited Printed, and Published by M. Sree Ramamurthy at The Zamin Ryot Press. 170, Thipparajuvari Street, Nellore (A. P.)